518

సంపుటము - III
నెం 6

28 మార్చి, 1995
మంగళవారము,
(శక సం 1917,
చైత్రము- 7)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక

పేజి నెం


| | | |
|---|---|---|
| 1 | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు .. | 411 |
| 2 | సభా కార్యక్రమము . | 438 |
| 3 | అర్జీల సమర్పణ | 452 |
| 4 | సభా కార్యక్రమము అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలోని చిక్కేపల్లి గ్రామంలో జరిగిన బాంబు ప్రేలుడు సంఘటన గురించి, శ్రీ జె సి దివాకరరెడ్డి వివరణ | 454 |
| 5 | రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయము ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ప్రశ్నా పత్రాలు వెల్లడి అగుటను గూర్చి | 466 |
| 6 | సభాసమక్షములో ఉంచిన పత్రము | 474 |
| 7 | ప్రభుత్వ బిల్లు 1995, ఆంధ్రప్రదేశ పురపాలక శాసనముల (రెండవ సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది) | 475 |
| 8 | 1995-96 సంవత్సరానికి బడ్జెటుపై సాధారణ చర్చ | 475 |


---

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది

1995.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉపసభాపతి | : | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | . | శ్రీ టి గోపాలకృష్ణారెడ్డి |
| | . | శ్రీ ఎం. రాజయ్య |
| | : | శ్రీమతి వై. సీతాదేవి |
| | . | శ్రీ జి. అప్పలసూర్యనారాయణ |
| | . | శ్రీ డి ఎస్. రెడ్యానాయక్ |
| | : | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | . | శ్రీ ఎ వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | | శ్రీ ఎ.డి భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | . | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | | శ్రీ ఎన్ కైలాస్ |
| | | శ్రీ బి సుబ్బారావు |
| | . | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | . | శ్రీ బి వి శర్మ |
| | | శ్రీ ఎం హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానంద్‌సింగ్ |
| | . | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| | . | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి వి. సత్యనారాయణ |
| | . | శ్రీ కె.వి డేవిడ్ జ్ఞానకన్ |
| | : | శ్రీ ఎస్. సువర్ణరాజు |
| | . | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | : | శ్రీ ఇ. నరసయ్య |
| | . | శ్రీ ఆర్ భాస్కరన్ |
| చీఫ్ రిపోర్టర్ | . | శ్రీ పి. కాశిరాజు |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పదవ శాసన సభ)

(రెండవ సమావేశము ఆరవ రోజు)

---

మంగళవారము 28 మార్చి, 1995

---

(సభ ఉదయం 8 30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

### ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### భూగర్భ జలాల యాజమాన్యం

37—

*106- శ్రీ జి విజయ రామారావు (గజ్వేల్) - మధ్యతరహా చిన్నతరహా నీటిపారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెల్పెదరా

(అ) భూగర్భ జలాల యాజమాన్యం లోపభూయిష్ఠముగా ఉన్నదా,

(ఆ) మెదక్ నిజమాబాద్ జిల్లాలలో భూగర్భ జలాలు పెద్ద ఎత్తున తరిగిపోతున్న విషయం వాస్తవమేనా

(ఇ) అయినచో ఈ విషయంలో తీసుకోదలచిన దిద్దుబాటు చర్యలెవ్వి?

మధ్యతరహా, చిన్నతరహా సాగునీరు భూగర్భ జల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎం పెదరత్తయ్య) - (అ) లేదండీ

(ఆ) లేదండీ

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు

---

* An asterisk before the name indicates confirmation by the Member.

Sri G Vijaya Rama Rao - Sir, my question is very clear I asked, whether the management of underground water was effective? The answer is, No I could not follow the answer It is not clear as to whether there is proper management of underground water by the Irrigation Department from the answer given by the Minister.

Sir, there is indiscriminate drilling of the ground throughout the State resulting in depletion of ground water, particularly in the areas of Gajwel, Dommata, Siddipet and Zaheerabad of our district The farmers, because of their ignorance.

Mr Speaker - Put the question

Sri G Vijaya Rama Rao - Hundred of bores have come and there was no water Without knowing the ground status, people are drilling bores indiscriminately and ultimately the farmers are suffering. My categorical question is Whether there is any undergound water management You are able to monitor and plan water from village tank and Nagarjunasagar Left and Right Canals Similarly, the underground water is not being monitored and planned Will the Irrigation Department, will the Government come forward with a plan to monitor the underground water?

శ్రీ ఎం పెదరత్నయ్య - అధ్యక్షా, లోపభూయిష్టం అంటే, కొంతవరకు ప్రైవేటు వారు ఎవరికి వారే తీసుకొనే డిస్పారిటీ వలన ఎఫెక్టు వున్న మాట వాస్తవమే.Ground Water Department is regularly monitoring throughout the State to see whether any depletion is taking place. మానిటరింగ్ జరుగుతోంది మెదక్ జిల్లాలో గ్రౌండ్ వాటర్ లెవెల్ సంతృప్తికరంగానేఉంది

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు (మెట్‌పల్లి) - అధ్యక్షా, మొదటి ప్రశ్న అంత క్లియర్‌గా లేకున్నా రెండవ ప్రశ్న చాలా స్పష్టంగా ఉంది దీనికి సరైన సమాచారం తెలుసుకొని వారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది మంత్రిగారు ఓవర్ గ్రౌండ్‌లో వున్నారు కాబట్టి అండర్ గ్రౌండ్ సమాధానంతో సంబంధం లేదు అంటే లాభం లేదు

భూగర్భ జలాలు తక్కువగా వున్న ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం "డార్క్ ఏరియా లుగా ప్రకటించిన మాట వాస్తవమేనా? డార్క్ ఏరియాలుగా గుర్తిస్తే, ఏ ప్రాతిపదిక మీద గుర్తించింది డార్క్ ఏరియాలుగా గుర్తించిన ప్రాంతాలలో చిన్న సన్నకారు రైతులకుగాని ఎస్ సి కార్పొరేషన్ ద్వారా రుణం పొందినవారికిగాని ఈ బోరు బావులకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఎటువంటి సదుపాయం కల్పిస్తున్నది? ఇది చాలా ఆందోళన కరమయిన ప్రశ్న కాబట్టి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను

శ్రీ ఎం పెదరత్తయ్య – అధ్యక్షా, డార్క్ ఏరియా అంటే దాదాపు 80 శాతానికి పైగా ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు వినియోగించుకొన్న ప్రాంతం అని అర్థం

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు – రాష్ట్రంలో ఎన్ని ప్రాంతాలలో డార్క్ ఏరియాలు గుర్తించారు? దానికి ఎటువంటి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎం పెదరత్తయ్య – 9 జిల్లాలలో డార్క్ ఏరియాలను గుర్తించడం జరిగింది వాటికి చెక్‌డ్యామ్‌లు, పెర్కొలేషన్ డ్యామ్‌లు నిర్మాణం చేసి కొంతవరకు గ్రౌండ్‌వాటర్ అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి కొన్ని ప్రాసెస్‌లో వున్నాయి

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు – అధ్యక్షా, ఇది రైతులకు సంబంధించిన విషయం టెలిగ్రాఫిక్ ఆన్సర్ కాకుండా డార్క్ ఏరియాలను గుర్తించడానికి మీరు తీసుకున్న ప్రాతిపదిక ఏమిటి? ప్రజా ప్రతినిధులను సంప్రదించారా? ఏ పద్ధతిలో నిర్ణయం తీసుకున్నారు? డార్క్ ఏరియాలలో బోరు బావులు, ఇతర బావులు త్రవ్వడానికి వీలులేదని ఆంక్షలు విధించిన మాట వాస్తవమేనా? డార్క్ ఏరియాలుగా గుర్తించక పూర్వమే డి ఆర్ డి ఏ ల నుండి రుణం పొంది ప్రస్తుతం డార్క్ ఏరియాగా గుర్తించినందున బోరుబావులు త్రవ్వకోలేని రైతుల విషయంలో ప్రభుత్వం తీసుకొనే ప్రత్యామ్నాయ చర్యలు ఏమిటి? చెక్ డ్యామ్‌లకు మీవద్ద ప్రణాళిక ఉందా? స్పష్టం చేయండి

శ్రీ ఎం పెదరత్తయ్య – డార్క్ ఏరియాలుగా గుర్తించిన ప్రాంతాలలో బోరుబావులు వేసుకోడానికి ఎటువంటి అనుమతి ఉండని మాట వాస్తవమే?

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు – అధ్యక్షా వీటిపై కొన్ని కోట్ల రూపాయలు ఇప్పటివరకు వెచ్చించారు శాంక్షన్ ఇచ్చారు బావులు త్రవ్వకోబోతుంటే, డార్క్ ఏరియా కాబట్టి నిషేధించాము అని గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ అంటుంటే, రుణాలు ఇచ్చిన సంస్థలు రైతులపై వత్తిడి తెస్తున్నారు ఒక శాఖకు ఇంకొక శాఖకు మధ్య సమన్వయం ఉండడం లేదు దీనితో ప్రజలు ఆందోళన చెందుతున్నారు దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది ప్రజలలో నమ్మకం కలిగించాల్సిన బాధ్యత కూడా వారికి ఉంది కాబట్టి మంత్రిగారు దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను

Mr Speaker - The question is with regard to Medak and Zaheerabad He may not be able to give for the entire State

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - అధ్యక్షా కొన్ని జిల్లాలలో డార్క్ ఏరియాలుగా గుర్తించాము అన్నారు ఇది చాలా అందోళన కరమయిన విషయం డార్క్ ఏరియాలలో బోరుబావులు త్రవ్వడానికి వీలులేదని ఆంక్షలు విధించారు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం ఎంత డబ్బు కేటాయించింది?

Sri M. Peda Rath--ah - Percolation tanks and check dams taken up are 183 at an estimated cost of Rs 308 45 lakhs and the ayacut developed is 6,322 acres For the other district the total number taken up is 1 336 at an estimated cost of Rs 1850 60 lakhs and the ayacut developed is 31,619 acres మీరు ఒక్కొక్క క్వశ్చనే అడగండి వరుసగా నాలుగైదు క్వశ్చన్స్ వేస్తే ఓవర్ ల్యాపింగ్ వస్తుంది

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి (నర్సాపూర్) అధ్యక్షా భూగర్భ శాస్త్రవేత్తలు భూగర్భంలో ఉన్న నీరు క్రిందకు పోతోందని రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టంగా రిపోర్టు ఇవ్వడం జరిగింది అలాగే మెదక్ జిల్లాలో సిద్దిపేట ప్రాంతాన్ని డార్క్ ఏరియాగా ప్రకటించారు మీరు దానిని గురించి కూడా స్పష్టంగా చెప్పవలసి ఉంటుంది ఇంక రెండో విషయం రైతులు అతి తగ్గరగా ఎక్కువ సంఖ్యలో బోర్లు వేస్తుండడమే డార్క్ ఏరియా రావడానికి మూల కారణం కాబట్టి దానిని నిషేధించేందుకు మద్రాసులో ఒక చట్టం ఉన్న విధంగానే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా చట్టాన్ని చేయడానికి పూనుకొంటుందా?

శ్రీ ఎం పెదరత్తయ్య - పరిశీలిస్తాము

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - ఏమి పరిశీలన చేస్తారు?

మిస్టర్ స్పీకర్ - మీరు అడిగినది పరిశీలిస్తాము అన్నారు

శ్రీ ఎం పెదరత్తయ్య - మీరు అడిగిన విషయం చట్టం తీసుకురావడం గురించి పరిశీలన చేస్తాము అన్నాను

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - సంవత్సరాల కొద్ది పరిశీలన చేస్తాము అంటూనే ఉన్నారు

మిస్టర్ స్పీకర్ - మీరు అడిగిన దానిని పరిశీలన చేస్తాము అని అన్నారు

శ్రీ సిహెచ్ విరల్‌రెడ్డి - సిద్దిపేట ఏరియాను డార్క్ ఏరియాగా ప్రకటించారు దానికి నిధులు ఏమి కేటాయించారు? ఎప్పుడు విడుదల చేశారు?

మిస్టర్ స్పీకర్ - విరల్‌రెడ్డిగారు కూర్చోండి. మీకు మళ్ళీ ఇస్తాను సురేష్‌రెడ్డిగారు మాట్లాడతారు

Sri K R Suresh Reddy (Balkonda) - Sir, the information given by the Hon Minister is totally misleading. It is clearly asked in the second question 'Whether it is a fact that there is huge depletion of ground water in Medak and Nizamabad districts' అన్న ప్రశ్నకు నో సర్ అని జవాబు ఇచ్చారు Today, almost 30 to 40 per cent of borewells in the Nizamabad district have dried up This is true Let the Hon. Minister visit the districts of Medak and Nizamabad and see for himself that 30 to 40 per cent of the borewells have dired upఇది వాస్తవం సుమారు 30 నుండి 40 శాతం బోరు బావులు నిజామాబాదు మెదక్ జిల్లాలలో వేసినవి అన్నీ డ్రై అప్ అయ్యాయి ఇది వాస్తవం ఒకవేళ వాస్తవంకాకపోతే నన్ను ఇదే హౌజ్‌లో ఉరి తీయండి The fact is that 30 to 40 per cent of the borewells have dried up The reason is, basically Medak and Nizamabad are covered by Nizamsagar and Singur నిజామాబాదు మెదక్ జిల్లాలు - ప్రత్యేకంగా నిజామాబాదు జిల్లా ఒకప్పుడు తెలంగాణాకు అన్నదాతగా ఉండేది సింగూరు జలాలను జంట నగరాలకు డైవర్ట్ చేసిన కారణం వల్ల ఈరోజు ఆ జిల్లాలో పూర్తిగా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి

Mr. Speaker:- Put the question

Sri K R Suresh Reddy - I request you to postpone the question Let the Minister come prepared with a proper reply

Mr Speaker - Put the question to the Minister

Sri K R Suresh Reddy - To recharge all these borewells, have you identified and taken up any specific programme in the districts of Medak and Nizamabad where the depletion of ground water is more? What are the funds you have allocated Since Singur water is being diverted to Hyderabad, Nizamsagar

is totally neglected This is the reason for depletion of ground water To compensate the loss, what are the steps initiated by this Government?

శ్రీ ఎం పెదరత్తయ్య - అధ్యక్షా, ఇందాక విరల్‌రెడ్డిగారు అడిగిన దానికి చెబుతున్నాను Siddipet has been declared as dark area. 47 percolation tanks and check dams were proposed at an estimated cost of Rs 52 lakhs They are at various stages of constuction

(శ్రీ సిహెచ్ విరల్‌రెడ్డి లేచి మాట్లాడబోయారు)

మిస్టర్ స్పీకర్ - విరల్‌రెడ్డిగారూ ముందు ఆయనను సమాధానం చెప్పనివ్వండి, మీరు కుర్చోండి

శ్రీ ఎం పెదరత్తయ్య - సురేష్‌రెడ్డిగారు మళ్ళీ ఒకసారి అడిగితే చెబుతాను

శ్రీ కె ఆర్ సురేష్‌రెడ్డి - నిజామాబాద్ జిల్లాలో 30 నుండి 40 శాతం బోర్ వెల్లు ఎండిపోయాయి ఇది వాస్తవం వాస్తవం కాకపోతే నన్ను ఉరి తీయండి It is a very clear fact సమస్య ఆవిధంగా ఉంది ఒకప్పుడు నిజామాబాదు జిల్లా అన్నపూర్ణగా ఉండేది తెలంగాణా ప్రాంతానికి Now ground water has become such a big issue and we are hanging in the air because there is no ground water

Mr. Speaker - You ask the question

Sri K. R. Suresh Reddy - The question is directly linked to it. Kindly see that we get proper reply ఈ నిజామాబాదు జిల్లాలో గ్రౌండ్ వాటర్ పొటెన్షియాలిటీ పెంచడానికి, డార్క్ ఏరియాలలో నీటి వనరులను పెంచడానికి ఇంకా ముఖ్యమైన ప్రత్యేక కార్యక్రమాలు ఏమైనా మీరు ఐడెంటిఫై చేశారా? చేస్తే, మీరు నిధులు ఏమైనా ఇచ్చారా? ఇంక రెండో విషయం, సింగూరు జలాలను జంట నగరాలకు తరలించారు అందువల్ల ఘన్పూరు మరియు నిజాంసాగర్ ఆయకట్టులు ఎఫెక్టు అయ్యాయి దానిని కంపెన్సేట్ చేయడానికి నిజాంసాగర్ ఆయకట్టును మెరుగుపరచడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా?

Sri M. Peda Rathaiah - In Nizamabad district, the ground water is general The total number of borewells dug till now 28, 185, total number of existing bore wells 23,072, total ground water potential 999 MCM, present ground water utilisation 352 MCM, dark mandals 12, Villages which are classified as dark 30+37, Observation wells for monitoring purpose 62, Net depletion during last 10 years is 0 49 metres

(Interruptions)

Mr Speaker:- Do you want to clarify further?

Sri M Peda Rathaiah:- I am giving the details

Mr Speaker - All the details can be furnished to the Membrs Any further clarification?

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్) - అధ్యక్షా, ఒక సబ్మిషన్ సురేష్‌రెడ్డిగారు అడిగిన దానికి మంత్రిగారి నుంచి సరియైన సమాధానం రాలేదు ఇది చాలా ముఖ్యమైన క్వశ్చన్

Mr Speaker:- Statistics will be supplied to you

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్ మెదక్ జిల్లా, నిజామాబాద్ జిల్లా కాకుండా తెలంగాణా ప్రాంతంలో భూగర్భ జలాలు తరిగిపోతున్న మాట వాస్తవం

Mr. Speaker - The qeustion is with regard to the districts of Medak and Nizamabad. It is not with regrad to the entire State.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - దీని గురించి మీరు ప్రత్యేకంగా ఈ క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేసి, 'హాఫ్ ఏన్ అవర్' డిస్కషన్‌కు అనుమతిస్తే మంత్రిగారు సరిగా ప్రిపేర్ అయి వస్తారు మేము దానికి సరియైన జవాబు రాబట్టుకుంటాము

Mr. Speaker - The question is not with regard to the entire State.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - దయచేసి మీరు ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయండి 30 నుంచి 40 శాతం వరకు నీరు తగ్గిపోయింది. ఇది వాస్తవం కాకపోతే నన్ను ఉరి తియ్యండి అని ఆయన చెబుతున్నారు ఆయన అంత పట్టుదలగా చెబుతున్నారంటే, ఇది చాలా ప్రాముఖ్యత కలిగిన అంశం ఈ క్వశ్చన్‌ను దయచేసి పోస్ట్‌పోన్ చేసి, అర్ధ గంట చర్చకు పెట్టండి మంత్రిగారి నుంచి సమాధానం రాబట్టుకుంటాము

శ్రీ పి శ్రీనివాసరెడ్డి (బాన్సువాడ) - అధ్యక్షా రాష్ట్రంలో, ప్రత్యేకంగా నిజామాబాదు జిల్లాలో ఏర్పడిన ప్రకృతి వైపరీత్యాల వల్ల గత నాలుగైదు సంవత్సరాలుగా రైతాంగం అంతా కేవలం బోర్ బావులమీదే ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్న పరిస్థితి ఏర్పడింది గత ప్రభుత్వం 1989లో మా జిల్లాలో 12 మండలాలను డార్క్ ఏరియాగా ప్రకటించి మైనర్ ఇరిగేషనుకు 100 కోట్లు, 200 కోట్లు, 300 కోట్లు, కేటాయిస్తున్నట్లు పత్రికలలో చూశాం తప్పితే, కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉన్న 5 సంవత్సరాలలో డార్క్ ఏరియాగా ప్రకటించిన ప్రాంతాలకు నిధులు ఎందుకు ఇవ్వలేదు ఇప్పుడు ఉరి పోసుకుంటాం, ఇది చేస్తాం అంటున్న సభ్యులు ఆనాడు ఎందుకు స్పందించలేదు? చెక్ డామ్స్ నిర్మాణం చేసి మైనర్ ఇరిగేషన్‌కు

(గౌరవ కాంగ్రెసు సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్ - మీ దగ్గర పస్నిమెంటరీ ఉంటే అడగండి

శ్రీ పి శ్రీనివాసరెడ్డి - మా జిల్లాలో గత 5 సంవత్సరాల కాలంలో ఎన్ని చెక్ డ్యామ్‌లు నిర్మించారు? భూగర్భజలాలను చెక్ డామ్‌ల ద్వారా పంపొందించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను 5 సంవత్సరాల ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉండి

(కాంగ్రెసు సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

(అంతరాయం)

ఉ 8.50 | మిస్టర్ స్పీకర్ - మీరు ఏమయినా ప్రశ్న అడగదలచుకుంటే అడగండి Do not go beyond that It is not for discussion If you want to ask question you ask

శ్రీ పి శ్రీనివాసరెడ్డి - 5 సంవత్సరాలలో ఎన్ని చెక్ డామ్స్ నిర్మించారో తెలపమని తమ ద్వారా కోరుతున్నాను

Sri Ch Vidyasagar Rao - Sir, .

Mr Speaker - Let the Minister first reply to that question I will come to you

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - అధ్యక్షా, తమ ఛాంబర్స్‌లో మీటింగ్ పెట్టమనండి

మిస్టర్ స్పీకర్ - ముందు మినిస్టర్ ఆ ప్రశ్నకి జవాబు చెప్పనివ్వండి ఆ తరువాత మీరు చెప్పేదానికి వస్తాను

శ్రీ ఎం పెదరత్తయ్య - ఏమి అడిగారు

శ్రీ పి శ్రీనివాసరెడ్డి - మా జిల్లాలో, 5 సంవత్సరాలలో ఎన్ని చెక్‌డ్యామ్స్ నిర్మించారు 1989లో అది డార్క్ ఏరియాగా ప్రకటించబడింది అప్పటినుండి ఎన్ని చెక్ డ్యామ్స్ నిర్మించారు అవి నిర్మించడంవల్ల ఎన్ని మండలాలలో డార్క్ ఏరియాని ఎత్తివేశారు?

శ్రీ ఎం పెదరత్తయ్య - మైనర్ ఇరిగేషన్ ఇయర్‌గా డిక్లేర్ చేసినతరువాత చెక్ డ్యామ్స్, పర్కులేషన్ ట్యాంక్స్‌కి నిజామాబాద్ జిల్లా డార్క్ ఏరియాస్‌లో రు 6 00 000 తో ఎస్టిమేట్ చేయడం జరిగింది They are yet to be grounded.

శ్రీ బి వెంకటేశ్వరరావు (మధిర) - అధ్యక్షా, నా చిన్న సూచన ఏమిటంటే, ఎక్కడయితే డార్క్ ఉన్నాయో అక్కడ అవకాశం లేదు వీటిమీద సరయిన అవగాహనకోసం గతంలో శంకరరావు ఒక మీటింగ్ పెట్టారు అదే విధంగా ఈ మంత్రిగారు కూడా ఒక మీటింగ్ పెడితే అసలు ఎక్కడ ఈ డార్క్ ఏరియాస్ ఉన్నాయో, ఈ పర్కులేషన్ ట్యాంక్స్ అనేవి ఎక్కడ అనేది ఆలోచించడానికి ఉంటుంది అసలు ఈ భూగర్భ జలాలు చాలా కీలకమయినవి ఎక్కడ అవకాశం ఉంది, ఎక్కడ అవకాశం లేదు అనేది శాస్త్రజ్ఞులు బాగా పరిశీలన చేశారు కాబట్టి ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తే మంచిది ఈ విషయం మీద వారికి సరయిన అవగాహన లేదు కాబట్టి దయచేసి మీటింగ్ ఏర్పాటు చేయండి

శ్రీ ఎం పెదరత్తయ్య - తప్పకుండా చేద్దాము

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - నా దురదృష్టం, మంత్రిగారు క్యాచ్ చేయడం లేదు అండర్ గ్రౌండ్ వాటర్ మేనేజ్‌మెంట్ కోసం ఒక కొత్త పోర్ట్‌ఫోలియో పెట్టి మంత్రిగారిని వేయాలి లేదా ఈ మంత్రిగారయినా అండర్‌గ్రౌండ్‌లోకి పోవాలని మనవి చేస్తున్నాను

(సభలో నవ్వులు)

ఈ విధానపరమయిన నిర్ణయంవల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని జిల్లాలలో ఎన్ని వేల ఎకరాలు ఎఫెక్ట్ అయినది హరిజన సోదరులకు డి ఆర్ డి ఏ వల్ల లేదా ఇతర సంస్థల ద్వారా బావులు, బోర్స్, త్రవ్వడంకోసం మంజూరు చేయడం జరిగింది కానీ ఆ మండలాలలో వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి కాబట్టి వారు త్రవ్వుకోలేని పరిస్థితి ఏర్పడింది దీనిని అధిగమించడానికి వెంటనే ఈ అట్టడుగున ఉన్నవీరి కోసం ప్రత్యమ్నాయంగా ఏమి చర్యలు తీసుకుంటున్నారు? దీని గురించి ఒక అవగాహన లేదు మంత్రిగారి ఛాంబర్స్‌లో మీటింగ్ పెడితే ఇదే పరిస్థితి ఉంటుంది కాబట్టి తమ ఛాంబర్స్‌లో మీటింగ్ పెడితే బాగుంటుంది మండాలల్లో ఈ ఆందోళన పరిస్థితి ఉంది కాబట్టి మేము అక్కడికి వెళుతుంటే వారంతా ఈ విషయాలు అడుగుతున్నారు కావున తమ ఛాంబర్స్‌లో మీటింగ్ పెట్టించి ఈ సమస్యను పరిష్కారం చేయండని మనవిచేస్తున్నాను

Mr Speaker - To the Minister for M I , Why don't you hold a meeting with all the Floor Leaders?

శ్రీ ఎం పెదరత్తయ్య - నాకు ఏమీ అభ్యంతరం లేదు

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - మీ ఛాంబర్స్‌లో కదా సార్

Mr Speaker - Not in my Chambers He will hold the meeting

Sri Ch Vidyasagar Rao - You have to protect our rights

Mr Speaker - Later I will protect your rights

An Honourable Member - Sir, I also want to participate in that meeting

Mr Speaker - The Minister for Minor Irrigation is holding meeting in his Chambers. You can also participate in the meeting and discuss in detial Other than the Floor Leaders, whoever is interested can also participate

**అయోడిన్ కలిపిన ఉప్పు**

38-

*325- సర్వశ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు) ఎం ఎ గఫూర్ (కర్నూలు), టి చెంచయ్య (సంతనూతలపాడు) పి రామయ్య (నిడుమోలు) ఎస్ రాంమోహన్‌రావు (మంగళగిరి), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), శ్రీమతి పి భారతి (సత్తేనపల్లి) - ఆరోగ్య వైద్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) అయోడిన్ కలిపిన ఉప్పును మాత్రమే అమ్మడానికి అనుమతించడంవల్ల మార్కెట్‌లో ఉప్పును అధిక ధరకు అమ్ముతున్న విషయం వాస్తవమేనా,

(ఆ) అయినచో, ఉప్పును సమంజసమైన ధరకు లభించేటట్లు చేయడానికి ఏదైనా ప్రతిపాదన కలదా?

ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎ మాధవరెడ్డి) - (అ) 1-1-1995 తేదీ నుండి రాష్ట్రమంతటా అయోడైజ్డు ఉప్పు మినహా ఇతర మామూలు ఉప్పు అమ్మకాన్ని నిషేధిస్తూ 6-6-1994 తేదీగల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ (ఎల్ 1) శాఖ ఎం ఎస్ నెం 290 జి ఓ లో ఉత్తరువులు జారీ అయ్యాయి ఆ ఉత్తరువులను 30-12-1994 తేదీగల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ (ఎల్ 1) శాఖ ఎం ఎస్ నెం 646 జి ఓ లో రద్దుచేయడం జరిగింది అందుచేత, ఈ రోజునాటికి నిషేధపు ఉత్తరువులు ఏమిలేవు కాబట్టి, కేవలం అయోడైజ్డు ఉప్పు మినహా, ఇతర మామూలు ఉప్పు అమ్మకాన్ని నిషేధించిన కారణంగా మార్కెటులో ఉప్పుధర పెరిగిందని ఆరోపించడానికి వీలులేదు

(ఆ) 1966, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయం ఉత్పత్తి, పశుగణ) చట్టం క్రింద ఉప్పు ప్రకటిత వస్తువుకాదు నియంత్రిత వస్తువుకూడా కాదు అందుచేత ఈ ప్రశ్నకు తావులేదు

శ్రీ బి వెంకటేశ్వరరావు (మధిర) - ఇప్పుడు నిషేధం లేదు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నారు అసలు 6-6-1994న ఈ ఉప్పును నిషేధించిన కారణం ఏమిటి? ఏ కారణాలతో నిషేధించారు, ఇది బాహుశా మంత్రిగారికి కూడా తెలుసు ఎన్నికల సందర్భంగా ఉప్పోపాఖ్యానం కధ కూడా చెప్పుకోవడం జరిగింది కిలో రు 4/- వరకూ అమ్మిన మాట వాస్తవం ఆనాడు నిషేధాన్ని ఎందుకు పెట్టారు? ఆ తరువాత ఏ ఉద్దేశ్యంతో అంతా తొలగించారు ఈ విషయాన్ని క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను

శ్రీ ఎ మాధవరెడ్డి - నేషనల్ అయోడిన్ డెఫిషియన్సీ డిస్ ఆర్డర్ కంట్రోల్ ప్రోగ్రామ్ క్రింద ఆ రోజున వాస్తవానికి Iodine deficiency in pregnant women can lead to birth of children with physical and mental disorders Iodine deficiency also leads to various health problems in adults. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని అక్కడ గతంలో రంగరాయ మెడికల్ కాలేజీనుండి అందరూ వెళ్లి ఈ విషయాలు రిసర్చి చేయడం జరిగింది ఆ సందర్భంలో అక్కడ ఉండే 8 జిల్లాలలోకూడా 3-1-1994 నాడు ఇది బ్యాన్ చేయడం జరిగింది మళ్లీ 6-6-1994లో మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా బ్యాన్ చేశారు తరువాత నవపాడ సాల్ట్ మైనర్ లైసెన్స్ అసోసియేషన్‌వారు గత సంవత్సరం డిసెంబర్ నెలలో

ప్రభుత్వానికి తమ వద్ద స్టాక్స్ బాగా ఉన్నాయని బ్యాన్ చేయడంవల్ల అవన్నీ మిగిలి పోతున్నాయని కాబట్టి బ్యాన్ లిఫ్ట్ చేయాలని అప్పీలు చేసుకున్నారు ప్రస్తుతం బ్యాన్ లిఫ్ట్ చేయడం జరిగింది

శ్రీ బి వెంకటేశ్వరరావు – ఏ కారణాలు అనేది చెప్పలేదు అసలు ఆరోగ్య రీత్యా భంగమా లేదా ఇంకా ఏమయినా కారణాలా? ఆ తరువాత ప్రభుత్వం ఏమి చేసింది?

శ్రీ ఎ మాధవరెడ్డి – ఆరోగ్య రీత్యా ఆ కారణాలతో ఆనాడు బ్యాన్ చేయుడం జరిగింది వేరే ఉద్దేశ్యం లేదు మెడికల్ కాలేజ్ వారంతా రిసెర్చ్ చేశారు డిటెయిల్స్ ఇచ్చారు జిల్లాల్లో ఈ వ్యాధులు వస్తున్నాయి కాబట్టి బ్యాన్ చేస్తే బాగుంటుందని అయోడిన్ కలిపిన ఉప్పును వాడితే మంచిదని చెప్పడం జరిగింది ఆ సందర్భంగానే దీనిని బ్యాన్ చేయడం జరిగింది

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) – అయోడిన్ కలిపిన ఉప్పును బిర్లావారు టాటా వారు తయారుచేస్తున్నాను వారికి అనుకూలంగా సెంట్రల్ గవర్నమెంట్‌వారు దీనిని నిషేధం చేశారు దానిని వేరు 6 మాసాలు ఎగ్జెంప్షన్ కోరారు వాస్తవంగా ఈ ఉప్పు మనకు సంబంధించింది కాదు పర్వతాలలో, సముద్రానికి దూరంగా ఉండే చోట్ల ఈ అయోడిన్ లేకపోవడంవల్ల ఈ జబ్బులు వస్తున్నాయి కేవలం బిర్లా, టాటాల యొక్క ఫ్యాక్టరీలకు లాభాలు ఇప్పించడంకోసం సెంట్రల్ గవర్నమెంట్ చేసిన నిషేధాన్ని వేరు 6 మాసాలు అమలు జరిపి వారికి సహాయం చేసిన మాట వాస్తవమా? దీని వల్ల సముద్ర ఒడ్డున ఉండే ఉప్పు తయారీ దార్లు అనేక మంది చాలా నష్టపోయారు వారికి నష్టపరిహారం ఇస్తారా?

ఉ 9 00 శ్రీ ఎ మాధవరెడ్డి – అధ్యక్షా, ఇంతకు ముందు చెప్పిన ఎనిమిది జిల్లాలలో అయోడిన్ డెఫిషియన్సీ వల్ల వ్యాధులు వస్తున్నాయని తెలిసి బ్యాన్ చేయడం జరిగింది అదే విధంగా రాష్ట్ర వ్యాప్తముగా కూడా బ్యాన్ చేయడం జరిగింది ఈ రోజు అంతటా లిఫ్ట్ చేశాము వాస్తవానికి రాష్ట్రములో చూసినట్లయితే అయోడైజ్డ్ సాల్ట్ మన డిమాండ్ కంటే ఇంకా ఎక్కువగా గ్యాప్ ఉంది ఈ రోజు తయారుచేస్తున్నది కేవలం ఒక లక్షా తొంభై ఒక్క వేయి అయిదు వందల మెట్రిక్ టన్నులు దానిని పెంచడానికి ప్రయత్నాలు చేస్తున్నాము స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ వారు కానీ చిన్న చిన్న కుటీర పరిశ్రమలు వారు ఈ ఉప్పు తయారీ పరిశ్రమను పెట్టుకొన్నట్లయితే ప్రభుత్వం తరఫున ఏమైతే రాయితీలు ఇవ్వాలో అవన్నీ ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మాత్రమే బ్యాన్ చేయడం జరిగింది

శ్రీ ఎం ఎ గఫూర్ – ఈ అయోడైజ్డ్ ఉప్పు మన లాంటి రాష్ట్రాల వారికి అవసరం లేదు హిమాలయ పర్వతాలలో ఉండే వారికి అయోడిన్ డెఫిషయన్సీ ఉందన్న మాట వాస్తవం కేవలం కొన్ని కంపెనీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ రకమైన పద్ధతిలో

నిషేదించారని ప్రజలు భావిస్తున్నారు నిషేధానికి సంబంధించి రేడియో టీవీలలో చాలా పెద్ద ఎత్తున పబ్లిసిటీ చేశారు 30-12-1994 నుంచి నిషేధం తొలగించారని మంత్రిగారు చెప్పారు ఈ విషయాన్ని గురించి పత్రిక ప్రకటనల ద్వారా ప్రకటించారా? లేదా? టాటా, బిర్లా కంపెనీల వారు ఈ అయోడిన్ డెఫిషియన్సీ వల్ల రోగాలు వస్తాయని పబ్లిసిటీ చేస్తున్నారు, ఆర్డినరీ ఉప్పు మన రాష్ట్రంలో వాడడం వల్ల వచ్చే నష్టమేమిలేదని మీరు ప్రజలకు చెప్పదలచుకొన్నారా? లేదా? ఆ రకంగా పబ్లిసిటీ ఇస్తున్నారా లేదా? తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ ఎ మాధవరెడ్డి - అధ్యక్షా నేను మొదటే మనవి చేశాను ఎనిమిది జిల్లాలలో సర్వే జరిపించి ఆ సర్వే రిపోర్టు ప్రకారం వారు ఇచ్చిన సూచనల ప్రకారం దీనిని బ్యాన్ చేయడం జరిగింది మళ్ళీ వారు వచ్చి రిక్వెస్టు చేసిన సందర్భంలో బ్యాన్ లిఫ్టు చేయడం జరిగింది ఈ రోజు చాలా మంది ఆ ఉప్పును వాడుతున్నారు ఇంకా ప్రచారం కావాలంటే ఈ రోజు శాసనసభలో చర్చ జరిగింది కాబట్టి బ్యాన్ లిఫ్టు చేసినట్లు ప్రచారంలోకి వస్తుంది

శ్రీ కె ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) - అధ్యక్షా మొత్తం రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా ఎక్కువగా ఉప్పును పండిస్తున్నది శ్రీ వంకా సత్యనారాయణగారు చెప్పినట్లు గాయిటర్ అనే వ్యాధి అయోడిన్ డిఫిషియన్సీ వల్ల వస్తున్నది కానీ, అది మన రాష్ట్రములో లేదు శ్రీ విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరు మాసముల గురించి స్టే ఇచ్చారు తరువాత డిసెంబరు 31న స్టే అంతమొందితే నూతన ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు దానిని కంటిన్యూ చేశారు శ్రీకాకుళం జిల్లాలో గత అనేక దశాబ్దాల నుండి ఉప్పు వినియోగిస్తున్నా కేవలం 12 మందికి మాత్రమే ఈ గాయిటర్ వ్యాధి వచ్చింది వారు కూడా ట్రైబల్ ప్యాకెట్‌లోని వారే అక్కడ వస్తే మొత్తం జిల్లా అంతా బ్యాన్ విధించవలసిన అవసరం ఎందుకు వచ్చింది ఇది కేవలం టాటా బిర్లా వారు పెట్టుకొన్న ఫ్యాక్టరీలు లాభాలు పొందగలగడానికని నేను ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను ప్రజలు ఎప్పుడైతే ఈ అయోడైజ్డ్ ఉప్పుని వాడడం మొదలు పెట్టారో అప్పటి నుంచి ధరలు పెరగాయి సామాన్య మానవుడు ఉప్పు కొనడానికి ఇబ్బంది పడుతున్నాడు ఇప్పుడు మళ్ళీ ప్రభుత్వం బ్యాన్ విధించకుండా చూడాలని మీ ద్వారా కోరుతున్నాను లేకపోతే ప్రభుత్వం తరఫున ఫ్యాక్టరీలు పెట్టండి రైతాంగం పండించిన ఉప్పుని కొనగోలు చేసి అయోడిన్‌ని కలిపి అమ్మండి, మాకు ఏమి అభ్యంతరం లేదు లేకపోతే శ్రీకాకుళం జిల్లాలో ఉప్పు ఉత్పత్తి చేస్తున్న వేలాది కార్మికుల పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఉంది ఇప్పుడు ఏదైతే స్టేటస్‌కో యాంటీ ఉందో అది శ్రీకాకుళం, ఇతర జిల్లాలలో కొనసాగించాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను

శ్రీ ఎ మాధవరెడ్డి - అధ్యక్షా, బ్యాన్ లిఫ్టు చేశారు వాస్తవానికి ఇప్పుడు ఈ అయోడైజ్డ్ ఉప్పు కావాలని ఉన్న డిమాండ్ నాలుగు లక్షల ఇరవై ఎనిమిది వేల మెట్రిక్ టన్నులు కేవలం ప్రొడక్షన్ ఒక లక్ష తొంభై ఒక్క వేల అయిదు వందల మెట్రిక్

టన్నులు ఉప్పు తయారు చేసే వారు కుటీర పరిశ్రమలు పెట్టుకొన్నట్లయితే వారికి ప్రభుత్వం తరపున ఇవ్వవలసిన సదుపాయాలన్ని కల్పిస్తాము ఇప్పుడు బ్యాన్ ఏమీ లేదు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను

## బాపట్ల సమీపంలోని సూర్యలంకలో రొయ్యపిల్లల ఉత్పత్తి కేంద్రం

30–

*170– శ్రీ ముప్పలనేని శేషగిరిరావు (బాపట్ల) – పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యగారాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) బాపట్ల సమీపంలోని సూర్యలంకలో రొయ్యపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించుటకు ప్రభుత్వం భారీ మొత్తాన్ని ఖర్చుచేసిన విషయం వాస్తవమేనా

(ఆ) అయినచో, ఆ ప్రాజెక్టును ఇప్పటి వరకు పూర్తి చేయకపోవడానికిగల కారణములెవ్వి

(ఇ) ఆ ప్రాజెక్టును పూర్తి చేయుటకు ఎంతకాలం పడుతుంది?

పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి (శ్రీ పి రామారావు) – (అ) సూర్యలంకలో హేచరీని ఏర్పాటు చేసేందుక్కె అయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సమానంగా భరించే ఒక కేంద్ర ప్రతిపాదన పథకాన్ని మంజూరు చేయడమయ్యింది రు 210 00 లక్షల అంచనా వ్యయం మొత్తానికిగాను ఇప్పటి వరకు రు 114 28లక్షలమొత్తాన్ని ఖర్చు చేయడమయ్యింది

(ఆ) ఈ ప్రాజెక్టును పూర్తి చేయక పోవడానికి గల కారణాలు యిలా వున్నాయి –

(1) బెంగుళూరులోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్కోస్టల్ ఇంజనీరింగ్ ఫర్ ఫిషరీస్ వారి సలహాపై బ్రూడ్స్టాక్ పాండ్స్ స్థలాన్ని మార్చవలసి వచ్చింది

(2) అటవీ శాఖ నుండి స్థలాన్ని సేకరించడంలో జాప్యం జరిగింది

3 బెంగుళూరులోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోస్టల్ ఇంజనీరింగ్ ఫర్ ఫిషరీస్ వారు కాకినాడ పోర్టు హార్బరు ప్రాజెక్టు ఇంజనీరు వివిధ సివిలు పని విభాగాలకు సంబంధించిన అంచనాలను ఆమోదించాడానికి కొంత వ్యవధిని తీసుకున్నారు

1992లో, నిర్మాణపు పనులను ఆంధ్రప్రదేశ్ మత్స్య పరిశ్రమ సంస్థకు బదిలీ చేయుడమయ్యింది ఈ సంస్థ రు 109 00 లక్షల మేరకు సివిలు పనులను నిర్వహించింది

తదనంతరం వైజాగ్‌లోని టాస్‌పార్క్" సంస్థ ప్రాజెక్టు డిజైనులో కొన్ని మార్పులు సూచించింది దీనిని ఆధారంగా తీసుకొని, ప్లానులను, అంచనాలను తయారు చేసి సాంకేతిక ఆమోదం కోసం ప్రజారోగ్య శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్‌కు పంపడం జరిగింది

(ఇ) సవరించిన ప్లానులు, అంచనాలకు సాంకేతిక ఆమోదం లభించి నిధులు విడుదలయిన పిమ్మట పనులను చేపట్టడం జరుగుతుంది 1996-97 చివరి నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి కాగలదు

శ్రీ ఎం శేషగిరిరావు - అధ్యక్షా బాపట్ల దగ్గర సూర్యలంకలో రొయ్యల హేచరీ ఏర్పాటుకు ప్రభుత్వ పరంగా దాదాపు కోటి రూపాయలపైన ఖర్చు పెట్టారు ఆ పనులు ఎంత వరకు వచ్చాయో సమాధానంలో తెలియజేయలేదు అక్కడ జరిగిన అవకతవకలపైన ఎంక్వయిరీ ఏమైనా జరిగిందా? ఎంక్వయిరీ జరిగితే సంబంధిత ఆఫీసర్ల పైన కఠినమైన చర్యలు తీసుకొన్నారా?

(2) ప్రయివేటు రంగంవారు మొదలు పెట్టిన తరువాత దాదాపు 10 హేచరీలు ఆ ప్రాంతములోనే వచ్చాయి వాటి ప్రభావము గత ప్రభుత్వముపైన పడి ఏమైనా డిలే ఔతోందా?

(3) కోట్లాది రూపాయలు పెట్టి దానిని అసలు పట్టించుకోకుండా ప్రయివేటు హేచరీలకు అనుకూలంగా ఉన్నందు వల్లనే పరిస్థితులు ఉన్నాయని అనుకొంటున్నాం కాబట్టి మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను

శ్రీ పి రామారావు - అధ్యక్షా గౌరవ సభ్యులు ఈ కేంద్రం యొక్క ప్రస్తుత షేప్ ఉ
ఏమిటని ప్రశ్నించారు ప్రస్తుతం 114 లక్షల ఖర్చుతో సివిల్ పనులు పూర్తి 9 10
చేయబడ్డాయి దీనికి సంబంధించిన టెక్నికల్ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి దానికి టాస్‌పార్క్' వారు అంచనాలు వేసి ఇచ్చారు దీనిని మాత్రం 1996-97 నాటికి పూర్తి చేయడం జరుగుతుంది దీని మీద ఏమైనా ఎంక్వయిరీ వేశారాఅని వారడిగారు సివిల్ వర్క్స్ చేపట్టిన విధానంపైన విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ చేసింది ఆ కమిటీ రిపోర్టు సబ్మిట్ చేయవలసి వుంది అది అందిన తరువాత వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది ప్రైవేటు హాచరీస్ వల్ల ఇది జాప్యం జరుగడానికి వర్క్ డిలే అవడానికి సంబంధం ఏమి లేదు

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - బాపట్ల సమీపంలోని సూర్యలంకలో రొయ్యపిల్లల పెంపకం కోసం 1992లో కన్‌స్ట్రక్షన్ ప్రారంభించారు 114 28 లక్షల రూపాయల ఖర్చు పెట్టారు అయితే అంత ఖర్చు పెట్టడానికి, ఈ కేంద్రాన్ని ఎంపిక చేయడానికి బాధ్యులెవరు? దీనికోసం యింత డబ్బు వృథాగా ఖర్చు పెట్టినా పెట్టారు అనంతరం లొకేషన్ మార్చడానికి కూడా సలహా యివ్వబడింది అసలు దీనంతటికీ బాధ్యులెవరు? అలా చేసిన వారిపై ఏమి చర్య తీసుకోబడింది అని చెప్పండి అసలీ లొకేషన్ మార్పు ఎందుకు అవసరమైందో తెలుపండి?

శ్రీ పి రామారావు - లోకేషన్ మార్పు అన్నది సివిల్ వర్క్స పూర్తి అయిన తరువాత చేయలేదు అది ప్రారంభించడానికి ముందే మార్పిడి జరిగింది బెంగుళూరులోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోస్టల్ ఇంజనీరింగ్ ఫర్ ఫిషరీస్ వారి సలహా మేరకు దీని ప్రారంభం ముందే స్థలమార్పిడికి అధికారులాదేశించారు ప్రస్తుతం వున్న స్థలం బాగులేదని ఒక ప్రత్యేకమైన టాక్ ఉంది దాని దగ్గర అయితే నామురల్‌గా వుంటుందని సూచించారు అయితే యిది ఫారెస్టు ఏరియాలో వుండటం వల్ల, వారినుండి స్థలాన్ని పొందడంలో జాప్యం జరిగి చివరకు మొదటి స్థలంలోనే పెట్టడం జరిగింది అంతేతప్ప సివిల్ వర్క్స అయిన తరువాత లోకేషన్ మార్చాలనుకోవడం జరగలేదు

శ్రీ ఎం శేషగిరిరావు - అధ్యక్షా సివిల్ వర్క్స అయిపోయి చాలా ఏళ్లయింది అయినా యిప్పటివరకూ అక్కడ స్లైలెంట్‌గా ఖాళీగా వుంది మరి ఆ ప్రదేశం ఎందుకు అలా ఖాళీగా వుంచారు? సివిల్ వర్క్స చేసినవారు తప్పు చేశారనీ, వారిపై ఎంక్వయిరీ వేశారనీ, తరువాత తప్పుచేసినట్లు గుర్తించిన అధికారికి ప్రమోషన్ యివ్వడం జరిగిందినీ, మరేదో సహాయం చేశారనీ తెలిసింది సివిల్ వర్క్స పూర్తి అయినాయి కనుక పని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తారా? అసలిప్పుడు మార్పులేమిటి స్కీం పెట్టినప్పుడు వున్న ఆలోచనలకు భిన్నంగా మార్పులెందుకు చేయవలసి వచ్చిందో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను

శ్రీ పి రామారావు - సివిల్ వర్క్స అయిపోయిన తరువాత టెక్నికల్ వర్క్స కోసం 'టాస్ పార్క్" సంస్థవారినీ, వారియొక్క డిజైను కోసం అడిగారు వారు టెక్నికల్ వర్క్స కొరకు అయ్యే ఖర్చులను అంచనా వేసి యిచ్చారు వారిచ్చిన ప్లాను, అంచానాలను సాంకేతికామోదం కోసం ప్రజారోగ్య శాఖ ఇంజనీరు-ఇన్-చీఫ్‌కు పంపడం జరిగింది అంతేగాని జాప్యంలో ప్రత్యేక కారణాలేమీ లేవు వారినుండి రిపోర్టు రావడంతోనే ఈ పనిని చేపట్టడం జరుగుతుంది

## ఎ పి డి డి సి చే పాల ధర సవరణ

40-

*394- శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వన్) - పశు సంవర్ధక పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యగారాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ 1995 ఫిబ్రవరి 15 నుండి పాలధరను సవరించిన విషయం వాస్తవమేనా,

(ఆ) అయినచో, అందుకుగల కారణములెవ్వి?

శ్రీ పి రామారావు - (అ) అవును.

(ఆ) పాల ఉత్పత్తి దారులకు చెల్లించే పాలకొనుగోలు ధరను 1-2-1995 నుండి పెంచడమయింది వినియోగ వస్తువుల ధరలు, రవాణా మరియు ఇతర పరిపాలన ఛార్జీలు పెరిగాయి వీటివల్ల, పాల విక్రయ ధరను పెంచాల్సిన అవసరం ఏర్పడింది

శ్రీ బాద్దం బాల్‌రెడ్డి – అధ్యక్షా, టి డి పి అధికారంలోకి రాకముందు నిత్యావసర వస్తువులపైన ధరలను పెంచనని వాగ్దానం చేసింది కానీ ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే పాల ధరను ఎందుకు పెంచవలసి వచ్చింది? గతంలో కాంగ్రెసు ప్రభుత్వం వున్నప్పుడు, టి డి పి వున్నప్పుడు మురికివాడాలలో నివశించే వారికి పాలు తక్కువ ధరకు సరఫరా చేశేవారు అవి పేదప్రజలకు, హరిజనులకు చెందేవి అయితే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆపాల సరఫరాను నిలిపివేసింది అయితే ఈ ప్రభుత్వం పేద ప్రజల పేరు చెప్పుకుని అధికారంలోకి రావడం జరిగిందితప్ప వారికెటువంటి లాభాలను చేకూర్చడం లేదు పాల సరఫరాను నిలిపి వేసి వారి పొట్టలను ఎందుకు కొట్టవలసి వచ్చింది? ఈపాల సరఫరాను యిక ముందైనా కొనసాగిస్తారా? లేదా తెలపాలని కోరుతున్నాను

శ్రీ పి రామారావు – గౌరవ సభ్యులు పాల ధర పెరగడం గూర్చి అడిగారు ఈరోజున పాలనుత్పత్తి చేసే రైతులు వాడే దాణా పశుపోషణ నిమిత్తం ఖర్చులు పెరిగాయని దానితో పాల ఉత్పత్తి ధర పెరిగిందనీ కనుక పాల సేకరణధర పెంచాలని డిమాండు చేస్తున్నారు అందుకని ప్రొక్యూర్‌మెంట్ ధర పెంచడం జరిగింది అయితే ఈ రోజున పెంచిన ధర లీటరుకు ఒక రూపాయి మాత్రమే అయితే అందులో 70 పైసలు పాల ఉత్పత్తి దారులకు యివ్వడం జరుగుతోంది మిగిలిన 30 పైసలు ఉత్పత్తి ఖర్చులకు యివ్వడం జరుగుతోంది గతంలోలాగానే స్లమ్స్‌లో పాలను అక్కడి వారికి 8 రూపాయలకే యివ్వడం జరుగుతోంది

శ్రీ బాద్దం బాల్‌రెడ్డి – మేము సప్లై చేస్తున్నాం అంటున్నారు కానీ అది జరగడం లేదు మా నియోజవర్గం ఏరియాలో ఎక్కడా ఈ సరఫరా జరగడం లేదు

శ్రీ పి రామారావు – అలాంటిదేం లేదు పాల సరఫరా జరుగుతూనే వుంది

శ్రీ కె సుబ్బారాజు (విజయవాడ –వెస్ట్) – పాల ధరలను 1992 నుండి 1995 వరకూ 3 సంవత్సరాల కాలంలో పెంచడం అయింది అంతేగాకుండా ఈ పాల ధరలో కూడా ఉత్పత్తి ధర, సేకరణధరలలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వ్యత్యాసాలున్నాయి అది నిజమేనా? అలా వుంటే కారణాలేమిటి?

శ్రీ పి రామారావు – పాల సేకరణ ధరలో వివిధ ప్రాంతాలలో వేరు వేరుగా వున్నమాట వాస్తవం అయితే జిల్లాల వారీగా కొన్ని చోట్ల వీటి ఉత్పత్తికొరకు యూనియన్స్ వున్నాయి అలాంటి చోట్ల ప్రొక్యూర్‌మెంట్ సేల్స్ ప్రైస్ నిర్ణయించుకునే అధికారం అక్కడి పాలక వర్గంపైన వుంటుంది అయితే యిక్కడ హైదరాబాదులో పాల ధర

నిర్ణయం ఎ పి డి డి సి చేయవచ్చు కాని యిక్కడ అలా చేయవలసి వచ్చినప్పుడు ప్రభుత్వం సలహా తీసుకోవలసి వుంటుంది అక్కడ ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్, సేల్స్ ప్రైస్ రెండూ ఎక్కువగా వుంటాయి ఇక్కడ సిటీలో సేల్స్ ప్రైస్ చాలా తక్కువగా వుంటుంది అందువల్లనే వివిధ ప్రాంతాలలో ఈ పాల ధరలలో తేడాలు వుంటాయి

## ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులను అటానమస్ యూనిట్లుగా మార్చుట

41—

*366—శ్రీ కె ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం) — వైద్య ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) ఉస్మానియా, గాంధీ మరియు కర్నూలు జనరల్ ఆసుపత్రులను సెమీ - అటానమస్ ఆసుపత్రులుగా మార్చుటకు ఏదైనా ప్రతిపాదన కలదా,

(ఆ) అయినచో, ఎప్పుడు?

సమాధానం

శ్రీ ఎ మాధవరెడ్డి — (అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు

శ్రీ కె ఎర్రన్నాయుడు — అధ్యక్షా ఉస్మానియా, గాంధీ హాస్పటల్సును సూపర్ స్పెషాలిటీస్ హాస్పటల్సుగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదన పరిశీలిస్తున్నాము అని చెప్పి చాలా సందర్భాలలో ఈ శాసనసభలో అనేక మంది వైద్య, ఆరోగ్య శాఖామాత్యులు చెప్పారు హైదరాబాదు రాష్ట్రానికి కేంద్రం కాబట్టి ఈ నిజాం హాస్పిటల్ లాగానే ఈ రెండు హాస్పిటల్సుకు కూడా ఎక్కువ నిధులు కేటాయించి రాబోయే బెడ్జెటులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్సుగా మార్చడానికి అసలు ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను

శ్రీ ఎ మాధవరెడ్డి — అధ్యక్షా జపాన్ ఇంటర్‌నేషనల్ కో ఆపరేషన్ ఏజన్సీ వాళ్ళు మనకు గ్రాంటు 25 కోట్ల రూపాయలు కూడా ఇవ్వబోతున్నారు, ఆ సందర్భంలోనే వాళ్ళు కొన్నింటికి ఇన్‌సిస్టు చేశారు ఎందుకంటే సాఫిస్టికేటెడ్ మిషనరీ సప్లైచేయబోతున్నారు ఎక్విప్‌మెంట్ మెయిన్‌టైనెన్సు గురించి యూజర్సు చార్జీ కలెక్టుచేస్తే బాగుంటుందని వారు ఇన్‌సిస్టు చేశారు అదే విధంగా వరల్డు బ్యాంకు మన వైద్య విధాన పరిషత్తుకు 500 కోట్ల రూపాయలు నిమిత్తం ఎగ్రిమెంటు అయినది వాళ్ళు కూడా కండిషన్సు పెట్టారు ఏది ఏమైనప్పటికి యూజర్సు ఛార్జెస్ వసూలు చేయాలనే దాని గురించి గాంధీ ఉస్మానియా హాస్పిటల్సులో వైద్య సదుపాయాలు మెరుగుపర్చడానికి అన్ని పార్టీల సభ్యుల యొక్క

సహకారం తీసుకొని మీ ఆలోచన మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అప్పుడప్పుడు గౌరవ సభ్యులు కూడా చెబుతున్నారు వైద్య సదుపాయాలు మెరుగుపర్చడానికి హైదరాబాదు పట్టణంలో కొంత డబ్బులు కలెక్టుచేస్తే బాగుంటుందని కొందరు సభ్యులు కూడా చెప్పడం జరిగింది ఏమైనా సరే మీ సలహాలు తీసుకొని నిర్ణయం తీసుకొంటాము

శ్రీమతి వై సీతాదేవి (ముదినేపల్లి) - అధ్యక్షా, అటానమస్ ప్రక్కన పెట్టి ఇవాళ ఉన్న పరిస్థితులలో పేద ప్రజానీకానికి ఎవరికైన అవసరం అయితే ఓపెన్ హార్టు సర్జరీ, కిడ్నీ సర్జరీ బ్రెయిన్ సర్జరీ ఏది అనుకొన్న కూడా గాంధీ, ఉస్మానియా హాస్పిటల్సు పేరుగాంచినప్పుడు వాటిలో ప్రొవిజన్ పెట్టకపోతే పేద వాళ్ళు నిమ్స్ మెడిసిటీ లేకపోతే పెద్ద పెద్ద హాస్పిటల్సులో బై పేమెంటు అనేది అంటే పేద వారు పెమెంటు చేసుకోలేరు వారికి ట్రీట్మెంటు అవ్వదు కాబట్టి మీ ద్వారా ఖచ్చితంగా పేద వారికి పేమెంటు అనేది ఎట్లాగా రివైజ్ చేసి పెడతారో అవి అన్ని స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను లేకపోతే ట్రీట్మెంటు It will be limited only to upper middle class and rich people. అనేది గుర్తించాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను

శ్రీ ఎ మాధవరెడ్డి - అధ్యక్షా, గౌరవ సభ్యులకు ఈ రోజు ఉన్న ఆర్థిక పరిస్థితిని బట్టి హాస్పిటల్సుకు డబ్బులు కేటాయిస్తున్న విషయం తెలుసు అందుకని అసలు పేద ప్రజానీకం దగ్గర డబ్బులు వసూలు చేయడం జరగదు మిగతా వాళ్ల దగ్గర కొంత వరకు కలెక్టు చేస్తే బాగుంటుందని గౌరవ సభ్యుల సలహాలు తీసుకొన్న తరువాతనే చేస్తాము ఉస్మానియా గాంధీ హాస్పిటల్సులో యూజర్సు చార్జీలు కలెక్టు చేసినా పేద ప్రజానీకం దగ్గర వసూలు చేయడం జరగదు వారి సలహాలు తీసుకొన్న తరువాత నిర్ణయం తీసుకొంటాము

శ్రీ బి రాజశేఖర్‌రెడ్డి (నందికొట్కూరు) - అధ్యక్షా తగంలో ఇప్పటి వరకు సూపర్ స్పెషాలిటీ అనేది కేవలం రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగరంకే పరిమితం చేస్తున్నారు దయచేసి మీద్వారా వైద్య శాఖా మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే రాబోయో కాలంలో అయినా తిరుపతిలోని వైద్య విజ్ఞాన పరిషత్తులో కాని రాయలసీమలో కర్నూలు మెడికల్ కాలేజీ కాని అదే విధంగా కోస్తా జిల్లాలో, గుంటూరులో కాని విశాఖపట్టణంలోకాని కొత్తగా సూపర్ స్పెషాలిటీస్ విస్తరించే అవకాశం ఏదైనా ఉందా? ఉంటే దానికి సంబంధించిన వివరాలు ఏమైనా తెలియచేస్తారా?

శ్రీ ఎ మాధవరెడ్డి - అధ్యక్షా, ఇప్పుడు హైదరాబాదులో ఈ అటానమస్ బాడీ నిమ్స్, తిరుపతిలో స్విమ్స్ ఉంది అట్లాగే విజయవాడలో విమ్స్ ఏర్పాటు చేయాలని ఆలోచనలో కూడా ఉన్నాము

## రాయలసీమ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులో ప్రమాదం

42-

*219- శ్రీ జి వీరశివారెడ్డి (కమలాపురం) - ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) రాయలసీమ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులో 1994 డిసెంబర్ 15న జరిగిన ప్రమాదంలో వాటిల్లిన నష్టమెంత

(ఆ) ఆ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు విద్యుచ్ఛక్తి మండలి ఎక్స్‌గ్రేషియా చెల్లించినదా,

(ఇ) ప్రమాద కారణాలను తెలుసుకొనుటకు ఏదైనా విచారణ జరిపినారా అయినచో ప్రమాదానికి బాధ్యులైన వ్యక్తులెవరు వారిపై తీసుకున్న చర్యలేవి

(ఈ) సదరు ప్రాజెక్టులో విద్యుదుత్పాదన తిరిగి ప్రారంభమవుతుందా?

రెవిన్యూ మరియు ఆర్థిక శాఖ మంత్రి ( శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు) ముఖ్యమంత్రిగారి తరఫున – (అ) 15–12–1994 తేదీన రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో జరిగిన అగ్ని ప్రమాదంలో కలిగిన నష్టాల తాత్కాలిక విలువను రూ 1458 00 లక్షలుగా అంచనా వేయడమయింది పనులు పూర్తయిన తరువాత, వాస్తవంగా ఏమి నష్టం వాటిల్లిందో తెలియవస్తుంది

(ఆ) లేదండీ అగ్ని ప్రమాదంలో చనిపోయిన వ్యక్తులను ఒక ప్రయివేటు లాంటి నియమించుకున్నందున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ ఎక్స్‌గ్రేషియా చెల్లించే ప్రసక్తి ఉత్పన్నంకాదు

(ఇ) ఈ ప్రమాదానికి గల కారనాలను విచారించి, నివారక చర్యలను సూచించేందుకు రాష్ట్ర విద్యుత్ సంస్థ ఒక నిపుణుల సంఘాన్ని నియమించింది నిపుణుల సంఘం నుండి నివేదిక అందిన మీదట, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ తదుపరి చర్య తీసుకొంటుంది

శ్రీ జి వీరశివారెడ్డి – అధ్యక్షా డిసెంబరు 15వ తేదీన రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు ప్రమాద వశాత్తు మొత్తం ప్లాంటు అంతా కాలిపోయింది ఇప్పటికి 3 నెలల 15 రోజులు అయినది అయినా కాని ఇంతవరకు టర్బన్ ఊడతీయలేదు చనిపోయిన వారికి ఎటువంటి ఎక్స్‌గ్రేషియా కాని చనిపోయిన కుటుంబాల సభ్యులకు ఉద్యోగాలు కాని ఇచ్చే ప్రసక్తి విద్యుత్ బోర్డు పూర్తిగా విస్మరించింది తరువాత ప్లాంటు ప్రమాదానికి కారణం బి హెచ్ ఇ ఎల్ కంపెనీ వారు అక్కడ ఇక్కడ నిర్లక్ష్యంచేయడంవల్ల 210 మెగావాట్లు విద్యుత్ ఉత్పాదన కల్గిన ఈ ప్లాంటు పాడైపోయింది పవర్ లో ఓల్టేజ్ ఈ ప్రమాదానికి కారణాలు 3 నెలల 15 రోజులైన ఇంతవరకు నిపుణుల సంఘం అక్కడకు రావడం కాని ప్రమాదానికి కారణాలు విచారణ కాని జరగలేదు ఈ ప్లాంటు ఎప్పుడు పూర్తిచేసి ఉత్పత్తి చేస్తే దానికి అవకాశం ఉంటుంది బి హెచ్ ఇ ఎల్ కంపెనీ పూర్తిగా నిర్మించినా 210 మెగావాట్ల విద్యుత్ రాకుండా ఈ కాపిపోయిన దానికిగాను బి హెచ్ ఇ ఎల్ కంపెనీ బ్లాక్ లిస్టులో వేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా?

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు – అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎక్స్పర్ట్సు కమిటీ వేశారో ఆ కమిటీ ఇంటీరియం రిపోర్టు ఇచ్చింది ఫైనల్ రిపోర్టుకూడా తొందర్లో ఇస్తుంది లేబర్ మనకు సంబంధంలేదు ప్రైవేటు కంపెనీ వారు పెట్టుకొన్నారు కాబట్టి లేబర్ కమీషనర్, కర్నూలు తొందర్లో లేబర్ వార్డు పాస్ చేస్తారు నాకు వచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారం నిన్న లేబర్ ఆ వార్డు పాస్ చేయడం జరిగింది 80 వేల రూపాయలు 90 వేల రూపాయలు కాంపెన్సేషన్ వస్తుంది ఒక వారం, 10 రోజుల లోపల వారికి ఇవ్వడం జరుగుతుంది ఏ మాత్రం అశ్రద్ధ చేయకుండా ఆయూనిట్ని ఆగస్టు 1995 నాటికి కమెన్సు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము, దానిలోపల పని కూడా పూర్తి అవుతుంది

శ్రీ పి నాగేశ్వరరావు (ఖమ్మం) – అధ్యక్షా Actual extent of damage will be known afterwards - 14 కోట్ల చిల్లర డ్యామేజ్ ఇప్పటి వరకు జరిగిందన్నారు అని చెప్పారు ఫైనల్ డ్యామేజ్ ఎంత అనేది తరువాత చెబుతామన్నారు ఎంత లోపల చెప్పగల్గుతారు ఎందుకంటే రిపేర్సు చేసి మళ్ళీ కమెన్సు చేయాలి దానికి డబ్బు శాంక్షన్ చేయాలి ఎప్పటిలోపల ఈ ఫైనల్ డ్యామేజ్ యొక్క ఎస్టిమేట్సు చెబుతారు ఎక్స్పర్ట్సు కమిటీ ఇంటీరియం రిపోర్టు ఇచ్చిందని చెప్పారు ఇంటీరియం రిపోర్టులో ఎవరి మీద అన్నా బాధ్యత తేల్చారా? ఫైనల్ రిపోర్టు ఎప్పటిలోపల వస్తుంది అని చెప్పి మీ ద్వారా అడుగుతున్నాను

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు – నేను ముందుగానే చెప్పాను అక్కడ పని చేసిన లేబరుకు సంబంధించి వాళ్ళు కాంట్రాక్టు లేబర్ పద్ధతి క్రింద నియమింపబడినారు కాబట్టి వాళ్ళకు మనకు సంబంధం లేదు వాళ్ళు ఎ పి ఎస్ ఇ బి కి సంబంధం లేదు బి హెచ్ ఇ ఎల్ కంపెనీకి సంబంధమున్న వాళ్ళు లేబర్ ఎవార్డు యాక్టు ప్రకారం వారే కాంపెన్సేషన పే చేస్తారు అది కూడా ఫయినలైజ్ అయింది తొందరలో పే చేస్తారు రెండవది, ఫైనల్ లాస్ అడిగారు 14 కోట్ల 50 లక్షల రూపాయలు సుమారుగా మొత్తం డ్యామేజి అయినట్లుగా ఇచ్చారు అందులో కూడా మొత్తంగా మనకు సంబంధము లేదు ఓనర్ బిల్డింగ్స్, అదే విధంగా రీప్లేస్మెంట్ ఆఫ్ డ్యామేజ్ ఇన్స్ట్రుమెంట్స్ కొంతవరకు ఇవన్నీ కలిసి 2 కోట్ల 58 లక్షలు ఎ పి ఎస్ ఇ బి కి సంబంధంవుంది మిగిలిన 12 కోట్లు కాంట్రాక్టర్ ఎవరియితే వున్నారో వారే పే చేయాలి వాళ్ళకు ఇన్స్యూరెన్స్ వుంది తరువాత వాళ్ళు రియింబర్స్ చేసుకొంటారు ఫైనల్గా నష్టం ఎంతనేది, టర్బయిన్స్ విప్పి ~~చూడాలి~~ ఇప్పుడు ఆ పని జరుగుచున్నది లోపల ఏమైనా డ్యామేజి అయిందా లేదా అనేది చూస్తున్నారు ఫైనల్గా ఫిక్చర్ వస్తుంది మే ఆగస్టు 1995 లోపల కమెన్స్ అవడానికి ప్రయత్నము చేస్తున్నాము అప్పటికిగాని ఫైనల్గా చెప్పలేము ఇంటిరిమ్ రిపోర్టులో కూడా ఎవరిది తప్పు అనేది యాక్చువల్గాలేదు అక్కడ జరిగింది ఏమిటంటే లూబ్రికేటింగ్ కంట్రోల్ ఆయిల్ పైపులైన్ దగ్గర లీకేజీ అయి, ఆ ఆయిల్ వేడితో వున్న టర్బయిన్ మీద పడడంవల్ల ఫయిర్ యాక్సిడెంట్ అయింది అది ఎందుకు జరిగిందో డి ఎం ఆర్ ఎల్ కు పంపాము వారి రిపోర్టు త్వరలో వస్తుందని మనవి చేస్తున్నాను

ఉ 9 30

డా డి ఎల్ రవీంద్రారెడ్డి (మైదుకూర్) - ప్రమాదము జరిగిన తరువాత ఎంక్వయిరీ సరిగ్గా జరగలేదని, ఎంక్వయిరీకి గ్రహణం పట్టిందని, శీర్షికల్లో, వార్తా పత్రికల్లో వచ్చింది ఈ విషయం వాస్తవమేనా? విద్యుదుత్పత్తి తిరిగి ప్రారంభించడానికి అక్కడ అవసరమైన నీరు లేదంటున్న విషయం వాస్తవమేనా?

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు - ఎంక్వయిరీ రిపోర్టు ప్రకారం

(ఇంటరప్షన్స్)

డా డి ఎల్ రవీంద్రారెడ్డి - ఎంక్వయిరీ సరిగ్గా జరగడం లేదని రెండవది అక్కడ నీరు లేదని అడిగాను

శ్రీ ఎన్ చంద్రాబాబునాయుడు - గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవము కాదు మేము కూడా ఎంక్వయిరీ చేస్తున్నాము ఇంకా అవసరమైతే యాక్షన్ తీసుకోడానికి సిద్ధంగామున్నాము వాటర్ విషయంలో కొంత రిజర్వాయర్ నుండి ఇరిగేషన్‌కు వాడుకోవడం జరిగింది దానివల్ల కొన్ని సమస్యలు వచ్చాయి లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి ఈ ప్రాజెక్టును త్వరలో కమెన్స్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నాము పది రోజుల లోపల కంప్లీట్ అయ్యే అవకాశాలున్నాయి

శ్రీ ఎన్ వరదరాజులరెడ్డి (ప్రొద్దుటూరు) - అధ్యక్షా, సుమారు 3 నెలల కాలం అయిపోయింద రాష్ట్రములో ఎలక్ట్రిసిటీ కొరత చాలా తీవ్రంగా వుంద మేము ప్రమాదం జరిగిన మరుసటి రోజు పోయి చూసిన సందర్భములో పది పదిహేను రోజులలో కంప్లీట్ చేస్తామని అన్నారు కాని ఇప్పటికే 3 నెలల కాలం అయిపోయింది ఏ కారణాలవల్ల ఆ యూనిట్ కాలిపోయిందో చెప్పడం లేదు ఆల్టర్‌నేటివ్‌గా 2 వ యూనిట్ వుంది ఆ రెండవ యూనిట్‌కు వారం పది రోజుల్లో ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చేసేట్లు చేస్తామని అన్నారు ఇంతవరకు ఆ 2వ యూనిట్ ఉత్పత్తిని ప్రారంభించ లేదు ఏమైనప్పటికీ 3 నెలల కాలం అయిపోయినా, ఈ విషయంలో ప్రభుత్వము అజాగ్రత్తగా వుంది ఎందుకు ఎంక్వయిరీ రిపోర్టు బహిర్గతం చేసే పరిస్థితిలో లేదు? ఖచ్చితమైన సమాధానాన్ని మంత్రిగారిని ఇమ్మనండి అధ్యక్షా?

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు - వరదరాజులరెడ్డిగారి కంటే నాకెక్కువ ఇంటరెస్టు వుంది తప్పకుండా ఫైర్ యాక్సిడెంట్ అయిన యూనిట్‌ను త్వరలో కమెన్స్ చేస్తాము యూనిట్ కమెన్సు చేశాము 150 మెగా వాట్స్ వరకు రీచ్ అయ్యాము 210 మెగా వాట్స్‌కు రీచ్ కావలసివుంది అది కూడా తొందరలోనే జరుగుతుందని తెలియజేస్తున్నాను

శ్రీ ఎన్ వరదరాజులరెడ్డి - 150 మెగావాట్స్ వరకు రీచ్ అయ్యారన్నది వట్టిది

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు - రికార్డులో వుంది ఎప్పుడు కూడా ట్రయల్‌లో కొత్తగా యూనిట్‌ను స్టార్ట్ చేసినప్పుడు మొదట స్లోగా స్టార్ట్ అయి, తరువాత ఫుల్ డిమాండుకు వెళుతుంది 150 మెగావాట్ల వరకు రన్ చేయించాము ఆ తరువాత వాటర్‌లేని పరిస్థితి వచ్చింది త్వరలోనే 210 మెగావాట్లకు రేట్ అవటానికి ప్రయత్నము చేస్తాము

## రాష్ట్రంలో ఉత్పత్తి అయిన బియ్యం పరిమాణం

43-

*289- సర్వశ్రీ కె ఆర్ సురేష్‌రెడ్డి (బాల్‌కొండ), డి ఎల్ రవీంద్రారెడ్డి (మైదుకూర్), గాదె వెంకటరెడ్డి (పరుచూర్), ఎన్ వరదరాజులరెడ్డి (ప్రొద్దుటూరు) జె సి దివాకరరెడ్డి (తాడిపత్రి), కన్నా లక్ష్మీనారాయణ (పెద్దకూరపాడు) డి నాగేందర్ (ఆసిఫ్‌నగర్) - కిలో రు 2 ల బియ్యం పథకం, పౌరసరఫరాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) 1994లో రాష్ట్రంలో ఉత్పత్తి అయిన వివిధ రకాల బియ్యం పరిమాణమెంత రాష్ట్ర అంతర్గత వినియోగానికి అవసరమైన బియ్యం పరిమాణమెంత,

(ఆ) బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు అసాధరణమైన రీతిలో అధికంగా ఉన్న విషయం, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేని విషయం వాస్తవమేనా,

(ఇ) అయినచో ధరల స్థాయిని నియంత్రించేందుకు బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడంపై నిషేధం విధించే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందా?

కిలో రు 2 ల బియ్యం పథకం పౌర సరఫరాల శాఖామాత్యులు (శ్రీ జి బుచ్చయ చౌదరి) - (అ) 1993-94 పంటకాలంలో రాష్ట్రంలో ఉత్పత్తి అయిన వివిధ రకాల బియ్యం పరిమాణం 95-62 లక్షల టన్నులు రాష్ట్రంలో అంతర్గత వినియోగం కోసం కావలసిన బియ్యం పరిమాణం దాదాపు 65 లక్షల టన్నులు

(ఆ) కాదండి

(ఇ) లేదండి

మిస్టర్ స్పీకర్ - ఒక సప్లిమెంటరీ మాత్రమే ఈ రోజు 4వ రోజు డిస్కషన్

శ్రీ పి నాగేశ్వరరావు - సమయం లేదు పోస్ట్‌పోన్ చేయించండి సార్

మిస్టర్ స్పీకర్ – బడ్జెటులో లేదా డిమాండ్సలో మాట్లాడండి

Sri K R Suresh Reddy - Sir, The first question is, what is the break-up for the 65 00 lakh tonnes, which is consumed in the State The Second question is, with regard to the quantity required for the onging Rs. 2/- a Kg. Rice Scheme, and the Third question is about the quality of rice which is being supplied under this Scheme What is the price of that particular variety in the open market? రెండు రూపాయలకు కే జీ బియ్యం ఓపెన్ మార్కెట్‌లో దాని రేటు ఎంత వుంది?

ఉ 9 40 శ్రీ జి బుచ్చయ్య చౌదరి – రాష్ట్రములో గత సంవత్సరం పి డి ఎస్ కోసము 22 లక్షల టన్నుల బియ్యాన్ని పంపిణీ చేశాము ఈసంవత్సరం 25 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరమవుతుందని భావించడం జరిగింది సామాన్యంగా రెండు రూపాయల కే జీ బియ్యం పథకం క్రింద సప్లయి చేసే బియ్యం రకాలు సురేఖ, హంస, మరియు మసూరి ఈ మూడు రకాలు పంపిణీ చేయడం జరుగుతున్నది ఫయిన్, సూపర్‌ఫైన్ కామన్‌గా ఈ మూడు రకాలను ఎఫ్ సి ఐ ఇస్యూ చేస్తుంది మన రాష్ట్రములో మాత్రం ఫైయిన్, సూపర్ ఫైన్ బియ్యాన్ని ఈక్వల్ రేషియోలో తీసుకొంటున్నాము తక్కువ క్వాలిటీ అయిన కామన్ వెరైటీని తీసుకోవడం లేదు రాష్ట్ర ప్రభుత్వము ఎఫ్ సి ఐ నుండి సేకరిస్తున్న 60 లక్షల టన్నుల బియ్యం మన రాష్ట్ర అవసరాలకు సరిపడేవిగా వున్నాయి అంతేకాకుండా ఇంటర్నల్ పర్మిట్‌ద్వారా రాష్ట్ర అవసరానికి సరిపడే బియ్యాన్ని ఇవ్వడం జరుగుతున్నది ధరలు గత సవంత్సరానికి ఇప్పటికీ పోల్చి చేస్తే సేకరించిన ధర దాదాపు 46 55 క్వింటాల్‌కు పెరగడం జరిగింది అయినా స్వేచ్ఛా విఫణిలో మార్కెట్ ధర తగ్గిందని సవినయంగా మనవి చేస్తున్నాను దానికి ఇక్కడ నేను చెప్పడమే కాదు పేపర్ సపోర్టు కూడా మీకు ఇస్తున్నాను ఈవేళ "డక్కన్ క్రానికల్" లో ఇచ్చింది 22-3-1994న ఉన్న ధరలు అదే 22-3-95న మార్కెట్‌లో ఉన్న ధరలు మీకు చెప్పడం జరుగుతోంది సామాన్యులు వాడుతున్న రకం బియ్యం ధర మార్కెట్‌లో రు 6-30 నుంచి రు 6-50 వరకు, అదే రిటెయిల్ మార్కెట్లో రు 7 వరకు ఉంది హంస కాని సురేఖ, అదే డి´సి అంటే డబుల్ క్రాస్డ్ బియ్యం కొత్తవి రు 7-20 పైసలు నుంచి రు 8 వరకు మార్కెట్లో ఉంది సామాన్య తరగతిని వదిలేస్తే మధ్య తరగతి బియ్యం ధర గత సంవత్సరం మసూరి కొత్తవి రు 8-50 ఉంటే ఈ సంవత్సరం రు 7-50 లకు అందుబాటులో ఉంది అదే విధంగా సోనా మసూరి (న్యూ వెరైటీ) గత సంవత్సరం రు 9-50 ఉంటే ఈ సంవత్సరం రు 8-50 ఉందని కూడా గౌరవనీయ సభ్యులకు తెలియచేయడం జరుగుతోంది అదే విధంగా ఫైన్ ఫైన్ వెరైటీ గత సంవత్సరం రు 12-50 నుంచి రు 13 వరకు ఉంది అది ఈ సంవత్సరం రు 11 నుంచి రు 12 వరకు ఉంది అంటే గత సంవత్సరం కంటె రు 1 నుండి రు 1-50 వరకు తగ్గింది మిడియమ్ ఫైన్ వెరైటీస్ గత సంవత్సరం రు 10 నుంచి రు 10-50 ఉంటే ఈ సంవత్సరం రు 9 నుంచి రు 10 రు 10 వరకు ఉందని గౌరవనీయులైన సభ్యులకు తెలియజేయడం జరుగుతోంది

ఈ సందర్భముగా ఏదయితే మనము ఇతర రాష్ట్రాలకు పర్మిట్స్ ఇచ్చేటప్పుడు అవలంభిస్తున్న విధానం 1 1/2 1/2 అంటే 100 టన్నులు బియ్యం కనుక ఎఫ్ సి ఐ కి ఇస్తే 50 టన్నులు రాష్ట్రములో అమ్ముకొనే దానికి, ఒక 50 టన్నులు ఇతర రాష్ట్రాలకు తీసుకువెళ్ళేదానికి మనము పర్మిషన్ ఇవ్వడం జరుగుతోంది సమయాన్ని బట్టి ఎప్పటికప్పుడు రెగ్యులేట్ చేస్తూ పర్మిట్స్ ఇస్తున్నాము కనుక ధరలను నియంత్రించడం జరిగిందని, గత సంవత్సరం కంటె ప్రొక్యూర్‌మెంట్ రేటు పెరిగినా ధరలు తక్కువగా ఉన్నాయని మీ ద్వారా గౌరవనీయ సభ్యులకు మనవి చేస్తున్నాను

## లాటరైట్ మరియు బాక్సైట్ నిక్షేపాలు

44–

* 133–(ఎక్స్)– సర్వశ్రీ ఎస్ వెంకటేశ్వరరావు (ఎల్లవరం), కె వెంకటరామకృష్ణ (బూరుగుపూడి) బి సత్యానందరావు (కొత్తపేట) – గనులు, భూగర విజ్ఞాన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) తూర్పు గోదావరి జిల్లాలోని అటవీ ప్రాంతాలలో లాటరైట్ మరియు బాక్సైట్ ఖనిజ నిక్షేపాలు లభించు విషయం వాస్తవమేనా

(ఆ) అయినచో జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా సదరు ఖనిజాలను వెలికి తీయడం జరుగుతుందా?

గనులు భూగర్భ శాఖ మంత్రి (శ్రీ ఎమ్ దామోదర్‌రెడ్డి) – (అ) అవునండి

(ఆ) లేదండి

మెసర్స్ జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ లిమిటెడు, తూర్పు గోదావరి జిల్లాలోని ల్యాటరైట్ లేదా బాక్సైట్ ఖనిజాల కౌలుకోసం దరఖాస్తు చేసుకోలేదు

శ్రీ ఎస్ వెంకటేశ్వరరావు – తూర్పు గోదావరి జిల్లాలోని అటవీ ప్రాంతములో ల్యాటరైట్ బాక్సైట్ ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని గౌరవనీయ మంత్రిగారు అన్నారు ఈ నిక్షేపాలను రాష్ట్ర ప్రభుత్వమే బయటకు తీయడానికి చర్య తీసుకుంటుందా? ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రానట్లయితే ఏ విధంగా ప్రత్యామ్నాయంగా ఈ ఖనిజాలను వాడుకుంటారు? స్థానిక నిరుద్యోగ గిరిజన యువకుకు మైన్స్ లీజ్‌కు ఇవ్వడానికి అవకాశం కల్పిస్తారా? వీటికి సమాధానం చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ ఎం దామోదర్‌రెడ్డి - గతములో సుమారు 10, 12 మంది సభ్యులు ఈ ల్యాటరైట్ లీజ్ కొరకు అప్లికేషన్స్ పెట్టుకోవడం జరిగింది వారు మైనింగ్ కూడా చేస్తూ ఉన్నారు ఆ తరువాత, ఇది ఏజన్సీ ఏరియాలో ఉంది కనుక ట్రైబల్స్‌కే చెందాలన్న ఉద్దేశముతో 'శక్తి' వాలంటరీ ఆర్గనైజేషన్ హైకోర్టుకు వెళ్ళడం, హైకోర్టు 93లో దీనికి సంబంధించి నాన్ ట్రైబల్స్‌కి ఇవ్వకూడదని డైరక్షన్ ఇవ్వడం ఆ తరువాత వారు సుప్రీంకోర్టుకి వెళ్ళడం జరిగింది సుప్రీం కోర్టులో కేసు పెండింగులో ఉంది సుప్రీం కోర్టు జడ్జిమెంటు వచ్చాక - ఎలాగూ చట్టం ప్రకారం ట్రైబల్స్‌కే ఇవ్వాలని ఉంది కనుక ట్రైబల్స్ లీజ్ కొరకు ముందుకు వస్తే ప్రభుత్వం ట్రైబల్స్‌కి ఇవ్వడానికి సిద్ధముగా ఉంది రాకపోతే ప్రభుత్వపరంగా ఎ పి ఎమ్ డి సి ద్వారా మైనింగ్ చేయడానికి సిద్ధముగా ఉన్నాము అక్కడ ఉన్న ట్రైబల్స్‌కి మైనింగ్ లీజ్‌లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధముగా ఉందని ట్రైబల్స్ ముందుకు వస్తే అర్హులైన వారికి ఇవ్వడానికి తప్పకుండా పరిశీలిస్తామని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - 9-30 తరువాత ఒక్క సప్లిమెంటరీయే ఎలా చేస్తాను, అంతకన్న ఎక్కువ చేయను అన్నారు 10 క్వశ్చన్సు ఉన్న దానిని 9 క్వశ్చన్సు చేశారు

మిస్టర్ స్పీకర్ - ఇప్పుడు 10 క్వశ్చన్సే 9 క్వశ్చన్స్ ఆల్ రెడీ ప్రింట్ అయ్యాయి 10 వస్తాయి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - నెక్స్ట్ వీక్ నుంచి 10 చేస్తానని ఒప్పుకున్నారు 9 క్వశ్చన్స్‌లో 5 రూలింగ్ పార్టీకి, కాంగ్రెస్‌కి 1, సి పి ఐ కి 1 సి పి ఎమ్ కి 1 మిగిలిన అందరికి రొటేషన్ మీద ఒకటి అన్నారు మా క్వశ్చన్ ఒక్కటి లాస్ట్‌లో వస్తోంది దానికి ఒక్క సప్లిమెంటరీయే ఎలా చేస్తున్నారు

మిస్టర్ స్పీకర్ - పోస్టింగ్ కాని క్వశ్చన్స్ అడ్మిషన్ కాని బి ఎ సి లో తీసుకున్న నిర్ణయాల ప్రకారమే వస్తాయి పోస్టింగ్స్ కూడా రొటేషన ప్రకారం వస్తాయి నిన్న, మొన్న మీవి ముందు వచ్చి ఉంటాయి Questions will be posted in accordance with the decision taken in BAC

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అసెంబ్లీ స్టార్ట్ అయినప్పటి నుంచి మా క్వశ్చన్స్ లాస్ట్‌నే వస్తున్నాయి అందువల్ల మేము జవాబులు రాబట్టలేకపోతున్నాము

మిస్టర్ స్పీకర్ - నిన్నటి వరకు మీవి ఫస్ట్‌న వచ్చాయి రొటేషన్ మీద వస్తాయి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - ఈ రొటేషన్‌లో మేమే వెనక్కుపోతామా? కాంగ్రెస్ పార్టీ వారే వెనక్కు పోతున్నారు - ఎట్లా సార్ ఇది?

Mr Speaker - Rotation means sometimes you come first and sometimes last Anyhow, I will look into the matter. Please take your seat

## లంకల కోడేరు గ్రామ, గ్రామీణ పరపతి సంఘంలో నిధుల దుర్వినియోగం

45-

*269- సర్వశ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) సిహెచ్ వీరభద్రరెడ్డి (నర్సాపూర్) - బి సి సంక్షేమం, సహకారం, సంపూర్ణ మద్య నిషేద శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) పశ్చిమ గోదావరి జిల్లా, లంకల కోడేరు గ్రామ గ్రామీణ పరపతి సంఘంలో రూ 40 లక్షల మొత్తము దుర్వినియోగము చేయబడిన విషయం వాస్తవమేనా

(ఆ) అయినచో, అందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్యఏమి?

వెనుకబడిన తరగతుల సంక్షేమం, సహకారం, సంపూర్ణ మద్యనిషేధం శాఖ మంత్రి (శ్రీ టి దేవేందర్‌గౌడ్) - (అ) లంకలకోడేరు గ్రామంలో గ్రామీణ పరపతి సంఘం ఏదీ లేదు అయితే లంకలకోడేరు సహకార గ్రామీణ బ్యాంకు ఉన్నది ఆ బ్యాంకులో రూ 51,92,349 32 పైసల మేరకు నిధుల దుర్వినియోగం జరిగింది

(ఆ) విచారణ జరిపిన తరువాత సర్చార్జి ఉత్తరువులను జారిచేసి దుర్వినియోగ పరచిన మొత్తానికి డిక్రీలు ఇవ్వడమయింది అయితే అపరాదులు ట్రిబ్యునలు నుండి స్టే ఉత్తరువులను తెచ్చుకున్నారు ట్రిబ్యునలు సదరు కేసులను అంతిమంగా పరిష్కరించిన తరువాత మాత్రమే, ఆ మొత్తాన్ని రాబట్టుకునేందుకు వీలవుతుంది క్రిమినల్ చర్యను ప్రారంభించడమయింది పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు

శ్రీ వంకా సత్యనారాయణ - ఈ రు 50 లక్షల దుర్వినియోగం విషయం మీ దృష్టికి ఎప్పుడు వచ్చింది? మీరు ఏక్షన్ తీసుకోవడం ఎప్పుడు ప్రారంభించారు? ట్రిబ్యునల్ స్టే ఇచ్చింది అంతిమగా పరిష్కరించాక ఏక్షన్ తీసుకుంటామన్నారు ఈలోగా దుర్వినియోగం చేసిన వారు ఆస్తులను పరాధీనం చేస్తున్నారు అందుచేత పెట్టుబడి పెట్టిన వారు షేర్ హోల్డర్స్ యొక్క డబ్బు దుర్వినియోగం అయిపోతోంది ఆడిట్ చేసిన ఆఫీసర్స్ మీద చర్య తీసుకోకుండా ప్రమోషన్స్ కూడా ఇచ్చారు ఈ విషయంలో ప్రత్యేకంగా ఆలోచించి, లోతుగా పరిశీలన చేసి ఏక్షన్ తీసుకోవాలి అమాయకుడైన పెయిడ్ సెక్రటరీ మీద ఈ నెపం మోపడం వల్ల చనిపోవడం జరిగింది ఇప్పుడు ఉన్న వారు ఆస్తులు

అన్యాక్రాంతము చేస్తున్నారు అలా కాకుండా వాటిని ఆపడానికి చర్యలు తీసుకోవాలి ఇంత డిలే అవడానికి కారణం ఏమిటో కూడా తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను

శ్రీ టి దేవేందర్ గౌడ్ - 14-8-1992 నాడు ఈ కేసు ప్రభుత్వ దృష్టికి వచ్చింది ఎంక్వయిరీ ఆర్డర్ చేయగా 5-2-1993 నాటికి ఎంక్వయిరీ పూర్తిచేయడం జరిగింది నలుగురిని దోషులుగా తేల్చడం జరిగింది వారు ఎ పద్మనాభరాజు వి వి నరసింహ రాజు, యు పుల్లయ్యనాయుడు సిహెచ్ వెంకటేశ్వరరాజు - ఈ నలుగురు దోషులను ఐడెంటిఫై చేసి వారిప్పైన ఈ మొత్తాన్ని నెపంగా పెట్టడం జరిగింది మరి అదే విధంగా ఇప్పుడు క్రిమినల్ కేసులు కూడా వారిప్పైన చేసి మొన్ననే వారి ప్పైన ఏక్షన్ తీసుకోడానికి జిల్లా కలెక్టర్‌గారు ఫిబ్రవరి నెలలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసును అడగడం జరిగింది

Mr Speaker - Question Hour is over and now it is Zero Hour

## సభా కార్యక్రమము

శ్రీ పి నాగేశ్వరరావు - స్పెషల్ మెన్షన్ సార్ చంద్రబాబునాయుడుగారు కూడా ఉన్నారు వారిని స్పందించమని మీ ద్వారా కోరుతున్నాను గతములో శాసనసభ్యులకు రు 50 లక్షలు ఖర్చు పెట్టడానికి 1992 నుంచి నలుగుతూ నలుగుతూ వచ్చింది లాస్ట్ ఇయర్ సభ్యులను వేయడములో వెనక పడడం వల్ల ఖర్చు కాలేదు అది ఖర్చు పెట్టడానికి మార్చి 31 ఆఖరు అన్నారు, ఇంకొక మూడు నాలుగు నెలలు వర్కింగ్ సీజన్ ఉంది అది ఎక్స్‌టెండ్ చేయడానికి ఆర్థిక మంత్రిగారిని with your kind permission, I am requesting him Sir

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు - ఏదయితే నాగేశ్వరరావుగారు రిఫర్ చేశారో, ఎమ్ ఎల్ ఎ కానిస్టిట్యుయన్సీ ఫండ్ క్రింద ఇచ్చినది రెండు మూడు నెలల్లో కాదు ఎంత తొందరలో కంప్లీట్ చేస్తే అంత సంతోషం మార్చి తరువాత అయితే ఎక్స్‌టెండ్ చేస్తాము అది నాలుగు నెలలు అంటే మరి అన్యాయం ఎందుకంటే రు 20 రు 30 లక్షలు ఖర్చుకు నాలుగు నెలలు అవసరం లేదు రెండు నెలల లోపల ఖర్చు పెట్టవలసిందిగా నేను కోరుతున్నాను

ఉ 9 50 | శ్రీ పి నాగేశ్వరరావు - అధ్యక్షా మీకు ప్రాబ్లం వుంది వారికి ఉంది అందరికీ ఉంది వారు ఇటు వున్నప్పుడు కమిటీలు వేయలేదని అందరం కలిసి దెబ్బలాడాం

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు - మీరు వర్క్స్ ఇవ్వండి, మేము రెండు నెలల్లో ఎగ్జిక్యూట్ చేస్తాం, సరేనా? ఇన్ని రోజులు అనేది వదలిపెట్టండి, మీ డబ్బులు లాప్స్ కానివ్వం

శ్రీ బి వెంకటేశ్వరరావు – మీరు రెండు నెలలు అపుచేశారు దయచేసి జూన్ వరకు పొడిగించండి

శ్రీ పి నాగేశ్వరరావు – ఎలక్షన్స్‌వల్ల ఆగిపోయాయి

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు – సమయం ముఖ్యం కాదు మీరు అనుకొన్న ప్రకారం నాలుగు నెలలు కావాలంటే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం కాని నా ఉద్దేశంలో లాస్ట్ ఇయర్ డబ్బులు ఈ ఇయర్ డబ్బులు నెక్స్ట్ ఇయర్ అంతా ఖర్చు పెట్టడం కరెక్ట్ కాదు వీలైనంత త్వరలో కంప్లీట్ చేయాలి ఆ డబ్బులు ఖర్చయ్యేంతరవకూ సమయం ఇస్తాము వీలైనంత త్వరలో కంప్లీట్ చేయమని కోరుతున్నాను ఆరు నెలలు కావాలంటే ఇస్తామండీ

శ్రీ పి నాగేశ్వరరావు – అధ్యక్షా, గడువును పొడిగించినందుకు మీద్వారా థాంక్స్ చెపుతున్నాను అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా 50 లక్షల చొప్పున ఇస్తే ఐదేళ్ల వరకు ఖర్చు పెట్టవచ్చు అందువల్ల ఈ సంవత్సరం కూడా 50 లక్షలు ఇవ్వమని కోరుతున్నాం

శ్రీ బి వెంకటేశ్వరరావు – రెండు నెలలవరకూ పొడిగిస్తామని చెప్పండి

మిస్టర్ స్పీకర్ – టైం కూడా ఇస్తామన్నారు కదా?

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు – బోడేపూడి వెంకటేశ్వరరావుగారు ఎందుకు ఆందోళన చెందుతున్నారో నాకు అర్థం కావడంలేదు అవసరమైతే నాలుగు నెలలు కూడా ఇస్తాం అయితే నాలుగు నెలలు అవసరం లేకుండానే తొందరలోనే ఖర్చుపెడతామని తెలియజేస్తున్నాను

శ్రీ ఎం కోదండరెడ్డి (ముషీరాబాద్) – అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష పార్టీ సభ్యులు కోరినమేరకు ఎక్స్‌టెన్షన్ ఇస్తామన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు పెద్ద హృదయంతో ప్రతి నియోజకవర్గం అభివృద్ధికి డబ్బు ఇచ్చారు, అయితే అప్పుడు వారు కోర్టుకు వెళ్లినందున అభివృద్ధి బాగా వెనుకబడిపోయింది అందువల్ల మీద్వారా నేను ఫైనాన్స్ మినిస్టరుగారిని కోరేది ఏమిటంటే ఆ స్కీమును వచ్చే సంవత్సరం కూడా పెడితే ప్రతి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది కాబట్టి దీనిని మీరు పరిశీలించవలసిందిగా అందరి తరఫునా నేను కోరుతున్నాను

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు – అధ్యక్షా, వారు మూడు సంవత్సరాలు మోసం చేసి, రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని మూడున్నర రూపాయలు చేసి నియోజవర్గానికి 50 లక్షలు ఇస్తామని చెప్పి మూడేళ్లకు ఒకసారే ఇచ్చారు అది వారు మర్చిపోయారు

ఇక రెండవ విషయం, మేము కోర్టుకు పోతే అది ఆగిపోలేదు మీరు రాజకీయ కక్ష పెట్టుకొని చేశారు, నేను అసెంబ్లీలో 20 సార్లు రెయిజ్ చేశాను చిత్తూరు జిల్లాకు లాస్ట్ వరకు కూడా ఇవ్వకుండా లాస్ట్‌లో ఇచ్చిన విషయం మీరు మర్చిపోయినట్లు ఉన్నారు అదేవిధంగా విజయనగరంలో కూడా చేసి మా నాయకుడు ఎన్ టి రామారావుగారి నియోజకవర్గాన్ని కూడా కావాలని నిర్లక్ష్యం చేశారు కాని ఇప్పుడు అలాంటివి వుండవు వారికి ఇవ్వడం జరుగుతుంది ఏ ఏ నియోజయకవర్గాలలో డబ్బు ఖర్చుపెట్టలేదో ఆ నియోజక వర్గాలలో ఖర్చు పెట్టిస్తాం

శ్రీ పి నాగేశ్వరరావు - పోనీ ఈ సంవత్సరం ఇవ్వండి, దానిని ఐదేళ్లలో ఖర్చుపెట్టండి

Mr Speaker - That is a different aspect Please take your seat

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు - మీరు ఇచ్చిన సూచనలు కన్సిడరేషన్‌లోకి తీసుకొని పరిశీలిస్తాం ఎందుకంటే ఇప్పుడే మేము కమిట్ కాలేము మేము డిస్కస్ చేసుకోవాలి అది మంచి ఆలోచనే, అందరు ఎం ఎల్ ఏ లూ అడుగుతున్నారు కాబట్టి తప్పకుండా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను

శ్రీ డి చినమల్లయ్య - అధ్యక్షా

మిస్టర్ స్పీకర్ - ఎజెండా ప్రకారం పోదాం, ఎందుకంటే ఈరోజు చాలా ఇంపార్టెంట్ రోజు, బడ్జెట్ డిస్కషన్ చేయాలి There are five political parties to discuss on the budget I request all the Members to co-operate with the Chair

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - సర్, మేము ముఖ్యమంత్రిగారికి వ్యతిరేకంగా ప్రివిలేజ్ మోషన్ నోటీసు ఇచ్చాం దానిని మీరు డిజెలౌ చేశారు, ఎందుకు డిజెలౌ చేశారో చదివి వినిపించండి

Mr Speaker.- That is with regard to the Karshaka Parishad, and I have disallowed it It is not a new Policy It is restoration of the old Policy and more over any statement made outside the House does not constitute breach of Privilege

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అసెంబ్లీ సెషన్ జరిగేటప్పుడు పాలసీ మేటర్స్ ఏమైనా ఎనౌన్స్ చేసేది వుంటే ముందు ఇక్కడ చెప్పాలి

Mr Speaker - I have examined every thing in detail That is why, I have disallowed it

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - ఇక ముందైనా అలాంటి పాలసీ మేటర్స్ ఉంటే బయట ముందుగానే ఎనౌన్స్ చేయకుండా ముందు అసెంబ్లీలో చెప్పేటట్లు చూడండి

Mr Speaker - Please hear me The matter does not come under Privilege Let us save the time I request all the Members to co-operate with the Chair Now, Zero Hour.

శ్రీ ఎ సుదర్శన్ (సూర్యపేట) - అధ్యక్షా మొన్న శనివారం తెల్లవారుజామున 3 ఉ
గంటలకు నానియోజకవర్గంలోని హుస్సేనాబాద్ గ్రామంలో సి పి ఎం ఎల్ జనశక్తి 10 00
పార్టీకి చెందినవారు సుమారు 70 మంది రివాల్వర్లు తుపాకులు, కత్తులు బాంబులు మొదలైన మరణాయుధాలతో మా పార్టీ కార్యకర్తలైన ముగ్గురి ఇళ్లపై దాడిచేసి వారిని కాల్చి చంపిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను హతులు ముగ్గురిలో ఇద్దరు సోదరులు ఉన్నారు హతులు మోహన్‌రెడ్డి, 30 ఏళ్లు, దామోదర్‌రెడ్డి, 28 ఏళ్లు, వీరిద్దరూ సోదరులు, ఇక చనిపోయిన ఇంకొకరు చంద్రశేఖర్‌రెడ్డి 30 ఏళ్ల వయస్సు ఈ ముగ్గురిని సి పి ఎం ఎల్ జనశక్తి వారు మారణాయుధాలతో చంపి ఆ తరువాత ఆ గ్రామంలోని ఇళ్లముందు బాంబులు విసురుతూ నానా భీభత్సం సృష్టించి, వారి ఇళ్లను దోపిడి చేసి, టి వి లను హతుల భార్యలపై పుస్తెల తాళ్లు, చెవి రింగులు మొదలైనవి దోపిడి చేసిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను దీనివల్ల ఆ గ్రామంలోనేకాదు చుట్టుముట్టు ప్రాంతాలలో కూడా భయానక వాతావరణం ఏర్పడింది ఈ సి పి ఎం ఎల్ జనశక్తిలో ఇల్లీగల్, లీగల్ అని వారికి రెండు ముఠాలు ఉన్నాయి ఆ ఇల్లీగల్ గుంపు వచ్చి, లీగల్ గుంపుతో సంబంధం పెట్టుకొని ఆ చుట్టుప్రక్కల గ్రామాలలో వున్న ఇస్తాలపురం, అత్మకూరు, రావిపాడు, చిలుపకుంట, బొప్పారం - ఈ 7, 8 గ్రామాల నుంచి 70 మంది దాకా వచ్చి ఆ గ్రామంలో భీభత్సరం సృష్టించడం, ఆ గ్రామంలో ఉన్నవారు వారిని గుర్తుపట్టి పోలీసులకు తెలియజేయడం జరిగింది ఆ గ్రామంలో హత్యకు గురైనవారు ముగ్గురూ 30 ఏళ్ల యువకులే వారందరికీ తప్పకుండా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి ఒక్కొక్కరికి రు 1 లక్ష చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను సి పి ఎం జనశక్తి యొక్క అరాచకాలను, వారి భీభత్సాన్ని రూపుమాపి, వారిపై కఠినమైన చర్య తీసుకోవాలి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - హోం మినిస్టర్‌గారిని రిప్లయ్ ఇవ్వమనండి

మిస్టర్ స్పీకర్ – జీరో అవర్‌లో నో రిప్లయ్ మంత్రిగారు అవసరమైతే చెప్పవచ్చు

శ్రీ పి ఇంద్రారెడ్డి – సభ్యులు సుదర్శన్‌గారు చెప్పిన దానికి ఈ నెల 6వ తేదీన సి పి ఎం జనశక్తిలో ఇరు వర్గాలకు తగాదా జరిగినప్పుడు పోలీసులు కేసు సమోదు చేశారు 26వ తేదీ తెల్లవారు జామున వారు జరిపిన దాడిలో ఇద్దరు మరణించారు మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించవలసిందిగా కలెక్టరుగారిని ఆదేశించడం జరిగింది జనశక్తి గ్రూపుకి చెందిన ఆరుగురుని అరెస్టు చేశాము మిగతా వారిని పోలీసులు గాలింపు చర్య తీసుకుని, పట్టుకుని చర్య తీసుకోవడం జరుగుతుంది

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు) – ప్రకాశం జిల్లా రాచర్ల మండలంలో అచ్చంపేటలో ముగ్గురు ముస్లిం సోదరులను షేక్ మహమ్మద్ హుస్సేన్, చినకాశిం అనే వారిని కిడ్‌నాప్ చేసి సజీవ దహనం చేశారు ఇది చాలా సంచలనం సృష్టించిన కేసు పత్రికా ముఖంగా కాని ఇతరత్రా కాని పెద్ద పబ్లిసిటీ వచ్చింది, తమరికి ఒక కాగితం పంపుతాను ఇటెమ్స్ చదివి వినిపిస్తాను

మిస్టర్ స్పీకర్ – నో, నో ఆ వివరాలు పంపండి

శ్రీ గాదె వెంకటరెడ్డి – మైనారిటీలకు సంబంధించినంత వరకూ వారి ఇంటెరెస్ట్సు సేఫ్‌గార్డ్ చేస్తామని ప్రభుత్వం అంటుంది కాని ఈ విషయంలో ప్రభుత్వం చర్య తీసుకోలేదు ప్రధానమంత్రిగారి ఆఫీసుకి కూడా కాగితం పంపారు అక్కడ నుండి డైరెక్షన వచ్చినా ఇంతవరకూ నిందితులను అరెస్టు చెయ్యలేదు చర్య తీసుకోలేదు వెంటనే సి బి సి ఐ డి ఎంక్వయిరీ చేసి, ఆ మైనారిటీలకు న్యాయం చెయ్యాలి మైనారిటీలకు తెలుగుదేశం ప్రభుత్వం మేలు చేస్తామని వారంటే ప్రేమ అని చెబుతూ ఉంటారు వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను సి బి సి ఐ డి ఎంక్వయిరీ చేసి చర్య తీసుకోవాలి

(గౌ సభాపతి గారికి ఆ వివరాల పత్రాన్ని పంపడం జరిగింది)

శ్రీ పి ఇంద్రారెడ్డి – జీరో అవర్‌లో వచ్చే అంశం కాదు అధ్యక్షా, ఆరు నెలల క్రితం జరిగింది వారు చెప్పింది నోట్ చేసుకున్నాను వివరాలున్నాయి

శ్రీ గాదె వెంకటరెడ్డి – అధ్యక్షా, అంత ఆలోచన చెయ్యకుండా మాట్లాడే వాడిని కాదు రీసెంట్‌గా జరిగింది

శ్రీ పి ఇంద్రారెడ్డి – ఏది ఏమయినా చర్య తీసుకుంటాము సంబంధిత అధికారులను ఆదేశిస్తాము

శ్రీ ఎం కోదండరెడ్డి – ఎంక్వయిరీ చేయిస్తారా?

శ్రీ పి ఇంద్రారెడ్డి – నేను తెలుగు భాషలోనే చెబుతున్నాను విచారణ చేయిస్తాము కొందరిని అరెస్టు చెయ్యడం కూడా జరిగింది

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ – దయచేసి కూర్చోండి

శ్రీ ఎం కోదండరెడ్డి – ఎవరితో ఎంక్వయిరీ చేయిస్తారో చెప్పమనండి

మిస్టర్ స్పీకర్ – పిటీషన్ను నేను మంత్రిగారికి పంపుతున్నాను వారు చర్య తీసుకుంటారు కూర్చోండి

శ్రీ గాదె వెంకటరెడ్డి – మీ ఆదేశం ప్రకారం కూర్చుంటాము అధ్యక్షా జీరో అవర్లో మెన్షన్ చేసే విషయం కాదు, 6 నెలల క్రితం జరిగింది అన్నారు ఇది రీసెంట్గా జరిగింది ప్రధాన మంత్రికి పిటిషన్ పంపితే పోలీసులలో చైతన్యం వచ్చింది According to your direction, I will sit down But I will submit one point They have not taken cognizance of the situation

Mr. Speaker - That is why I have sent your Petition to the Home Minister for taking necesary action Let us not prolong the issue This is Zero Hour If the matter is so important, you can come inanother form

శ్రీ పి జనార్ధన్రెడ్డి – ఆరు నెలల క్రితం జరిగిందని పట్టించుకోకుండా ఉంటారా? ఏ విధంగా ఎంక్వయిరీ చేయిస్తారు? ముఖ్యమైన ఇష్యూ

మిస్టర్ స్పీకర్ – దయచేసి కూర్చోండి జీరో అవర్లో ఇష్యూ రెయిజ్ చెయ్యాలి అంతే

శ్రీ పి జనార్ధన్రెడ్డి – ఇది ముఖ్యమైనది మైనారిటీ సోదరులకు చెందినది వాళ్ళు అక్కడ భయభ్రాంతులై ఉన్నారు ఎవరితో ఎంక్వయిరీ చేయిస్తారో చెప్పమనండి

(ఇంటరప్షన్స్)

శ్రీ పి ఇంద్రారెడ్డి – గిద్దలూరులో జరిగింది ప్రక్కన ఎం ఎల్ ఎ ఉన్నారు తగంలో రిప్రజెంట్ చెయ్యడం జరిగింది స్థానిక పోలీసులతో న్యాయం జరగదు అనుకుంటే సి బి సి ఐ డి తో ఎంక్వయిరీ చేయిస్తాము

శ్రీ పి నాగేశ్వరరావు - అధ్యక్షా, జె ఎన్ టి యు ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో గత 15 రోజుల నుండి వివాదం చెలరేగింది విద్యార్థులు, లెక్చరర్స్ క్లాసులకు వెళ్ళకుండా ఆందోళన చేస్తున్నారు అక్కడ స్వాన్స్ అనే ఒక లెక్చరర్ ఉన్నారు చాలా డిసిప్లిన్ గల వ్యక్తి పర్సనల్‌గా నాకు కూడా తెలుసు అతడు పెయింటింగ్ లెక్చరర్ చాలా టేలెంటెడ్ ఎంత టేలెంట్ ఉందంటే రాజీవ్‌గాంధీ పోట్రెయిట్ అతను వేసింది వేలం పాట పెడితే రు 5 లక్షలకు పాట పెట్టారు ఆ డబ్బు కూడా అతను తీసుకోలేదు వికలాంగులకు, సైక్లోన్ రిలీఫ్ కోసం ఇచ్చేశారు ఎంతో టేలెంట్ గల లెక్చరర్ ఎన్నో అవార్డులుపొందారు అక్కడ గల ప్రిన్సిపాల్ 10వ తరగతి వరకే చదివిన వాడయినా ప్రిన్సిపాల్ అయి ప్రొఫెసర్ అయ్యాడు, ఇప్పుడు వైస్ ఛాన్సలర్ అయ్యే ప్రయత్నం చేస్తున్నారు కొన్ని లక్షల రూపాయలు ఫైన్ ఆర్ట్స్ కాలేజీకి వస్తుంది చాలా దుర్వినియోగం అవుతోంది ప్రిన్సిపాల్ దత్తు అనే వ్యక్తి కాలేజీలో ఇన్‌డిసిప్లిన్ పెంచే ప్రయత్నం చేస్తున్నారు ఎవరయినా లెక్చరర్ క్లాస్ తీసుకోవడం వారికి ఇష్టం ఉండదు ప్రిన్సిపాల్ ఒక్క క్లాసు కూడా ఇంత వరకూ తీసుకోలేదు రికార్డ్స్ వెరిఫై చెయ్యండి దీని మీద హౌస్ కమిటీని వెయ్యండి జె ఎన్ టి యు ఫైన్ ఆర్ట్స్ డబ్బు ఎట్లా దుర్వినియోగం చేస్తున్నారో తెలుసుకోవాలి అన్ని పార్టీల వారితో కమిటీని వెయ్యాలి ఆయన హాస్పిటల్‌లో ఉన్నారు హుమాయూన్‌నగర్ స్టేషన్‌కి తీసుకు వెళ్లి విపరీతంగా తన్నారు స్పైనల్ కార్డ్ విరిగిపోయింది He can't go to the college and he can't give lecture ఇక పెయింటింగ్ చేసే అదృష్టం లేదు నిన్న కూడా ఏదో జరిగిందని అసెంబ్లీలో చర్చించుకున్నాము ఇంద్రారెడ్డిగారి నాయకత్వంలో పోలీసు శాఖ బాగా జరుగుతుంది అనుకున్నాము కాని ఇటువంటి ప్రిన్సిపుల్డ్ లెక్చరర్‌ను తీసుకు వెళ్లి కొట్టిన సి ఐ , ఎస్ ఐ మీద ఏమి చర్య తీసుకుంటున్నారు? స్వాన్స్ గారు నిమ్స్‌లో ఉన్నారు, లేవలేని స్థితిలో ఉన్నారు ఆయనకు మెడికల్ అసిస్టెన్స్ ఇవ్వండి విరగతన్నడం వల్ల స్పైనల్ కార్డ్ విరిగిపోయింది మీరు ఎవరయినా వెళ్లి చూసిరండి ఆయన ఏమయినా పనికి వస్తాడేమో? ఈ ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో జరిగిన భాగోతాలు బయట పెట్టినందుకు ఆయనకు పట్టిన గతి అది గవర్నమెంటు మారింది కాని పరిస్థితులు మారడం లేదు హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టరుగారు ఇంకా ఎవరినయినా తీసుకుని ఒక కమిటీగా వెళ్లి ఎగ్జామిన్ చేసి సమస్యకు పరిష్కారం చేయండి అక్కడ 15 రోజుల నుంచి ఆందోళన జరుగుతోంది ప్లీజ్ రియాక్ట్ కండి ఇది చాలా ఆందోలన జరుగుతోంది నెమ్మదిగా చెప్పవలసిన పరిస్థితి కాదు రియాక్ట్ అయ్యి చర్య తీసుకోండి

శ్రీ టి వెంకటేశ్వరరావు - అధ్యక్షా వారు తమరి దగ్గరకు కూడా వచ్చారు మా అందరి దగ్గరకూ వచ్చారు ఇంతవరకూ విచారణ జరగలేదు సమ్మె జరిగింది ఉద్యోగాలలోకి ఎవరూ పోవడం లేదు లెక్చరర్స్ పాల్గొనడం లేదు పరిస్థితి చాలా ఆందోళన కరంగా ఉంది ప్రభుత్వం స్పందించి బాధ్యులైన వారిపైన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాము ఇన్‌స్టిట్యూషన్స్ ఈ రకంగా నాశనం అవుతున్నాయి

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు - నాగేశ్వరరావుగారు, వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లు మా దగ్గరకు కూడా వచ్చారు ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ విషయం వెళ్ళింది వారు కూడా హయ్యర్ అఫీషియల్స్‌తో ఎంక్వయిరీ చేయించమని ఆదేశించారు విచారణ జరిపించి తప్పక చర్య తీసుకుంటాము

శ్రీ పి నాగేశ్వరరావు - ఆయన హాస్పిటల్‌లో ఉన్నారు పనికిరారు వైద్యం ఇప్పించమని చెప్పండి స్పైనల్ కార్డ్ విరిగిపోయింది ఏ మార్గంలోనయినా వెళ్ళి సమస్యను పరిష్కారం చేయండి మీకు అభ్యంతరం ఏమిటి? కమిటీ వెళ్ళడంలో తప్పేముంది

Mr Speaker - Let him react.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు - తప్పకుండా వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడం జరుగుతుంది వైద్య సదుపాయం కూడా అందజేయడం జరుగుతుంది అన్ని చర్యలు ప్రభుత్వపరంగా తీసుకుంటాము

శ్రీ డి రాజగోపాల్ (ఆచంట) - అధ్యక్షా, ఇప్పుడు నేను ప్రస్తావించబోయే అంశం సెకండరీ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారికి సంబంధించినది రాష్ట్రం మొత్తం మీద 1994 లో గత ప్రభుత్వం ఉన్నప్పుడు సుమారు 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నవాటిని నింపడానికి ఇంటర్వ్యూలు జరిపారు అక్టోబర్‌లో ఇంటర్వ్యూలు జరిగాయి ఇంతవరకూ ఫలితాలు ప్రకటించలేదు సెక్రటేరియట్ వద్ద సెకండరీగ్రేడ్ టీచర్లు మాకు ఇంటర్వ్యూలు జరపాలని, ఫలితాలు తెలపాలని ధర్నాలు జరుపుతున్నారు గత ప్రభుత్వం ఎక్కడయితే ఇంటర్వ్యూలు జరిపారో అక్కడ ఫలితాలు ప్రకటించకుండా ఊరుకున్నారు దాని వల్ల రాష్ట్రం మొత్తం మీద 7 వేల పాఠశాలల్లో టీచర్లు లేక, అవి పని చేయక మూత పడ్డాయి అంతే కాకుండా పాఠశాలల్లో సింగిల్ టీచర్స్‌తో పని చేయడం వల్ల సుమారు 1000 పాఠశాలల్లో సున్నా ఫలితాలు రావడం జరిగింది దీనికి కారణం ఉన్న ఖాళీలను నింపకపోవడమే వారు ట్రిబ్యునల్‌కి వెళ్ళారని ప్రభుత్వం చెబుతోంది ప్రభుత్వం వచ్చి రెండు నెలలయింది గత ప్రభుత్వం ఫలితాలు ప్రకటించకుండా ఉన్నందున ఇన్ని ~~పాఠశాలలు~~ మూత పడ్డాయి విద్యార్థులు తల్లిదండ్రులు అన్ని రాజకీయ పార్టీ ఎం ఎల్ ఎ లు అందరూ ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ అసెంబ్లీ అయ్యేలోగా ఫలితాలు ప్రకటించి ఉన్న ఖాళీలను నింపాలని కోరుతున్నాను స్పెషల్ ఆర్డినెన్సు ద్వారాగానీ జి ఎ డి లో ఉన్న రూల్సును మార్చుకుని చట్టం తెచ్చి కోర్టుకు సంబంధం లేకుండా 25 వేల పోస్టులకు అక్టోబరులో జరిపిన ఇంటర్వ్యూల ఫలితాలు ప్రకటించి మూత పడ్డ పాఠశాలలు పని చేసే విధంగా చేసి విద్యార్థులకు ఎటువంటి నష్టం లేకుండా చేయమని కోరుతున్నాను 5 మంది టీచర్లు అవసరం అయిన చోట ఒక్కరు ఉన్నారు సైన్సు, ఇంగ్లీషు లెక్కలు సోషల్ స్టడీస్‌లలో టీచర్లు లేక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం సీరియస్‌గా స్పందించి ముందుకు రావాలని

కోరుతున్నాను గత అసెంబ్లీలో మీరు కూడా మాతో ఉండి ఈ విషయంలో ఆందోళన చేసారు ఇప్పుడు మీరే అధికారంలో ఉన్నారు ముఖ్యమంత్రిగారు, సంబంధిత మంత్రులు సీరియస్‌గా ఫీల్ అయ్యి చర్య తీసుకోండి అసెంబ్లీలో స్పెషల్ ఆర్డినెన్సు తీసుకు వచ్చి పోస్టులను నింపుతామని ప్రభుత్వం హామీ ఇవ్వాలని కోరుతున్నాను

శ్రీ చిక్కాల రామచంద్రరావు - గౌరవ సభ్యులు రాజగోపాల్‌గారి ఆవేదన ప్రభుత్వం అర్థం చేసుకుంది త్వరలో దీని మీద అన్ని చర్యలు తీసుకుంటాము త్వరలో పోస్టులు నింపడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటాము

శ్రీ కె రామకృష్ణ (అనంతపూర్) - పోయిన సారి ప్రభుత్వంలో కూడా ఇదే చెప్పారు మీరు అదే చెబితే ఎలా? గతంలో మీరు కూడా ఆందోళన చేశారు

మిస్టర్ స్పీకర్ - రామకృష్ణా కూర్చోండి

شری محمد امان اللہ خاں :۔ اسپیکر صاحب میں آپ کے ذریعہ ہوم منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ پولیس کے ظلم کے تعلق سے کچھ کہنا چاہتا ہوں۔ ہوم منسٹر صاحب پورے تفصیلی حالات کو سنئیے۔ کل ہی معلیورہ پولیس اسٹیشن کے اندر پولیس نے ایک کو قتل کردیا پولیس کے ظلم کی انتہا ہوچکی ہے۔ کل ایک اور واقعہ افضل گنج پولیس اسٹیشن کو ایک لڑکے نعیم کی تلاش تھی۔ اس لڑکے کا دوسرے لڑکے سے کاروباری لائن کے اندر کچھ لفظی بحث ہوئی تھی یہ دونوں لاریوں کے کاروبار کرنے والے تھے۔ نعیم کیلئے پولیس افضل گنج ۱۰ روز سے تلاش کررہی تھی۔ ۵ روز پہلے اس لڑکے کے والد کو لیجاکر ۵ بجے سے رات تک اتنا مارا کہ وہ چلنے کیلئے بھی مشکل محسوس کررہا تھا۔ اس بوڑھے کی عمر تقریباً ۷۰ سال کی تھی۔ اس بوڑھے کا بڑا بیٹا مرگیا تھا نعیم میرے گھر آیا تھا میں نے افضل گنج پولیس اسٹیشن کے انسپکٹر سے خود یہ بات کیا۔ میں نے کہا کہ اس لڑکے کو بھیج رہا ہوں

شری پی جناردھن ریڈی :۔ اردو کا تلگو میں ٹرانسلیشن نہیں آرہا ہے۔

شری محمد امان اللہ خاں :۔ ہوم منسٹر صاحب آپ کو تو اردو سمجھ میں آرہی ہے۔ نعیم لڑکا کوئی غنڈہ نہیں تھا۔ یہ بالکل خانگی معاملہ تھا۔ یہ بالکل آپسی جھگڑا تھا۔

I myself talked to Mr Rajagopal, Inspector, Afzalgunj Police, Station I requested him not to beat.

اس کے تیقن کے بعد ہی میں نے بھیجا۔ نعیم لڑکا ۲ بجے پولیس اسٹیشن گیا۔ ۲ بجے سے رات ۱۱ بجے تک اسکو اتنا مارا کہ اسکے ہاتھ پیر اور پسلیوں میں اتنا درد ہوگیا ہے کہ اسکو چلنا بیٹھنا مشکل ہوگیا ہے۔ اسپیکر صاحب مسٹر راج گوپال مجھے ہی نہیں بلکہ سارے آندھرا

پردیش کے ایم ایل اے کیا کر لیتے ہیں کر لیسے دو میں کر کے تاؤنگا معصوم مسٹر صاحب آپ کے اقتدار میں پولیس والوں
کا ظلم بہت ہی بڑھ گیا ہے۔ وہ بالکل ان کنٹرول ہو گئے ہیں۔ پولیس والوں پر کوئی کنٹرول نہیں ہے۔ نعیم کو ۲ بجے سے رات
تک اتنا مارے ہیں کہ اسکا اٹھنا بیٹھنا مشکل ہو گیا ہے

شری پی اندرا ریڈی ۔ میں ضروری ایکشن لونگا

శ్రీ పి ఇంద్రారెడ్డి - నోట్ చేసుకున్నాను అమానుల్లాఖాన్‌గారు అఫ్జల్‌గంజ్‌లో జరిగిన సంఘటన గురించి చెప్పారు దానిపైన విచారణ జరిపించి బాధ్యులైన వారి పైన తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము

శ్రీ పి రామస్వామి (మహారాజ్‌గంజ్) అధ్యక్షా గత కొద్ది సంవత్సరాలుగా ఏవో ఉ
ప్రభుత్వాలు మారినాకూడా ఈ క్యాపిటల్ సిటీ పరిస్థితి మాత్రం సరైన పద్ధతిలో లేదు 11 20
ఏప్రభుత్వాలు కూడా సరైన పద్ధతిలో అంచనాలు వేసి పనిచేయడం లేదు ఇప్పుడున్న ప్రభుత్వం పేద ప్రజానీకం యొక్క సంక్షేమం కొరకు పాటు పడతామని నినాదాలు ఇస్తూ అధికారంలోకి వచ్చింది మరి పేద ప్రజానీకానికి ఏ బాధలేకున్నా కూడా ఈ సిటీలో మాత్రం దోమల బెడద చాలా వున్నందున పేద ప్రజానీకం కప్పుకోడానికి చద్దర్లు లేక రోడ్ల మీద, గుడిసెలలో, బయట పండుకొనుచు ఎన్నో ఇక్కట్లు పాలవుతున్నారు దోమల నివారణ కొరకు దోమల నివారణ పథకం క్రింద ప్రభుత్వం ఏమయినా ఆలోచిస్తుందా?

శ్రీ ఆర్ దామోదరరెడ్డి - ఎవరు వింటున్నారు సర్

మిస్టర్ స్పీకర్ - మున్సిపల్ మంత్రిగారు వున్నారు నోట్ చేస్తున్నారు

శ్రీ పి రామస్వామి - అధ్యక్షా, ఆయన ఏదో మాట్లాడుతూ కూర్చుని వుంటే ఆయన నోట్ చేసుకుంటున్నారని తమరు అంటే ఎలా సర్?

Sri B. V. Mohan Reddy - I am noting down

Mr Speaker - Municipal Minister is here He is noting down about mosquitoes

శ్రీ ఆర్ దామోదరరెడ్డి - స్పీకర్ సార్ రామస్వామిగారు దోమల బెడద గురించి చెబుతున్నారు ఈ దోమల బెడద ఏ సబ్జక్టు క్రిందకు వస్తుందనేది నాకు కొద్దిగా అనుమానంగా వున్నది ఎందుకొరకు అంటే ఇది ముగ్గురు మంత్రులకు సంబంధించిన విషయం ఒకటి మున్సిపల్ మంత్రిగారికి సంబంధించినది

Mr Speaker - Damodar Reddy garu, don't interrupt. You speak later Let Ramaswamy finish

Sri P Ashok Gajapathi Raju - Speaker Sir, is he translating other Member's talk in zero hour, or, what is it, Sir? If zero hour is free for all we can well understand Whatever it is, the Government has joint responsibility Sir, irrespective of the number of Departments the Government has The Hon'ble Member has been in and out of Government I am sure, he is aware of it.

శ్రీ ఆర్ దామోదరరెడ్డి - అధ్యక్షా, ఈ సబ్జక్టు ముగ్గురికి సంబంధించినది అని నేను భావిస్తున్నాను

మిస్టర్ స్పీకర్ - జీరో అవర్‌లో తమరి సమయం వచ్చినప్పుడు రెయిజ్ చేయండి సమయం వృధా చేయవద్దు

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - దోమల వలన రాత్రి పూట నిద్రలేదు ఇది ముఖ్యమైన సబ్జక్టు సర్

శ్రీ ఆర్ దామోదరరెడ్డి - దోమల విషయం మున్సిపల్ మంత్రిగారికి సంబంధించిన విషయం దోమలు కుడితే మలేరియా వస్తుంది కాబట్టి మెడికల్ మినిస్టర్‌గారికి కూడా సంబంధం వున్నది వీటన్నికన్నా ముఖ్యమైనది కరెంట్ లేక ఫ్యాన్ వేసుకోలేక దోమల కుడుతూ వున్నది కాబట్టి ఇందులో విద్యుత్ శాఖ మంత్రిగారికి కూడా సంబంధం వున్నది ఈ ముగ్గురు మంత్రులు దీనికి బాధ్యత వహించి దోమల నివారణ చేయాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ - ప్రకృతిది కూడా బాధ్యత వున్నది

శ్రీ ఎ మాధవరెడ్డి - ఆ దోమలనన్నిటిని 5 సంవత్సరాలు కాంగ్రెస్ వాళ్ళు పెంచి పోషించారు

శ్రీ పి రామస్వామి - క్యాపిటల్ సిటీలో వున్న కష్ట నష్టాలను చెబుతున్నాను అందరూ మంత్రివర్యులు దీని గురించి శ్రద్ధగా విని చర్య తీసుకుంటారని అనుకుంటున్నాను మూసీ రివర్ బెడ్‌లో పురానాపూల్ మొదలు నాలా నుంచి తీసుకుని ఉప్పల్ వరకు మురికి నీళ్లలో గడ్డి పెంచుతున్నారు ఈ దోమల బెడదకు మెయిన్ బేస్ అది ఆ కల్టివేషన్‌ను ఆపు చేయాలి అదే విధంగా సిటీ రోడ్లు మొదటి నుంచి ఎంత వెడల్పు

ఉన్నాయో ఇప్పుడు అంతే వున్నాయి ప్రతి సంవత్సరం 1 లక్ష 20 వేల వెహికల్స్ సిటీలో తిరుగుతున్నాయి రోడ్ల విషయంలో మున్సిపల్ మంత్రిగారు ఏమీ శ్రద్ధ తీసుకోవడం లేదు

Mr Speaker - Please conclude It is already 10 30 We have to discuss a lot of important things Please.

శ్రీ పి రామస్వామి – నేను ఇంకా చెప్పేది వున్నది నేను చెప్పే రెండు నిమిషాలలోనే వాళ్ళు అర నిమిషం తీసుకున్నారు ఏ సదుపాయాలు లేక మోగా సిటీ చేస్తామని అనడం ఎంతవరకు సమంజసం పైన చెప్పిన విషయాల మీద మంత్రిగారు శ్రద్ధ తీసుకుంటారా?

Sri Asaduddin Owaisi (Charminar) - Speaker Sir, I would like to bring to the notice of the Hon'ble House the criminalisation of Politics Sir, one of my constituent was beaten up and he had sutures on his mouth and he had internal wounds on his body He was attacked * * *

(Sri Mohd Amanullah Khan was on his legs trying to protest)

Sri Asaduddin Owaisi - Let me finish Sir.

Mr Speaker - Take your seat, Amanulla Khan

Sri Asaduddin Owaisi.- FIR has been filed in Charminar Police Station * * * I request the Hon'ble Minister to cancel his arms and ammunition, because, on any day, this * * * an innocent person he is attacked by his supporters Sir This is criminalisation of politics Government has a clear-cut policy Government has suspended their party- MLA I request you Sir to take action There should be rule of law for everybody Sir I request the Hon'ble Minister to take action The TDP Govt had suspended their MLA As they have taken action, .

(Interruption by Sri Mohd Amanullah Khan)

Sri Asaduddin Owaisi.- (Interruptions)

* * * Expunged as ordered by the Chair

Mr Speaker - Let us not waste our time

Sri Asaduddin Owaisi - This is criminalisation of politics of MLA There should be rule of law, Sir

(Interruptions by Sri Mohd Amanullah Khan)

Mr Speaker - Let us not have confrontation please

(Interruptions by Sri Mohd Amanullah Khan)

Sri P Ashok Gajapathi Raju - In Zero Hour another Member cannot raise the same issue.

(Interruptions)

Mr Speaker - I am not allowing anyone except Damodar Reddy This is zero hour If you want, you can raise in another form

(Sri Mohd Amanullah Khan and Sri Asaduddin Owaisi continued their interruptions)

Mr Speaker - I am not allowing anything Don't interrupt the House, Please I am not allowing anything This is Zero Hour Mr Amanullah Khan, you should know This is zero hour I am not allowing anything

Sri Asaduddin Owaisi.- The guilty should be caught and put in prison

(Repeated interruptions)

Mr Speaker - I am not allowing both Hear me first Please take your seat Mr Amanullah Khan

---

* * * Expunged as ordered by the Chair

This is Zero Hour, if any Member wants to express he can express but nothing will be replied by the Government, except nothing dwon In zero Hour, there is no point of order please

ఉ 10 30

Sri P Ashoka Gajapathi Raju - Mr. Speaker Sir, the Zero Hour is nothing but a special mention If any Member feels like bringing to the notice of the Government any issue through you, after showing it to you, they can raise in this House and other Members need not agitate against it As far as the principle is concerned our Government is very much committed We will go according to the law of the land We will not defer from the law of the land. Please don't create controversies they will not help the House

(Interruptions by MBT & MIM Members)

మిస్టర్ స్పీకర్ - అమానుల్లాఖాన్‌గారు మీరు సీనియర్ మెంబరు జీరో అవర్‌లో పాయింటు ఆఫ్ ఆర్డర్ ఎట్లా వుంటుంది? ఏద్నైనా ప్రిసిడెంటు వుందా మీరు మాట్లాడినప్పుడు ఎవరూ అడ్డు పడలేదు

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ - మా ఎం ఎల్ ఏ పేరు నేమ్ చేశారు Our M L A was injured It is House property Our Yakutpura M.L A., name was mentioned. You please see

Mr Speaker.- I will see as to what best I can do

(Interruptions)

నోటీసు యివ్వండి? The other methods they can adopt Sit down I will see that best can be done Please sit down

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - దయచేసి వారి ముగ్గురిని మీ ఛాంబర్‌లోకి పిలుచుకుని ప్రాబ్లమ్ సాల్వ్ చేస్తే బాగుంటుంది మీరు పిలిపించుకుని మాట్లాడండిసార్ మాట్లాడితే అయిపోతుంది

Mr Speaker - The other methods they can adopt by giving notice Please take your seat If at all they want to say anything, let them come to my Chamber I am prepared to talk to them

Sri Mohd Amanullah Khan - Sir, Point of order I know, he has taken the name of my party Legislator i e , Yakutpura M L A Please find out he is injured

Sri Asaduddin Owaisi - Mr Speaker Sir, in the Charminar P.S , a report has been made You can find out

Sri Mohd Amanullah Khan - Sir, he has taken the name of our M L A , and used other words, Please verify Sir You see the records

Mr Speaker - Mr Amanullah Khan, I will verify the proceedings

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ - ఎట్లా అండి? గుండా రాజ్యమా యిది ఓల్డు సిటీ యిది చూడండి ఎం ఎల్ ఏ ను ఎటాక్‌చేశారు మీరు చూడండి?

(యాకుత్‌పురా ఎం ఎల్ ఏ గారిని చూపిస్తూ అంటారు ) వాట్ యిజ్ దట్?

శ్రీ ఆర్ దామోదర్‌రెడ్డి - స్పీకర్‌సార్, యిది రెవిన్యూ మినిస్టరుగారికి సంబంధించిన విషయము 1987-88 నుంచి నీటితీరువాను వాసూలు చేస్తున్నారు అసలే కరువు ప్రాంతం యి ప్రాంతంలో పెద్ద ప్రాజెక్టులు లేవు చిన్న చిన్న చెరువులు, కుంటలు తప్ప ఏమీ లేవు 1987-88 నుండి నెల రోజులుగా రెవిన్యూ వసూలు చేస్తున్నారు రెవిన్యూ మంత్రిగారు లేరు దయచేసి ఎవర్నైనా నోట్ చేసుకుని 1987-88 నుంచి వసూలు చేసే నీటి తీరువాను వెంటనే ఆపు చేయించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

Sri P Ashok Gajapathi Raju - Sir, we have noted it and we will pass it on to the concerned Minister

## అర్జీల సమర్పణ

శ్రీ డి నాగేందర్ - ఈ పిటీషన్ సివిల్ సప్లయిస్ మినిస్టరుగారికి సంబంధించినది బియ్యం ధర గురించి వారు యిరోజు చెప్పడం జరిగింది బియ్యం రేటు మార్కెట్లో 650

రూపాయలు వున్నాయని మంత్రిగారు చెప్పారు నా నియోజకవర్గములో నూ ఉస్మాన్‌గంజి ఉస్మాన్‌గంజి వుంది, ఎక్కడైనా మంత్రిగారు చెప్పిన రేట్లకు బియ్యం దొరుకుతున్నాయా? దొరికితే ఎంత పనిష్‌మెంటు యిచ్చినా స్వీకరించడానికి సిద్ధంగా వున్నాం ఈ రోజు దక్కన్ క్రానికల్‌లో మెన్షన్ చేశారు ఆ రేట్ను ప్రకారం సిటీలో దొరికినట్లయితే ఏదైనా పనిష్‌మెంటు యిస్తే సిద్ధంగా వున్నాను మినిస్టరుగా కాకుండా కామన్‌మాన్‌గా గంజిని విజిట్‌చేయాలని కోరుతున్నాను

(స్పీకర్‌గారికి పిటిషన్ పంపించారు )

శ్రీ డి చిన్నమల్లయ్య (ఇందుర్తి) - కరువు ప్రాంతంలో కరువు ప్రకటించిన తరువాత కరువు సహాయం యివ్వకపోగా యిప్పుడు డబ్బులు వసూలుచేస్తున్నారు కోపరేటివ్ లోన్స్, సింగిల్‌విండో లోన్సు జబర్దస్తీగా, జప్తులు చేసి వసూలు చేస్తున్నారు రైతులు కష్టపడుతున్నారు వాటిని ఆపించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

(స్పీకరుగారికి పిటిషన్ పంపించారు)

శ్రీ వి అబ్బయ్య (ఎల్లందు) - వరంగల్లు జిల్లాలో ములగనూరు అలగేరు కట్ట తెగిపోయింది యిటీవల వర్షం వల్ల అక్కడ వున్న రైతులు చాలా యిబ్బందులకు గురి అవుతున్నారు ప్రతి సంవత్సరం ఆ కట్ట తెగిపోతుంది ఏనాడో కాకతీయులు కాలంలో దానిని నిర్మించడం జరిగింది ఆ కట్టవల్ల యి సంవత్సరం కూడా రైతులు నిరాశ్రయులయ్యారు ములగనూరు డబ్బాక అంజయ్యపురం ఇతర గ్రామాల ప్రజలు చాలా యిబ్బందులకు గురి అయ్యే పరిస్థితి వున్నది నీటిపారుదల శాఖ మంత్రిగారు వెంటనే తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను

(స్పీకర్‌గారికి పిటిషన్ పంపించారు )

శ్రీ ఎస్ రాజారెడ్డి (చెరియాల్) - వరంగల్లు జిల్లాలో నా నియోజకవర్గములో 15 ఏళ్ల నుంచి కరువు ఎదుర్కొంటున్నారు యినాటికీ మంచినీటి కొరతను ఎదుర్కొంటున్నారు ఈసారి మొత్తం నియోజవర్గంములో రెండు కి మీ దూరం వెళ్లి వ్యవసాయ బావి నుండి 40 రూపాయల చొప్పున నీరు కొనుక్కొనే దురవస్థ ఏర్పడింది అయితే అక్కడ వున్న నియోజకవర్గములో సుమారు ఒక 70 గ్రామాలు పల్లెలు వున్నాయి వాటికి యినాటికి కూడా బోర్సు వేయలేదు అటువంటి పరిస్థితి నా నియోజకవర్గములో వున్నది కాబట్టి ప్రభుత్వము వారు తక్షణ చర్య తీసుకుని జనగాం నియోజకవర్గానికి రు 30 లక్షలు కేటాయించి సమస్యను పరిష్కారించేయాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను

(స్పీకరుగారికి పిటిషన్ పంపించారు )

శ్రీమతి ఇ సీతారామమ్మ (కూచినపూడి) – అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఒక శాతం ఉద్యోగాలలో రిజర్వేషన్ చేసింది ఆ ఉద్యోగాలను ఇంతవరకు పూర్తిచేయలేదు అందుచేత ఎం ఎస్ నెం నేను చదివి వినిపిస్తాను ఈ జీవో ప్రకారం

మిస్టర్ స్పీకర్ – జీవో చదవక్కరలేదు పిటిషన్ యివ్వండి? వికలాంగులు బి ఎ డిగ్రీలు చదివినప్పటికీ వారికి ఉద్యోగాల్లో అవకాశం కల్పించలేదు ఎంట్రీ ఆపరేటర్, కంప్యూటర్ డేటా ఎంట్రీ తెలుగు, ఇంగ్లీషు టైపు రైటింగులాంటి అనేకం నేర్చుకుని వున్న కూడా అవకాశం కల్పించలేదు ఆ జి వో సమయం అయిపోతున్నది ఈ నెలాఖరుకు ఆ జి వో టైమ్ అయిపోతున్నది కాబట్టి వారికి తొందరగా అవకాశం కల్పించాలి

(స్పీకరుగారికి పిటిషన్ పంపించారు )

శ్రీ కె సుబ్బరాజు – ఇది వేలాది మంది ప్రయాణీకులు పెట్టుకున్న పిటిషన్ అధ్యక్షా ప్రయాణీకుల కొరకు కోట్లాది రూపాయలు పెట్టి ఆర్ టి సి వారు ఒక బస్ స్టాండును కట్టారు ప్రతినిద్యము వేలాది మంది ప్రజలు వెళ్ళే ముఖద్వారము రహదారి లేక ప్రతి ప్రయాణీకుడు కూడా సామానులతో మూడు ఫర్లాంగులు నడవలసిన దురవస్థ ఏర్పడింది ప్రతినిద్యం ప్రయాణీకుడు ఇబ్బంది పడుతున్నాడు యిది ప్రధానమైన విషయం దీని మీద వెంటనే చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను

## సభా కార్యక్రమము

## అనంతపూరం జిల్లా, తాడిపత్రి నియోజకవర్గంలోని చిక్కేపల్లి గ్రామంలో జరిగిన బాంబు ప్రేలుడు సంఘటన గురించి శ్రీ జె సి దివాకరరెడ్డి వివరణ

ఉ శ్రీ జె సి దివాకరరెడ్డి – అధ్యక్షా నిన్న నేను సభలో లేను నా తాడిపత్రి కాన్స్టిట్యు
10 40 యేన్సీలోని చిక్కేపల్లి గ్రామంలో జరిగిన మారణ సంఘటనను చూడడానికి నేను అక్కడకు వెళ్ళడం జరిగింది ఆయొక్క కుటుంబానికి సానుభూతిని తెలియజేయడం కోసం అక్కడకు వెళ్ళడం జరిగింది

మిస్టర్ స్పీకర్ – మూడు నిముషాల్లో ముగించండి

శ్రీ జె సి దివాకరరెడ్డి – అధ్యక్షా, నిన్న సభలో చర్చ జరిగిన సందర్భంగా నా పైన తీవ్ర ఆరోపణలు చేశారు ఆ ఆరోపణలకు సమాధానం చెప్పుకోవలసిన అవసరం, అగత్యం ఎంతయినా నాపైన ఉంది అదే విధంగా అక్కడ జరిగిన సంఘటనకు నేను ప్రత్యక్ష సాక్షిని కనుక అక్కడ ఏమి జరిగిందో సభకు తెలియజేయవలసిన అవసరం నాకు వుంది అందువల్ల దయతో సమయం యివ్వవలసిందిగా కోరుతున్నాను

Mr Speaker - Whatever you want to say, you say in three minutes Because to-day is a precious day You have to co-operate I have received your notice. I verified with the Panel Chairman also I think the Panel Chairman has catgegorically given a ruling that you will be permitted to make an explanation today, but not with regard to the subject matter.

I am permitting you

శ్రీ జె సి దివాకరరెడ్డి - అధ్యక్షా, ఒక సంఘటన జరిగినప్పుడు దాని పూర్వాపరాలు రాకుండా ఎలా వుంటాయి?

మిస్టర్ స్పీకర్ - మీకు సంబంధించిన రిఫరెన్సు మాత్రమే చెప్పండి, నిన్న జరిగిన చర్చ గురించి వద్దు

శ్రీ జె సి దివాకరరెడ్డి - అధ్యక్షా, నాకు సంబంధించినంతవరకు మాత్రమే చెప్పాలన్నా, పూర్వాపరాలు లేకుండా చెప్పడం ఎలా సాధ్యం?

శ్రీ జి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా నిన్న కొందరు సభ్యులు మాట్లాడుతూ పది సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనలను గురించి కూడా ప్రస్తావించడం జరిగింది

మిస్టర్ స్పీకర్ - నిన్న రూలింగ్ యిచ్చిన విషయం నా దృష్టికి వచ్చింది, నేను వెరిఫై చేశాను ఈరోజు దివాకరరెడ్డిగారు స్టేట్‌మెంట్ చేయడానికి పర్మిషన్ యిస్తామని అన్నారు నిన్న డిస్కషన్ అయిన యిష్యూ గురించి మాట్లాడకుండా, మీ గురించి (శ్రీ జె సి దివాకరరెడ్డిగారిని ఉద్దేశించి) ఏదయితే రిఫరెన్సు యిచ్చారో ఆ విషయం గురించి మాట్లాడండి

శ్రీ జె సి దివాకరరెడ్డి - అధ్యక్షా, నిన్నటి యిష్యూ గురించి కూడా కొంత చెప్పవలసిన బాధ్యత నాకు వున్నది అధ్యక్షా, ఈ రకంగా చేయడం, న్యాయం, ధర్మం కాదు మీరు మా రెస్క్యూకి రావాలి

మిస్టర్ స్పీకర్ - నేను తప్పకుండా మీ రెస్క్యూకి వస్తాను కాని సబ్జెక్టు నుండి డీవియేట్ అయి మాట్లాడడండి

అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలోని చిక్కేపల్లి గ్రామంలో జరిగిన బాంబు ప్రేలుడు సంఘటన గురించి శ్రీ జె సి దివాకరరెడ్డి వివరణ

శ్రీ జె సి దివాకరరెడ్డి – అధ్యక్షా అక్కడ ఏమి జరిగిందో ఒక్క మాట చెబుతాను నేను ఎవరినీ ఎబ్యూజ్ చేయడం లేదు అధ్యక్షా । అదివారంనాడు తాడిపత్రి నియోజకవర్గంలోని చిక్కేపల్లి గ్రామంలో నారపరెడ్డి, ఆయన ముగ్గురు కుమారులు, మిగతావారు, మొత్తం ఎనిమిది మంది చనిపోయారు ఇందులో బలహీనవర్గాల వారు, హరిజనులు కూడా వున్నారు వారు తాడిపత్రికి వస్తూ వుండగా దారిలో మూడు శక్తివంతమైన మందుపాతరలు పెట్టి వారు ప్రయాణం చేస్తూ వున్న జీప్‌ను పేల్చివేయడం జరిగింది ఎహూశా నేను అనుకోవడమే కాకుండా నెన్న ఐ జి గారు, డి ఐ జి గారు మిగతా పోలీసు ఆఫీసర్స్ చెప్పిన దాన్నిబట్టి గతంలో పరదేశినాయుడుగారి మీద జరిగిన మందుపాతర సంఘటనలో కంటే కూడా బలమైన బాంబులను ఈ ప్రేలుడులో ఉపయోగించినట్లుగా తెలిసింది

మిస్టర్ స్పీకర్ – దివాకరరెడ్డిగారు Let us not reopen the entire issue

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా నిన్న సబ్జెక్టు మీద డిస్కషన్ పూర్తి కాకుండానే సభను ఎడ్జర్న్ చేశారు

Mr Speaker – Yesterday there was detailed discussion You were not there That is why I am permitting you That is why I have allowed you now.

శ్రీ జె సి దివాకరరెడ్డి – రామసుబ్బారెడ్డి అనే వ్యక్తి శవం పూర్తిగా చితికిపోయింది 200 మీటర్స్ దూరంలో వున్న ఎలక్ట్రిక్ లైన్స్‌కు తగులుకుని అందులో చిక్కుకుపోవడమే కాకుండా రెండు, మూడు లైన్స్ (ఎలక్ట్రిక్ లైన్స్) తెగి పడిపోయానాయి అంటే ఆ బ్లాస్ట్ యొక్క యింప్యాక్ట్ ఎంత వుందనేది దయచేసి అర్థం చేసుకోవలసిందిగా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను నిజంగా అక్కడ జీప్ అన్నది ఏమాత్రం కనబడడం లేదు జీప్ చిన్న ముక్క కూడా కనబడలేదు దొరకలేదు కేవలం ఇంజన్ యొక్క పార్ట్ మాత్రమే కనబడుతోంది గతంలో మన రాష్ట్రంలో ఎప్పుడూ యింతటి తీవ్రమైన ప్రేలుడు సంఘటన జరగలేదనేది తమ దృష్టికి తీసుకురావడం కోసం ఈ విషయం చెబుతున్నాను ఆ గ్రామంలో పార్టీలు, తగాదాలు వున్న మాట వాస్తవమే అది చాలా చిన్న కుగ్రామం వెయ్యి జనాభా మాత్రమే కలిగిన గ్రామం దురదృష్టవశాత్తు కొంత కాలంగా ఆ గ్రామంలో గ్రూపు తగాదాలు, పోట్లాటలు, కోర్టు కేసులు ఉన్న మాట వాస్తవం, ఈ యొక్క నారపరెడ్డి తదితరులు తమకు ప్రాణాపాయం వుందనే వుద్దేశంతో రెగ్యులర్‌గా గ్రామస్థులంతా వచ్చే దారిగుండా కాకుండా

Mr Speaker - No I am not allowing you like that...

శ్రీ జె సి దివాకరరెడ్డి - అధ్యక్షా తమరు ఈ రకంగా మాట్లాడడం మంచిది కాదు I am not reopening I am just telling all the things.

మిస్టర్ స్పీకర్ - ఇస్యూను రిఓపెన్ చేసి మాట్లాడడానికి సభకు సమయం చాలదు Please come to the issue We have no time at all here. You tell me the rule How can you reopen the old issue when there is no discussion now?

శ్రీ సి కృష్ణయాదవ్ (హిమయత్‌నగర్) - ఒకసారి రూలింగ్ యిచ్చిన తరువాత యిస్యూను రిఓపెన్ చేయకూడదు

శ్రీ కె బాపిరాజు (అత్తిలి) - అధ్యక్షా, నిన్న ఈ యిస్యూలో నేను ప్యానల్ ఛైర్మన్‌గారిని రిక్వెస్ట్ చేశాను వారు దయతో దివాకర్‌రెడ్డిగారు స్టేట్‌మెంట్ చేయడానికి అంగీకరించారు దివాకరరెడ్డిగారు యింత సౌమ్యంగా, యింత బ్రీఫ్‌గా చెబుతారని నేను ఊహించలేదు Let us not reopen the issue He will definitely confine వారు సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ అయ్యే మాట్లాడతారు

Mr Speaker - Please confine briefly Please conclude. Don't reopen the entire topic Please don't waste your time Let us not waste the time

శ్రీ కె బాపిరాజు - అధ్యక్షా, వారు సబ్జెక్ట్ రిఓపెన్ చేయకుండా, యిస్యూకు సంబంధించినంతవరకే మాట్లాడతారనే విశ్వాసం నాకు వుంది

శ్రీ జె సి దివాకరరెడ్డి - అధ్యక్షా, వారు మమూలుగా కోర్టు కేసులు ఏమైనా వుంటే ఒకరోజు ముందే అక్కడకు వెళ్లి కోర్టుకు కానివ్వండి మరొక కార్యక్రమానికి కానివ్వండి హాజరు కావడం అనవాయితీ అదే మాదిరిగా ఈమధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినందున అందరూ నడిచే మార్గంలో కాకుండా వారి స్వంత పొలంలోని మార్గం గుండా పోవడం జరుగుతూ వచ్చింది సోమవారం నాడు అనంతపురంలో వారికి కోర్టు వర్క్ వున్న విషయం అందరికీ తెలుసు అందువల్ల ఆదివారంనాడు బయలుదేరారు అక్కడకు వెడుతూ వుండగా ఈ సంఘటన జరిగింది ఇది నిజంగా హృదయం వున్నవారు

ఎవరూ ఊహించలేని విషయం రామసుబ్బారెడ్డిగారి శవం తప్ప మిగతా శవాలను వారు కట్టుకున్న గుడ్డ పేలికలను బట్టి ఐడెంటిఫై చేశారే తప్ప శవాలను బట్టి కాదు శవాలు తునాతునకలు అయినాయి అధ్యక్షా, నేను మనవి చేసేది ఒకటే ఇంత శక్తివంతమైన బాంబులను చదువు, సంస్కారం లేని వారు చేశారనేది కాదు లేదా బయటి వారు చేశారనేది కాదు మొట్టమొదటిసారిగా మా ప్రాంతానికి ఇది దిగుమతి అయింది అధ్యక్షా, దీని వెనుక

(అంతరాయం)

దీని వెనుక ప్రత్యేక హస్తం వుంది అధ్యక్షా ఈ హస్తం ఎవరిదనేది తేలాలి ఈనాడు అనంతపురం జిల్లా అట్టుడికిపోతూ వుంది అంనతపురం జిల్లాలో శాంతిభద్రతలు ఏమాత్రం లేవు అసలు అక్కడ తెలుగుదేశం రాజ్యం ఏలుతోందా? తెలుగుదేశం ముసుగులో, నక్సలైట్స్ పేరు పెట్టుకొని ఎవరు రాజ్యం ఏలుతున్నారు?

Mr Speaker - Please don't waste the time Let us save our time

శ్రీ జె సి దివాకరరెడ్డి - అధ్యక్షా, నా ఆరోపణలకు సమాధానం చెప్పాలి దీని వెనకాల ఈనాడు తెలుగుదేశం మంత్రి పరిటాల రవి హస్తం వున్నదన్న మాట స్పష్టంగా కనబడుతూ వున్నది నేను చెబుతున్నాను

Mr Speaker - I request all the Memebrs - let us save time please Let Mr Divakara Reddy finish his explanation

Sri J.C Divakara Reddy - Sir, I am concluding Sir ఒక ఎక్స్ ఎం ఎల్ ఏ ఇంటిని పేల్చివేశారు కలికివాండ్లపల్లెలో వెంకటేశ్వరరెడ్డి ఇంటిని పేల్చివేశారు రవీంద్రారెడ్డి ఇంటిని పేల్చివేశారు పెనుబాల ఫకీరారెడ్డి ఇంటిని కూడా పేల్చివేశారు

(అంతరాయం)

Mr. Speaker.- Please Mr Diwakara Reddy, conclude I request all the members to take their seats.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, ఒక సబ్‌మిషన్

Mr Speaker - Let us save time please I am not allowing and this is not good. Please take your seats.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, నిన్న వారంతా ఎన్నో విషయాలను గురించి మాట్లాడారు లూటీలను గురించి, టెండర్స్‌ను గురించి కూడా మాట్లాడారు నిన్న ఆయన లేరు వచ్చాక మట్లాడతారని మేమంతా మెదలకుండా ఊరుకున్నాము వారికి అవకాశం యివ్వాలి నిన్న మా మీద జరిగింది రేపు వారి మీద కూడా (టి డి పి ) జరగవచ్చు

Mr Speaker:- I will not allow more than that. Please conclude

శ్రీ జె సి దివాకరరెడ్డి - తెలుగుదేశం పార్టీ వారికి యల్ టి టి ఇ వారితో కానీ నక్సలైట్స్‌తో కాని సంబంధం వుందా అనేది ఒకసారి విచారణ చేయవలసిన అవసరంవుంది ఇప్పటికే కాశ్మీరు, పంజాబు మండిపోతున్నాయి ఈయొక్క రివల్యూషనరీ యాక్టివిటీస్‌వల్ల మన రాష్ట్రం కూడా అదే రకంగా అవుతుందా అనే విషయం ఆలోచించాలి మనమే కాదు ఢిల్లీ ప్రభుత్వం కూడా ఈ విషయం గుర్తించవలసిన అవసరం వుంది దీని వెనుక ఎవరి హస్తం వుంది? తెలుగుదేశంవారు ఎల్ టి టి ఇ నక్సలైట్ ముసుగులో వచ్చి చేశారా? లేక ఎవరు చేశారనేది

Mr. Speaker - Please conclude. Don't provoke . . please conclude.

(Interruptions)

Sri J C Divakara Reddy - I will conclude Sir, నేను తెలుగు దేశంవారిని ఎటాక్ చేయడం లేదు తెలుగుదేశం ముసుగులో ఎవరు వున్నారనేది కావాలి రామారావుగారు, ఆయన కుమారులు అందరు కూడా ఈ రాజ్యాన్ని, రాష్ట్రాన్ని సుస్థిరంగా పాలించాలని అనుకుంటున్నారా? 5 సంవత్సరాలు అజ్ఞాతవాసంలో వుండి తిరిగి మరొకసారి వచ్చాము శత్రుశేషం, ఋణశేషం వుండకూడదు అనే ఉద్దేశంతో, కాంగ్రెస్ వారు ఉండకూడదని, వారిని నాశనం చేసి వారు ( శ్రీ ఎన్ టి రామారావు) వారి కుటుంబ సభ్యులు రాష్ట్రాన్ని పాలించాలని, చిరస్థాయిగా రాజాధిరాజుగా వుండాలనుకుంటున్నారా అనేది ఆలోచించవలసిన అవసరం వుంది అంతే కాదు

Mr Speaker - Please conclude

శ్రీ జె సి దివాకరరెడ్డి – నాకు ప్రతిపక్షాల మీద గౌరవం వుంది ముఖ్యంగా కమ్యూనిస్టులు

Mr Speaker - Please conclude.

(Bell)

శ్రీ జె సి దివాకరరెడ్డి – కమ్యూనిస్టులు అధికారంలోకిరారు అన్నది స్పష్టంగా తెలిసినా వెంకటేశ్వరరావుగారు, పువ్వాడ నాగేశ్వరరావుగారు, వీరల్‌రెడ్డిగారు, రజబ్‌అలీ గారు, వీరందరికీ తెలుసు జీవితకాలంలో అధికారంలోకి రాలేము లనే విషయం

Mr Speaker - Please conclude - I am not allowing you further Please conclude

శ్రీ జె సి దివాకరరెడ్డి – వారిలో కొన్ని దుష్టశక్తులు ప్రవేశించాయి అనంతపురం ఎం ఎల్ ఏ రామకృష్ణ తెలుగుదేశం వారి * * * నాపైన ఆరోపణలు చేస్తే ఎలా అధ్యక్షా?

శ్రీ సిహెచ్ వీరల్‌రెడ్డి – అధ్యక్షా, దీనికి సమాధానం చెప్పించాలి అధ్యక్షా

Mr Speaker·- Don't reopen all the things I am not allowing you That will not go into the records

శ్రీ జె సి దివాకరరెడ్డి – అధ్యక్షా, ఆయన చేసిన అరాచకాలను గురించి అనంతపరంలో ఎంక్వయిరీ చేస్తే తెలుస్తుంది గోపాల్ అనే రౌడీని పెంచి పోషించారు లక్ష్మీనారాయణ అనే మరొక రౌడీని కూడా పెంచి పోషించారు ఖర్చుల పేరుతో డబ్బు వసూలు చేస్తున్నారు అనేక చిక్కులు పెడుతున్నారు

మిస్టర్ స్పీకర్ – * * * ఆ మాట రికార్డులోకి పోదు It will not go into the records.

---

* * * Expunged as ordered by the Chair.

సభా కార్యక్రమము అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలోని చిక్కేపల్లి గ్రామంలో జరిగిన బాంబు పేలుడు సంఘటన గురించి శ్రీ జె సి దివాకర రెడ్డి వివరణ

శ్రీ జె సి దివాకరరెడ్డి – నిన్న నాపైన కొన్ని అలిగేషన్స్ చేశారు వాటి అన్నింటిపైన ఒక హైకోర్టు జడ్జితో విచారణ జరిపించండి నాకెటువంటి అభ్యంతరం లేదు నా మీదే కాదు ఈ మూడు నెలల కాలంలో అనంతపురం జిల్లాలో జరిగిన అన్ని సంఘటనల మీద విచారణ జరిపించండి, నాకు అభ్యంతరం లేదు నా బాధ్యత ఉందని కాని, నా హస్తం ఉంది అని కాని తీర్పులో వస్తే, నేనే కాదు, నా కుటుంబంలో ఉన్న వారు, భావితరాల వారు కూడ రాజకీయాల్లో లేకుండా, రాజకీయ సన్యాసం తీసుకొనడానకి సిద్ధంగా ఉన్నాం మేము టెర్రరిస్టులం కాదు, టెర్రరిస్టుల రక్తం మాలో లేదు నూటికి నూరు పాళ్ళు మేము గాంధీ సిద్ధాంతాలను పాటించే వాళ్ళం మా తండ్రిగారు అయిదు దశాబ్దాల పాటు స్వాతంత్రోద్యమ కాలంలో పోరాడి జైలుకు వెళ్ళారు అటువంటి కుటుంబం మాది అంతేకాని టెర్రరిస్టుల కార్యకలాపాలకు పాల్పడే అగత్యం మాకు లేదు, అటువంటి పనులకు పాల్పడేవాళ్ళం కాదు అందుకే నేను మనవిచేస్తున్నాను మీరు హైకోర్టు జడ్జితో విచారణ జరపించండి కేవలం ఏదో సి బి సి ఐ డి తో ఎంక్వయిరీ జరిపిస్తామన్నారు అయ్యా హోమ్ మినిస్టర్ మహాశయా? మీరు సి బి సి ఐ డి తో విచారణ జరిపించకండి వారితో విచారణ మాకు వద్దు హైకోర్టు జడ్జితో విచారణ జరిపించండి అది వీలు కాకపోతే సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంట్తో చేయించండి

ఉ 10 50

శ్రీ బి వెంకటేశ్వరరావు – అధ్యక్షా మా పేరు వారు ప్రస్తావించారు అధ్యక్షా 47 సంవత్సరాల కాలంలో మేము ఏ దుర్మార్గులతో చేతులు కలపలేదు 47 సంవత్సరాల నుండి వాళ్ళ పార్టీయే (కాంగ్రెస్) ఈ తప్పుడు పద్ధతులను అనుసరించి అల్లకల్లోలం సృష్టించింది పాపాల పాపాలభైరవులంతా వాళ్ళే తప్పు, ఆ పాపంలో మాకు భాగస్వామ్యం లేదు ఏ పార్టీతోనూ మేము చేతులు కలపలేదు అవసరమైయితే విమర్శించాం కూడ

మిస్టర్ స్పీకర్ – ఎస్ నెక్స్టు 304

శ్రీ జె సి దివాకరరెడ్డి – అధ్యక్షా ఒక నిమిషం వినండి అధ్యక్షా

మిస్టర్ స్పీకర్ – నో ఐ హావ్ గీవన్ ఆఫ్ టైమ్

శ్రీ జె సి దివాకరరెడ్డి – అధ్యక్షా, నేను రామారావుగారిగార్కి ఫైనల్గా రిక్వెస్టు చేసేదేమిటంటే వాళ్ళు ఈ విధంగా అరాచక శక్తులను పోషిస్తూ ఉంటే, చివరికి రామారావుగారినే టార్గెట్గా పెట్టుకొంటారు మీకు తెలుసు అధ్యక్షా, తెలుగుదేశం పార్టీలో రెండు వర్గాలు పోటీపడుతున్నాయి ఈ రెండు వర్గాలలో ఏదో ఒక వర్గం

వాళ్ళను టార్గెట్‌గా పెట్టుకొన్నా ఆశ్చర్య పోవలసిన అవసరం లేదు అధ్యక్షా, ఇప్పటిక్కైనా ఈ శాసనసభలో ఉన్న 294 మంది తమ ఆత్మలోన్కైనా చిక్కేపల్లి సంఘటనల వెనుక ఉన్న వాళ్ళు ఎవరో తెలుసుకోవాలి వారి ఆత్మలకు అయినా సమాధానం చెప్పుకొని, దీని మీద చర్చించవలసిన అవసరం ఉంది పరిటాల రవి మీద ఆరోపణలు వచ్చిన దృష్ట్యా, ఆయన రాజకీయ సన్యాసం చేయాలి మాకు, పరిటాల రవి మీద గాని, రామకృష్ణ మీద గాని, రామారావు మీద గాని పర్సనల్‌గా ద్వేషంలేదని కూడా మనవి చేస్తున్నాను అధ్యక్షా, ఈవేళ నా మీద ఆరోపణలు వచ్చినట్లుగానే, నాకు, నా కుటుంబానికి ఎంతో ప్రమాదం ఉందని మీకు స్పష్టంగా చెప్పదలుచుకొన్నాను అధ్యక్షా, ఈ సభకు మళ్ళీ నేను గుర్తు చేస్తున్నాను – గత శాసనసభలో, తమరు కూడా సభ్యుడుగా ఉన్నారు, ఇక్కడి నుండే శివారెడ్డిగారు ప్రాణ రక్షణ కల్పించమని చెప్పిన తరువాత ఏమి జరిగిందో మీకు తెలుసు మరో మారు ఈ ప్రభుత్వం, ఈ శాసనసభలో బాధ్యత వహిస్తుందో లేదో నాకు తెలియదు కాని మీకు నేను మరో మారు మనవి చేస్తున్నాను మాకు ప్రొటక్షన్ కావాలి మీరా ఇచ్చే ఒక గన్‌మ్యాన్ సరిపోదు కనీసం నల్గురు గన్‌మ్యాన్‌లను అయినా ఇవ్వవలసి ఉంటుంది ఇరవై నాలుగు గంటలూ టర్న్ ప్రకారం డ్యూటీ చేసేందుకు నల్గురు గన్‌మ్యాన్‌లు కావాలి నేను, నా కుటుంబం ప్రాణాపాయ స్థితిలో ఉన్నాం మాకు ఇప్పుడు ఉన్న పరిస్థితి గురించి దయచేసి ఆలోచించండి

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

నాకు ప్రొటక్షన్ కల్పించండి

Mr. Speaker - You send a letter I will look into it నెక్స్టు 304 మిస్టర్ రాజగోపాల్

శ్రీ జె సి దివాకరరెడ్డి – అధ్యక్షా, ఒక విషయం వినండి

Mr Speaker - I have given lot of time.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – ఒక నివిషయం ఇవ్వండి అధ్యక్షా

మిస్టర్ స్పీకర్ – జనార్ధన్‌రెడ్డిగారూ మీరు కోఆపరేట్ చేయాలి టు డే ఈజ్ వేరీ ఇంపార్టెంట్ డే వీ హావ్ టు డిస్కస ఆన్ ది బడ్జెట్

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – మేము పూర్తిగా కోఆపరేట్ చేస్తాం అధ్యక్షా కాని ఒక నిమిషం ఇవ్వండి ఆయన కన్‌క్లూడ్ చేస్తాడు

శ్రీ జె సి దివాకరరెడ్డి - అధ్యక్షా, నాపైన అలిగేషన్స్ వచ్చాయి వాటి అన్నింటి మీద విచారణ జరిపించండి నాకెలాంటి అభ్యంతరం లేదు అట్లాగే ఇవాళ, నాకు, నా కుటుంబానికి, నా తమ్ముడికి ప్రాణాపాయం ఉంది మాకు సెక్యూరిటీ ఇప్పించవలసిన బాధ్యత మీ మీద ఉంది దయచేసి ఇప్పించండి

Mr. Speaker - Please conclude

శ్రీ జె సి దివాకరరెడ్డి - మీరు అక్కడ నుండే ఆదేశాలివ్వండి అధ్యక్షా. గతంలో అక్కడి నుండి శ్రీపాదరావుగారు ఆదేశాలిచ్చిన సంఘటనలున్నాయి

Mr Speaker - Please send a letter I will look into the matter.

శ్రీ జె సి దివాకరరెడ్డి - నాకు ప్రాణాపాయం ఉంది మీరు దయచేసి ప్రభుత్వానికి ఆర్డర్స్ ఇవ్వండి

Mr Speaker - I am once again telling you. Please send a letter, I will look into the matter I am taking all precautions. Please take your seat

శ్రీ జె సి దివాకరరెడ్డి - అధ్యక్షా, దీనిపైన తమరు రూలింగ్ ఎట్లా ఇస్తారు? ప్రభుత్వానికి ఆర్డర్స్ ఇవ్వండి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, మీరు గవర్నమెంట్‌కు డైరక్షన్ ఇవ్వండి సార్

శ్రీ జె సి దివాకరరెడ్డి - అధ్యక్షా, వాళ్ళు నన్ను చంపడం ఖాయం కాబట్టి నేను చెపుతున్నాను, నాకు రక్షణ కల్పించండి

Mr Speaker - This is not good to stall the House Let us go to the subjct Please send a letter to me

శ్రీ జె సి దివాకరరెడ్డి - మీరు రూలింగ్ ఎప్పుడు ఇస్తారో చెప్పండి ఇవ్వాళా? రేపా? చెప్పండి

Mr Speaker:- I have given ample time This is not the time to discuss all these issues

(Sri J c. Divakar Reddy continued to be on his legs)

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - సార్ నాకు అవకాశం ఇవ్వండి

Mr Speaker - (To Sri P Janardhan Reddy) You should not stall the House Let us go to the subject

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా తాడిపత్రిలో జరిగిన విషయాలు గురించి నిన్న నేను కూడ చెప్పడం జరిగింది

Mr. Speaker - I have given ample time He has been permitted to make a statement and he has made the statement Please ask him to resume his seat

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - సార్ పరిటాల రవి నక్సలైట్ కాబట్టి మందుపాతరలు ఎలా పేల్చాలో బాగా తెలుసు రేపు ఆయన దివాకర్‌రెడ్డి ఇంటిని హైదరాబాద్‌లో పేల్చి వేసినా ఆశ్చర్యపోనక్కరలేదు కాబట్టి దివాకరరెడ్డికి ప్రొటెక్షన్ ఇవ్వండి చిక్కేపల్లి సంఘటనలో పరిటాల రవి హస్తం ఉందో లేదో హైకోర్టు జడ్జితో ఎంక్వయిరీ పెట్టించండి దివాకరరెడ్డి ప్రాణానికి రక్షణ కల్పించండి

Mr. Speaker:- This is not good As per the ruling given by the Chiarperson, I have given you time please don't stall the House There is lot of business to be transacted I am not reopening the subject. I am not allowing Now, I will not allow anything further Mr Rajgopal to speak on 304

శ్రీ డి రాజగోపాల్ - స్పీకర్ సార్

శ్రీ టి వెంకటేశ్వరరావు - అధ్యక్షా

మిస్టర్ స్పీకర్ – నో ఐ యామ్ టేకింగ్ నెక్స్ట 304 వెంకటేశ్వరరావుగారు లెటజ్ సేవ్ టైమ్

శ్రీ టి వెంకటేశ్వరరావు – ఏమి లేదు అధ్యక్షా, ఒక చిన్న సూచనండి అధ్యక్షా, నిన్న శాసనసభలో దివాకరరెడ్డిగారు లేనప్పటికీ సభ్యులు ఆయన పేరు తీసి మాట్లాడినందరకు ఈ ఈరోజు దివాకరరెడ్డిగారు మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు అంతవరకు బాగానే ఉంది మీరు సదుద్దేశ్యంతోనే ఇచ్చారు ఆయన తనకు రక్షణ లేదని కోరవచ్చు దానికి మేము కూడా సపోర్ట చేస్తాం కాని అదే పనిగా అదే విషయాన్ని పట్టుకొని ఈ రకంగా సభను నడవనీయకుండా చేయడం మంచి పద్ధతి కాదు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగపరిచి, అదే పనిగా లాగడం మంచి పద్ధతి కాదు

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – ఇది దుర్వినియోగం కాదు సార్

శ్రీ డి రాజగోపాల్ – స్పీకర్ సార్

(ఈ దశలో ఇంకా శ్రీ జె సి దివాకరరెడ్డి శ్రీ పి జనార్ధన్‌రెడ్డిలు మాట్లాడటానికి ప్రయత్నిస్తూ ఉండగా)

Mr Speaker - I am allowing only Mr. Rajgopal to speak All of you, please resume your seats We have got lot of agenda to complete Mr Janardhan Reddy garu, this is not good. I have given ample time to your Member If he wants anything, let him send a letter With regard to security I will look into the matter Please co-operate with the Chair I am not allowing anything

శ్రీ పి జనార్ధనరెడ్డి – దివాకరరెడ్డిగారి యిల్లు హైదరాబాదులో పేల్చివేసినా ఉ పేల్చేస్తారు సార్ 11 00

(Interruptions)

Mr Speaker - I am not allowing any one except Mr Rajgopal on the 304. Please take your seat

శ్రీ డి రాజగోపాల్ – ఈ నెల 23వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీలో బి ఎస్ సి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా

శ్రీ జె సి దివాకరరెడ్డి – అధ్యక్షా, నన్ను మాట్లాడనివ్వండి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – వారి రక్షణ గురించి సమాధానం కావాలి సార్

Mr Speaker – I have given ample time This is not good on your part Please send a letter to me. I will look into the matter I am not permitting. We have matter under Rule 304 and Budget Discussion in which five political parties have to participate Even the Floor Leaders have not participated so far How can we waste the time?

(Interruption by Sri J C Divakar Reddy).

Mr Speaker – You come to my chamber and verify the position Tomorrow I will let you know. Please resume your seat Let us save time Now Mr Rajgopal

## రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయము ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రశ్నాపత్రాలు వెల్లడి అగుటను గూర్చి

శ్రీ డి రాజగోపాల్ – ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈ నెల 23 వ తేదీన బి ఎస్‌సి , ఎగ్జామినేషన్సు జరుగుతున్న సందర్భంగా మొదటి సంవత్సరం మేథమేటిక్సు పరీక్షా పత్రం లీక్ అయింది నా వద్దనున్న సమాచారం ప్రకారం ఈ ప్రశ్నా పత్రాలు ప్రతి సంవత్సరం లీక్ అవుతున్నాయి ఇదేమీ కొత్త కాదు సీక్రెట్‌గా ఉండాల్సిన ప్రశ్నా పత్రాలు విద్యను వ్యాపారం చేస్తున్న కొందరి సహకారం వల్ల ముందుగానే లీక్ అయ్యి విద్యార్థులలో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి గతంలో యిలా లీకేజ్ అయినప్పుడు కొందరు మంత్రులు రాజీనామాలు చేసిన సందర్భాలున్నాయి ముద్దుకృష్ణమానాయుడుగారు గతంలో వారి పదవికి రాజీనామా చేసిన సంగతి తెలుసు సీక్రెట్‌గా ఉండాల్సిన ఈ ప్రశ్నాపత్రాలు ఒక రోజు ముందుగా లీక్ అయ్యి ఉస్మానియా యూనివర్సిటీలో నగ్నంగా రు 250/– చొప్పున ఒక్కొక్క ప్రశ్నాపత్రం అమ్ముడుపోవడం,

యింకా నగరంలోని వైశ్యా హాస్టల్, గౌడ హాస్టల్, హిమాయత్‌నగర్, ప్యారడైజ్ సెంటర్లలో ఈ వ్యాపారం జరిగిందని నా వద్దనున్న సమాచారం ప్రకారం తెలుస్తోంది బి ఎస్‌సి , మొదటి, రెండవ సంవత్సరాల పరీక్షా పత్రాలు యిలా లీక్ కావడానికి మంత్రిగారు బాధ్యత వహించాలి ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్సు బాధ్యత వహించాలి ఈ లీకేజ్ ఎక్కడ అయ్యింది? ఎవరు చేశారు? ఈ ప్రశ్నా పత్రాలు ప్రతి జిల్లాకు ఒకరోజు ముందు పెడతాము నగరంలో రెండు గంటల ముందు పెడతాయి ఈ లీకేజి వెనుక ఉన్న వ్యక్తులు ఉద్యోగులా, యూనివర్సిటీ అధికారులా, ప్రభుత్వంలో వారా అన్న విషయాలను విద్యామంత్రిగారు పరిశీలించాల్సిన అవసరం వుంది ఈనాడు ఈ లీకేజ్‌ని వ్యాపారం చేసి విద్యార్థులలో గందరగోళం సృష్టిస్తున్నారు దీనికి కొన్ని గ్యాంగులున్నాయి వీటిని ఏ విధంగా కంట్రోల్ చేస్తారు? ఉస్మానియా యూనివర్సిటీ సంగతి తెలిసిందే ఇక్కడ అనేకసార్లు పరీక్షా పత్రాలు లీక్ అయ్యాయి ఇంతవరకూ దీనిని కంట్రోల్ చేయలేకపోయారు ప్రతీ సంవత్సరం యిలా లీక్ కావడం, బాధ్యత వహించి ఎవరో రాజీనామాలు చేయడం జరుగుతూనే వుంది వీటిని అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవడం లెదు. గతంలో లాగా ముద్దు కృష్ణమనాయుడుగారిని రాజీనామా చేయమని అడగటం లేదు ఇది వారే నిర్ణయంచుకోవాలి ప్రభుత్వం బాధ్యత వహించాలి ముఖ్యంగా విద్యామంత్రి బాధ్యత వహించాలి యూనివర్సిటీలో వి సి., కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్సు అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్సు బాధ్యత వహించాలి విద్యార్థుల మెరిట్‌ను కాపాడటానికి, యిలాంటి పరిస్థితులు ఏర్పడకుండా మంత్రులు సీరియస్‌గా ఫీల్ అయ్యి చర్యలు చేపట్టడానికి వారి వద్ద ప్రణాళిక ఏమైనా వుందా? ఈ విషయమై నీతి, నిజాయితీ ఉన్న ఒక ఉన్నతాధికారితో ఎంక్వయిరీ కమిటీ వేసి నిష్పక్షపాతంగా లీకేజ ఎలా జరిగిందో దీనికి ఎవరు బాధ్యులో తేల్చి న్యాయ విచారణ జరిపించాల్సిన అవసరంఉంది భాద్యులైన వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలి నా డిమాండు ఏమిటంటే ఇలా భవిత్యత్తులో లీక్ కాకుండా కంట్రోల్ చేయడానికి రాష్ట్రంలో ఉన్న విదార్థులకు, విద్యా సంస్థలకు, హౌస్‌లో ఉన్న మాకు హామీ యివ్వడానికి సిద్ధంగా ఉన్నారా? విద్యార్థులు అన్యాయంగా నష్టపోతున్నారు మీరు సీరియస్‌గా ఫీల్ అయ్యి కఠిన చర్యలు తీసుకుంటారా? భవిష్యత్తులో యిటువంటివి జరగకుండా ఉండాలంటే ఉన్నతాధికారులతో ఒక కమిటీ వేయండి వేసి విచారణ జరిపించండి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోండి వారిని అవసరమైతే సస్పెండు చేయండి ఇంతవరకూ ఎవరి మీదా యాక్షను తీసుకోలేదు కారణం ఏమిటి? మాకు ఆందోళన కలుగుతోంది ముద్దుకృష్ణమనాయుడుగారు ఎంక్వయిరీ కమిటీ వేయాలని కోరుతున్నాను

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ఉ 11 10 శ్రీ వంకా సత్యనారాయణ - అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీలో ఈ విధంగా జరగడం ఇది ప్రథమ పర్యాయం కాదు ఈ యూనివర్సిటీయే కాదు ఒకానొక సమయంలో శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో కూడా జరిగింది నాగార్జున యూనివర్సిటీలో జరిగింది ఆంధ్ర యూనివర్సిటీలో జరిగింది ఈ రకంగా విద్యార్థుల భవిష్యత్తు మీద ఒక రకంగా ఇది చెలగాటం అని మనవి చేస్తున్నాను దీనికి సమాధానం చెబుతూ ముద్దుకృష్ణమనాయుడుగారు ఇవి స్వతంత్ర ప్రతిపత్తి కలిగినవి కాబట్టి మనం ఇంటర్‌ఫియర్ కావడానికి వీలులేదు అని అన్నారు గత చరిత్ర చూసినప్పుడు, యూనివర్సిటీ వ్యవహారాలలో ఏ పొరబాటు జరిగినా, విద్యావిధానంలో గాని మైనారిటీల రిజర్వేషన్ విషయంలో గాని, అనేక కమిటీలు వేసి ఎంక్వయిరీ చేయడం జరిగింది యూనివర్సిటీలకు మనం డబ్బు కేటాయిస్తున్నాం అటువంటప్పుడు మరి మీరు విద్యావిధానాన్ని దెబ్బకొట్టే విధంగా ప్రవర్తిస్తున్నారు ప్రైవేటు ఇనిస్టిట్యూషన్స్ వాళ్లు, వీళ్లు మేనేజ్ చేస్తున్నారు దీనితో మెరిట్ దెబ్బతిని, మెరిట్ వున్న స్టూడెంట్స్‌కు ర్యాంక్ రాకపోవడం, మెరిట్ లేనివాళ్లకు ర్యాంక్ రావడం, తద్వారా పెద్ద పెద్ద ఉద్యోగాలకు వారు రావడం, మెరిట్ విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినడం ఈ లీకేజి ద్వారా జరుగుతోందని మనవి చేస్తున్నాను దీనిని సమర్థవంతంగా కంట్రోల్ చేయాలంటే, మనం హౌస్ కమిటీని వేసి లీకేజ్ కారణాలు ఏమిటి? ఎవరు చేస్తున్నారు యూనివర్సిటీ అధికారులా? లేకపోతే ప్రింటింగ్ ప్రెస్‌లోనే ఇటువంటివి జరగడానికి ఆస్కారం ఏర్పడుతోందా? అనేదానిని విశ్లేషించవలసిన అవసరం ఉంది ఇందులో లోసుగులను నివారించడం కోసం హౌస్ కమిటీని వేయాలి ఇంకొక కారణం కూడా ఇందులో లేకపోలేదు ప్రశ్న పత్రాలు తయారుచేసే ప్రొఫెసర్లు, లెక్చరర్లు, తమవద్ద ట్యూషన్‌కు వచ్చే విద్యార్థులకు ఇంపార్టెంట్ క్వశ్చన్ పేరుతో రాబోయే క్వశ్చన్ చెప్పడం కూడా జరుగుతోంది ఈ విధంగా విద్యావిధానాన్ని దెబ్బకొట్టే విధంగా కారణాలు వుంటాయి కాబట్టి మంత్రిగారు ఈ విషయాలను సీరియస్‌గా ఆలోచించి వీటిని నివారించడానికి, భవిష్యత్తులో లీకేజ్ కాకుండా అన్ని యూనివర్సిటీలకు సూచనలు ఇవ్వడంకోసం హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను

శ్రీ ఎన్ వరదరాజులురెడ్డి - అధ్యక్షా, ఈ నెల 25వ తేదీ ప్రశ్న పత్రాలు లీక్ అయిన విషయం మంత్రిగారికి తెలుసు అందరికీ తెలుసు లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరమంతా కష్టపడి చదివి తీరా పరీక్షలు కొన్ని రాసిన తరువాత, కొన్ని ప్రశ్నా పత్రాలు లీక్ కావడం దురదృష్టకరమయిన విషయం తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తు మీద ఎన్నో ఆశలు పెట్టుకొని కష్టపడి వారిని చదివించుకొంటూ, యాన్యువల్ పరీక్షలు వ్రాయించే సమయంలో, సబంధిత ప్రభుత్వ ఉద్యోగులుగాని, యూనివర్సిటీలోని వ్యక్తులుగాని, స్వార్థప్రయోజనాల కోసం పేపర్స్ లీక్ చేయడం వలన విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు ఇవన్నీ మంత్రిగారికి తెలియనివి కావు కొత్తగా అధికారానికి వచ్చిన మంత్రిగారు పరీక్షల నిర్వహణలో అన్ని

యూనివర్సిటీలు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నాయా లేదా అని స్వయంగా తెల్సుకోవల్సిన అవసరం ఉంది వారి స్వార్థ ప్రయోజనాల కోసం వారికి కావాల్సిన విద్యార్థులు ఉంటే వారికోసం ఈ ప్రశ్నాపత్రాలు లీక్ చేయడం, అది కాకుండా బజారులో రు 250 కి అమ్ముతున్నట్లుగా కూడా సమాచారం ఉంది బాధకలిగించే విషయం ఏమిటంటే, ఈ ప్రశ్నాపత్రాలు అమ్మేవారు, ఇది పోలీసులకు తెలిసినా మాకు ఇబ్బంది లేదు ప్రభుత్వానికి తెలిసినా బాధలేదు మాకు ప్రభుత్వ మద్దతు ఉందని అనడం కూడా జరిగిందని పత్రికలలో వస్తున్నాయి

కాబట్టి మంత్రిగారు దీనికి బాధ్యులయిన వారిపై కూలంకషమయిన దర్యాప్తు జరిపించాలి పరీక్షల నిర్వహణ విషయంలో ప్రభుత్వం తగు చర్యలు చేపట్టనందు వలనే ఈ ప్రశ్న పత్రాలు లీక్ అయినాయనేది మీకు తెలుసు ఈ పరిస్థితి కానసాగితే మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది అందువలన గతంలో మీరు పాటించిన ఉన్నత అదర్శాలను ఒకసారి గుర్తుచేసుకొని - గతంలో ప్రశ్న పత్రాల లీక్ విషయంలో సబంధిత మంత్రి రాజీనామా చేయడం జరిగింది ఏది ఏమయినా ఈ విషయానికి బాధ్యత వహిస్తూ, విద్యాశాఖ మత్రిగారు రాజీనామా చేస్తే బాగుంటుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను- గతంలో ముఖ్యమంత్రి రామారావుగారు బడ్జెటు లీక్ అయిన సందర్భంగా 33 మంది మంత్రులను ఒకేసారి తొలగించడం జరిగింది ఎవరో కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం వేలాది మంది మెరిట్ విద్యార్థుల భవిష్యత్తు బలికావడం అనేది చాలా అన్యాయం ఈ విషయంలో ఒక సీనియర్ ఐ ఏ ఎస్ అధికారితో దర్యాప్తు కూడా చేయిస్తే బాగుంటుందని మీద్వారా మనవి చేస్తున్నాను

శ్రీ బద్దం బాల్‌రెడ్డి - అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీలో పరీక్షలు జరుగుతున్నప్పుడు ప్రశ్నపత్రాలు లీక్ కావడం గతంలో కూడా జరిగింది ఇప్పుడు కూడా జరగడానికి కారణం ఏమిటి అని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది ప్రశ్న పత్రాలు బజారులో అమ్ముకొనే పరిస్థితి ఏర్పడింది పాన్‌డబ్బాలలోనూ, ఇరానీ హోటల్స్‌లోనూ, చౌరాస్తాలలోనూ అమ్ముకొనే దుస్థితికి దిగజారడాన్ని అరికట్టవలసిన అవసరం ఉంది ఇంతకుముందు మాట్లాడిన సభ్యులు ఈ ప్రశ్న పత్రాల లీకేజీకి సంబంధించి నైతిక బాధ్యత వహిస్తూ, ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ రాజీనామా చేయాలని కోరడం జరిగింది నేను మీద్వారా కోరేది ఏమిటంటే, గతంలో కూడా ఉన్నత విద్యా శాఖా మంత్రిగా పనిచేసిన ముద్దుకృష్ణమనాయుడు ఎన్ టి రామారావుగారికి ముద్దుల మంత్రి వారు నైతిక బాధ్యత వహించాలని కోరుతున్నాను వారు రాజీనామా చేయాలి ఎందుకంటే గతంలో చేసిన మార్గ దర్శకత్వాన్ని ఇప్పుడూ పాటించడం చాలా సమంజసం వారు స్పందించాలని మీద్వారా కోరుతున్నాను

ఈ విషయాన్ని ఎ బి వి పి వారు రిజిస్ట్రార్‌గారి దృష్టికి తీసుకువెళ్లారు ఒక రిప్రజెంటేషన్ కూడా ఇచ్చారు అయినప్పటికీ, మొదటిరోజు బి యస్సీ మొదటి సంవత్సరం,

రూ. - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయము ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రశ్నాపత్రాలు వెల్లడి అగుటను గూర్చి

ఉ
11 20 మూడవ సంవత్సరం బయటకు వచ్చాయి తరువాత బి కాం ప్రశ్నాపత్రాలు బయటకు వచ్చాయి ఈరకంగా మొదటినుండి "ప్రీ ప్లాన్"గా అన్ని ప్రశ్నా పత్రాలు లీకౌట్ చేసినట్లు కనిపిస్తోంది కష్టపడి చదువుకొనే విద్యార్థుల ప్రతిభను దెబ్బతీసే విధంగా, చదువుకొనే వాళ్ళు లీకేజి పేపర్లు చదువుకొని పరీక్షలు రాయడం వలన బాగా చదువుకొనే వాళ్ళకు, మంచిమార్కులు తెచ్చుకుందామనుకొనే వాళ్ళకు ఇది గొడ్డలిపెట్టుగా తయారయింది దీనికి బాధ్యులు ఎవరు అనేది తేల్చుకోవాల్సి ఉంది కొన్ని ప్రైవేటు ఇన్స్టిట్యూషన్స్ వస్తున్నాయి వాటిలో మాడల్ పేపర్స్ క్రింద అసలు ప్రశ్నా పత్రాలు లీక్ చేయడానికి కూడా ప్రోత్సాహాన్ని కల్పించే కొంత మంది స్వార్థపరులు సంఘ విద్రోహులు విద్యార్థులకు ద్రోహం తలపెట్టే వ్యక్తులు ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నారు వారు ఈ రకంగా ప్రైవేటు విద్యా సంస్థల వారితో కుమ్మక్కై, ఆవిద్యా సంస్థలలో చదువుకునేవారికి మంచి అవకాశాలు కల్పించడానికి ఇదంతా చేస్తున్నట్లు నాకనిపిస్తుంది దీని మీద సమగ్రమైన విచారణ జరిపించాలి అధికారులు రాజీనామా చేశారు అంటే, రాజీనామాల వల్ల ఈసమస్య సమసిపోదు ముద్దుకృష్ణమనాయుడుగారు స్పందించి రాజీనామా చేస్తే బాగుంటుంది గతంలో ఇదే అసెంబ్లీలో అనేకసార్లు విషయం చర్చకు వచ్చింది 47 సంవత్సరాలైంది మనకు స్వాతంత్ర్యం వచ్చి మనకు ఉన్న పరీక్షా విధానంలో యూనివర్సిటీలు, ముఖ్యంగా మన రాష్ట్రంలో దీనికి మరింత ముందుకు వెళ్ళనీయకుండా చర్యలు తీసుకోవలసిన బాధ్యత మనపైన ఉన్నది

ఈ ప్రశ్నా పత్రాల లీకేజీ వ్యవహారంపై ఒక ఉన్నత స్థాయిలో విచారణ జరిపించాలని మీద్వారా కోరుతున్నాను ఒక ఐ ఎ ఎస్ అధికారితో ఉన్నత స్థాయి విచారణ సంఘాన్ని నియమిస్తే బాగుంటుందని నేను అనుకుంటున్నాను ఇందుకు బాధ్యులు ఎంత పెద్దవారైనప్పటికి వారిని శిక్షించాలి వారిని క్షమించడానికి వీలు లేదు భవిష్యత్తులో ఇటువంటివి జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి పూనుకోవాలని మంత్రిగారిని సభా ముఖంగా కోరుకుంటున్నాను

శ్రీ కె రామకృష్ణ (అనంతపూర్) - అధ్యక్షా దీనిపైన సభ్యులందరూ చాలా ఆందోళన చెందుతున్నారు విశ్వవిద్యాలయంలో కూడా చాలా ఆందోళన కరమైన పరిస్థితి ఉంది- కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, మరొక నలుగురు అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కూడా రాజీనామా చేశారు నేను మంత్రిగారికి చెప్పేదేమిటంటే - వారిని రాజీనామా చేయమని కాదు, యూనివర్సిటీ ఒక అటానమస్ బాడీ ప్రధానంగా దీనికి బాధ్యులైన పెద్దలు - వైస్ ఛాన్సలర్‌గారు రాజీనామా చేయాలని డిమాండు చేస్తున్నాను ఎస్ ఎల్ యన్ రెడ్డి గారు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రాజీనామా చేస్తే సరిపోదు దీనికి ఆయన బాధ్యత వహించాలి కాబట్టి యూనివర్సిటీ అధికారులు ఆయనపై చర్య తీసుకోవాలి ఏదో ఒక అధికారి కాకుండా మన శాసనసభ హౌస్ కమిటీ దర్యాప్తు చేస్తే బాగుంటుందని, అది సమంజసమని మంత్రిగారికి మనవి చేస్తున్నాను పోయినసారి

కూడా మేము ఈ పరీక్షల నిర్వహణలోని అవకతవకలను గురించి మాట్లాడాము అన్నీ సక్రమంగా ఉన్నాయని అంటున్నారు, కానీ అవకతవకలు జరుగుతూనే ఉన్నాయి ఈ పరీక్షల నిర్వహణకు తగినంత మంది సిబ్బంది లేకపోవడంవల్ల, కొన్ని కొన్ని సందర్భాలలో రిసెర్చి స్కాలర్స్‌ను, ఇతరత్రా పని చేసే వారినీ పంపించడం వల్ల, వారు సక్రమంగా పనిచేయ లేకపోతున్నారు అంతే కాక, ప్రైవేటు కాలేజీల వారు వ్యాపార దృష్టిలో విద్యా సంస్థలను నడుపుతున్నారు నాకు చాలా చోట్ల చెబుతున్నారు పరీక్షల అసలు సమయం కంటె ఒక గంట రెడు గంటల ముందు పేపర్లు బయటకు పంపించి, ముందుగా ప్రైవేటు విద్యా సంస్థల వారితో లాలూచీ పడి పేపర్ల లీకేజికి కారణ భూతమవుతున్నారు ఆయా ప్రైవేటు విద్యా సంస్థల వారు తమ సంస్థలో చదువుకునే విద్యార్థులకు ఈ ప్రశ్నా పత్రాలు లీక్ చేసి, ఇతర విద్యార్థులకు చాలా అన్యాయం చేస్తున్నారు దీనిపై సరియైన చర్యలు చేపట్టకపోతే రాజీనామా చేసిన ఉపయోగం లేదు 'మాస్ కాపీయింగ్" విషయంలో ప్రైవేటు కాలేజీల వారు చేస్తున్న అక్రమమయిన పద్ధతులపై సరియైన చర్యలు తీసుకోవాలి మాస్ కాపీయింగ్‌ను ఎవరు అరికడతారో చెప్పలేము బయట పోలీసులను పెడితే, పోలీసుల పిల్లలు కూడా లోపల పరీక్షలు వ్రాస్తుంటారు కాబట్టి వాదేవిట్లు పంపుతున్నారు కాబట్టి ఈ విషయంపై చాలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు – అధ్యక్షా, ఉస్మానియా విశ్వవిద్యాలయం బి ఎ /బి ఎస్ సి / బి కాం పరీక్షలు 1995, మార్చి 13వ తేదీన ప్రారంభమయ్యాయి 118 కేంద్రాలలో పరీక్షలను నిర్వహించడమవుతున్నది వీటిలో 74 కేంద్రాలు జంట నగరాలలోనూ, మిగిలిన కేంద్రాలు జిల్లాలలోనూ ఉన్నాయి 1995 మార్చి 23వ తేదీన జరుగవలసి వున్న బి ఎస్ సి , మొదటి సంవత్సరం గణిత శాస్త్ర ప్రశ్నా పత్రం ముందుగానే వెల్లడయిందని విశ్వవిద్యాలయ అధికార వర్గాలు తెలియజేశాయి 1995 మార్చి 23వ తేదీ మధ్యాహ్నం జరుగవలసివున్న బి ఎస్ సి 3వ సంవత్సరం గణిత శాస్త్ర ప్రశ్న పత్రం కూడా ముందుగానే వెల్లడయినట్లు కనుగొనడమయింది విశ్వవిద్యాలయ అధికార వర్గాలు ఈ రెండు పరీక్షలను రద్దు చేశాయి

25–03–1995వ తేదీన జరుగవలసి వున్న పరీక్షలను ఎలాంటి సమస్య లేకుండా నిర్వహించడమయింది ఉస్మానియా విశ్వవిద్యాలయం 1994–95 సంవత్సరంలో ఇప్పటి వరకు 142 పరీక్షా పత్రాలను నిర్వహించింది బి ఎస్ సి మొదటి సంవత్సరం, మూడవ సంవత్సరం ప్రశ్నా పత్రాలు మాత్రమే ముందుగానే వెల్లడయి, తత్ఫలితంగా ఆ పరీక్షలను రద్దు చేయవలసి వచ్చింది ఇందుకు బాధ్యులైన వారిని గుర్తించడానికి శాఖీయపరమైన విచారణను జరపడానికై విశ్వవిద్యాలయం ఉత్తర్వు చేసింది ఎగ్జామినేషను కంట్రోలరు నైతిక బాధ్యత వహిస్తూ, తమ రాజీనామాను సమర్పించారు నిర్ధారిత సమయానికి ముందుగానే ప్రశ్నా పత్రాల కట్టలను తెరవరాదని, ఏమైనా అక్రమాలు జరుగకుండా తనిఖీ

చేయాలని విశ్వవిద్యాలయ అధికార వర్గాలు సూచనలను జారీ చేశాయి ఈ నియమాలను అమలు జరపడానికిగాను ప్రత్యేక స్క్వాడులను పంపడం అవుతున్నది ఇలాంటి ముఖ్యమైన విషయాల పట్ల మరింత జాగ్రత్త వహించవలసిందిగానూ, ప్రశ్నా పత్రాలు వెల్లడయ్యే సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా వుండేటట్లు చూడవలసిందిగానూ విశ్వవిద్యాలయానికి సలహా ఇవ్వడమైంది,

సభ్యులు శ్రీయుతులు రాజగోపాల్‌గారు, వంకా సత్యనారాయణగారు, వరదరాజులరెడ్డిగారు, బాల్‌రెడ్డిగారు, రామకృష్ణగారు, మాట్లాడారు, ప్రశ్న పత్రాలు బజారులో రు 250/– లకు అమ్ముతున్నారు అన్నారు అది అవాస్తవం, ఆరోజు ఎట్లా జరిగింది అంటే 9 00 గం లకు ఎగ్జామినేషన్ ప్రారంభం అయితే, 8 00 గం లకు ప్రశ్నా పత్రాలు తేవడం జరిగింది అది కూడా క్వశ్చన్ పేపర్ ఎక్కడా రాలేదు కేవలం చేతివ్రాతలో వున్న ప్రశ్నా పత్రాన్ని తీసుకునిపోయి ఎ బి వి పి వారు వి సి గారికి ఇచ్చారు ప్రింటెడ్ పేపర్ ఎక్కడా రాలేదు ఎక్కడో ఒక సెంటర్‌లో జరిగింది దాదాపు డిస్ట్రిక్ట్‌లో 44 సెంటర్లు ఉన్నాయి

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – ఎ బి వి పి వారు క్వశ్చన్ పేపర్ వ్రాత పూర్వకంగా ఇస్తే, అది క్వశ్చన్ పేపరు కాదా?

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు – వారుచేతి వ్రాత పూర్వకంగా వున్న క్వశ్చన్ పేపరు ఇచ్చారు అది వెరిఫై చేసి చూస్తే, అవే క్వశ్చన్స్ ఉన్నాయి అనే ఉద్దేశ్యంతోనే దానిని క్యాన్సిల్ చేయడం జరిగింది అది ఎట్లా జరిగింది అనేది చెబుతున్నాను మామూలుగా క్వశ్చన్ పేపర్ లీకేజి అయితే, ప్రింటెడ్ పేపరు బయటకు వెళ్లడం, దానిని స్కికోన్స్టైలు చేయడం, అమ్ముకోవడం జరుగుతుంది కాని ఇక్కడ అలా కాదు, ఈ క్వశ్చన్ వస్తాయని వ్రాత పూర్వకంగా ఇచ్చిన క్వశ్చన్స్ వచ్చాయి మేము కాదని చెప్పడం లేదు

శ్రీ వంకా సత్యనారాయణ – అది లీకేజ్ అని అనరా?

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు – మనం ఎక్కడో దూరంలో ఉన్న ఎన్నో సెంటర్స్‌లో ఎగ్జామినేషన్స్ కండక్టు చేస్తున్నాము కమ్యూనికేషన్స్ ఎస్ టి డి , ఫాక్స్ వంటివి పెరిగాయి, క్వశ్చన్ పేపర్సును కొంత మంది ప్రైవేటు కాలేజిల వారు ఒక గంట ముందు అర్థ గంట ముందు, దానిని వ్రాసి బయటకు పంపించడానికి వీలుంది అటువంటివి జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము నేను రాజీనామా చేస్తే బాల్‌రెడ్డిగారు చాలా సంతోష పడతానని అన్నారు నేను రాజీనామా చేస్తే, ఆయన మంత్రి కాలేడు కదా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – నాకు సంతోషమని కాదు, నేను మంత్రిని అవుతానని కాదు గతంలో మీరు చేశారు కదా, అటువంటి సత్ సాంప్రదాయాన్ని పాటించండి అని చెప్పాను

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు – నేను రాజీనామా చేసినంత మాత్రాన మీరు సంతోషపడవలసిన అవసరం లేదు గత సభలో నేను రాజీనామా చేసిన సందర్భం మీకు తెలుసు అప్పటి నుంచి ఇప్పటి వరకూ క్వశ్చన్ పేపర్ లీక్ అవని సంవత్సరం ఎప్పుడూ లేదు 20 సెంటర్లలో కండక్టు చేసిన 'ఎంసెట్' పరీక్ష కూడా గత సంవత్సరం లీక్ అయింది ముఖ్యమంత్రిగారు ఏమైనా రాజీనామా పెట్టారా? అక్కడ ఉన్న జాయింట్ డైరక్టర్‌ను తీసుకునిపోయి టాప్ ర్యాంకు వేయించుకున్నారు ఇక్కడ ఉన్న లేటెస్ట్ కమ్యూనికేషన్స్ వ్యవస్థ వల్ల ఈ ప్రశ్నా పత్రాలు లీక్ అవడం జరుగుతోంది మనకు ఉన్న 12 యూనివర్సిటీలలో ఎక్కడెక్కడో ఎగ్జామినేషన్స్ కండక్ట్ చేస్తూంటారు మంత్రిగా మనం అక్కడకు వెళ్లి అవి అన్నీ అడగలేము కదా? మినిస్టరుకు తెలియకుండానే ఎగ్జామినేషన్స్ జరుపుకుంటూ ఉంటారు 10 ఏళ్లకు ముందు ఉన్నస్టాండర్డ్సు వేరు, ఇప్పుడు ఉన్న స్టాండర్డ్సు వేరు ఈ సంవత్సరాలలో 1989 నుండి 1994 వరకూ దాదాపు 600 ప్రైవేటు డిగ్రీ కాలేజీలకు అనుమతి ఇచ్చారు మొత్తం 850 ఉంటే అందులో డిగ్రీ కాలేజీలకు ఇచ్చారు దాదాపు 750 జూనియర్ కాలేజీలు ప్రైవేటు పరంగా ఇచ్చారు అసలు ఎవరికి పడితే వారికి అనుమతి ఇచ్చేసారు ఎవరు ఏ విధంగా బిహేవ్ చేస్తారో, ఎవరు ఏ పార్టీకి అఫిలియేషనో తెలియని పరిస్థితులు ఈనాడు వచ్చాయి మేము వచ్చి 3 నెలలే అయ్యింది మొత్తం సెటప్ చేయాలంటే సమయం చాలదు ప్రభుత్వపరంగా అన్నిచర్యలు తీసుకుంటున్నాము ప్రశ్నా పత్రాలు లీకేజ్ కాకుండా ఉండాలనేది ప్రభుత్వ ధ్యేయం ఈ విషయంలో విద్యార్థులకు ఎటువంటి ఆస్కారం కల్పించకూడదనేది మా ప్రధాన లక్ష్యం ఈ విషయంలో యూనివర్సిటీవారిని కూడా కోరడం జరిగింది ప్రశ్నా పత్రాల లీకేజ్ విషయంలో పకడ్బందీగా ఎంక్వయిరీ ఎక్సపర్ట్సుతో చేయించమని చెప్పకుండ కూడా జరిగింది వి సి లతో బ్యాచ్‌లవారీగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్సులలో కూడా లీకేజ్ జరగకుండా ఉండాలని చెప్పడం జరిగింది వారంతా ఎమినెంట్ పర్సన్స్ వారితో ఒక కమిటీ వేసిక ఏ విధంగా ~~చేస్తే~~ ఈ ప్రశ్నా పత్రాల లీకేజ్ అరికట్టడానికి వీలవుతుంది అని తెలుసుకోవచ్చు తరుపరి చర్యలన్ని ప్రభుత్వపరంగా తీసుకోవడం జరుగుతుందని సభ్యులందరికీ తెలియజేస్తున్నాను ఇక నైతిక విలువల గుర్చించి అంటారా అవి తమకు తెలుసు జనవరి 16కి ముందు తాగడం అనేది ప్రభుత్వమే ప్రోత్సహించింది ఇప్పుడు ప్రభుత్వమే తాగవద్దని చెబుతున్నది కాబట్టి 10 ఏళ్లకు ముందున్న నైతిక విలువలు వేరు ఇప్పుడున్న నైతిక విలువలు వేరు ఇప్పుడు విద్యాశాఖా మంత్రిగా ప్రశ్నా పత్రాల లీకేజ్ విషయంలో రాజీనామా చేయాలి అని అంటే ఈ విధంగానే అయితే మా 217 మంది చాలము మొత్తము రోజుకు ఒకరు చొప్పున వెళుతూనే ఉంటాము మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా ఎవరూ ఉండరు ఈ శాసనసభలో ప్రశ్నా పత్రాల లీకేజ్ వల్ల ఆ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలనే నిర్ణయం తీసుకుందామని అంటే

తప్పకుండా తీసుకుందాము, ఎప్పుడయినాసరే ఫ్యూచర్‌లో ఏ ప్రభుత్వం వచ్చినా ఈ విధంగా అయితే రాజీనామా చేయాలని అంటే నేను మొదటి వ్యక్తిని, ఇటువంటి విషయంలో వెనుకకు పోయేవాడినికాను పదవి ముఖ్యం కాదు మనకు కొన్ని విలువలు, సిద్ధాంతాలు ఉన్నాయి రామకృష్ణగారు కూడా మాట్లాడారు లీకేజ్ ఒక్క రోజు తప్ప ఇంక జరగలేదు గెస్ పేపర్స్ అక్కడక్కడా అమ్ముకుంటూ ఉంటారు, దానికి ప్రభుత్వానికి సంబంధం లేదు కొంత మంది అదేపనిగా లెక్చరర్స్ దగ్గర గెస్ పేపర్స్ తయారు చేయించుకొని ఈ విధంగా అమ్ముకుంటూ ఉంటారు ఈ లీకేజీ కూడా ఈ రోజు ఉదయమే జరిగింది కానీ ముందు రోజు లీక్ కాలేదు పకడ్బందీగా పరీక్షలను నిర్వహించడానికి ప్రభుత్వం కట్టుదిట్టమయిన చర్యలు తీసుకుంటోంది యూనివర్సిటీవారికి కూడా మేము ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది సభ్యులందరికీ తెలియజేస్తున్నాము

శ్రీ డి రాజగోపాల్ - దీనిని ఎంక్వయిరీ చేయాలి కాబట్టి ఎంక్వయిరీ కమిటీని వేయమని తమద్వారా కోరుతున్నాను

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు - ఎంక్వయిరీ చేయిస్తామని చెప్పాను

(అంతరాయం)

సి బి సి ఐ డి కి ఇవ్వవచ్చు, దానిలో తప్పు లేదు, తప్పకుండా సి బి సి ఐ డి చేత ఎంక్వయిరీ చేయిస్తాను

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - "టీ" విరామము కొరకు సభను 15 ని॥లు వాయిదా వేస్తున్నాను

('టీ' విరామం కొరకు ఉ 11 33 ని లకు సభ వాయిదా పడినది )

ఉ 11 50 (The House Reassembled at 11 50 a m , with Mr Deputy Speaker in the Chair )

Mr Deputy Speaker - All Papers deemed to have been laid

## సభా సమక్షములో ఉంచిన పత్రము

1. A copy of the 8th Annual Report of the A.P State Housing Corporation Ltd , for the year 1986-87, as required under Section 619 (3) of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లు

### 1995, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (రెండవ సవరణ) బిల్లు

Sri B V Mohan Reddy - Sir, with your permission, I beg to move

That Leave be Granted to Introduce to the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 1995"

Mr Deputy Sepaker.- Motion Moved

The Question is

"That Leave be Granted to Introduce the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 1995"

(Pause)

### 1995-96 సంవత్సరానికి బడ్జెటుపై సాధారణ చర్చ

Mr Speaker - Now discuassion on the Budget

శ్రీ బి వెంకటేశ్వరరావు - అధ్యక్షా మన ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు పరిశీలించినట్లయితే మాటలు చాలా గొప్పగా, ఉదారంగా అట్టడుగున ఉన్న జనులను కదిలించే విధంగానూ, వారి బాధలు ప్రతిబింబించే విధంగానూ, అనేక రకాలైన మాటలను, నిర్వచనాలను చాలా చాలా గుప్పించారు ఆ మాటలన్నీ వాస్తవమే ఒక విధంగా చెప్పాలంటే ప్రభుత్వం యొక్క ఆర్థిక రాజకీయ ఆలోచనా క్రమం యొక్క ప్రతిబింబమే ఈ బడ్జెటు రూపంలో వచ్చిందా అని అనిపిస్తున్నది కానీ అవి ఆచరణలోకి వచ్చినప్పుడు, అంకెలలోకి వచ్చినప్పుడు అవి ఆ విధంగా లేవని మనవిచేస్తున్నాను గతంలో ఏనాడు లేని విధంగా మన వార్షిక ప్రణాళిక 3159 కోట్ల రూపాయలతో ఖరరు చేయడంలో వారు గొప్ప విజయం సాధించినందుకు నేను అభినందిస్తున్నాను ఇది 45 5 శాతం ఉంటుందని అంటున్నారు పెరిగిన ద్రవ్యోల్బణంతో పోలిస్తే ఇది 35, 36 శాతం కంటే ఎక్కువగా పెంచడం అన్నది గొప్ప విషయం అదే విధంగా కేటాయింపులకు వచ్చే సరికి గత ప్రభుత్వం ఎన్నడూ చేయలేనంత ఎక్కువ మొత్తాన్ని 612 కోట్ల రూపాయల నుంచి 1240 కోట్ల రూపాయల వరకు మన ఇరిగేషన్‌కు కేటాయించిన మాట వాస్తవం నేను ఇక్కడ చెప్పదలచింది ఏమంటే మనది ఫెడరల్ రాజ్యాంగము భారతదేశంలో అంతార్భగమైనటువంటిది ఈ

రాష్ట్రం కూడా భారత ప్రభుత్వం విధించినటువంటి కొన్ని నియమ నిబంధనలలో కిరాక తప్పదు అయినా మన రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రించి ధైర్యం చేసి ఒక రకంగా క్రొత్త పద్ధతిలో బడ్జెటు ప్రతిబింబింప చేసినప్పటికీ ఆ పరిధిలో నుంచి మనం బయట పడలేము ఆర్థిక మంత్రి మాటలలో నూతన ఆర్థిక విధానానికి గొప్ప నిర్వచనం చెప్పారు అది ఈ ఆర్థిక విధానంలో ప్రస్తుతం పెరుగుతున్న విదేశీ మారక నిల్వలా? కాదు తరిగిపోతున్న ఆర్థిక లోటా? కాదు అవేవి వారికి అవసరం లేదు అవి సామాన్య ప్రజల కాలే కడుపుకు పట్టెడు తిండి, కట్టుకోడానికి మూరెడు బట్ట, తలదాచుకోడానికి ఇంత నీడ ఈ మానవ అవసరాలను ఏర్పరచడమే మా ప్రభుత్వ కర్తవ్యం అనీ, పవిత్ర లక్ష్యం అని చెప్పారు కానీ, వంద రోజుల మీ ప్రభుత్వ పరిపాలన అనుభవం దానితోబాటు భారత ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానం, దాని యొక్క దుష్ఫలితాలు ఏ విధంగా మన రాష్ట్రం పైన పడ్డాయో దానిని మర్చిపోయి, దానికి భిన్నంగా క్రొత్త పద్ధతిని అనుసరిస్తున్నా మంటే అచరణకు అనుగుణ్యంగా ఉందే తప్ప మరేమీ లేదు గత నాలుగు సంవత్సరాలలో ఈ దేశంలో పెరిగిపోయినా ధరలు, రోజు రోజుకు పెరుగుతున్న నిరుద్యోగం వీటన్నింటిని పరిశీలన చూసినట్లయితే చాలా ఆందోళనగా ఉంది నూతన ఆర్థిక విధానంవల్ల అనేక రంగాలలో సబ్సిడీలు తగ్గిపోతున్నాయి వ్యవసాయానికి సబ్సిడీ తగ్గింది పరిశ్రమలకు తగ్గించడం వల్ల అవి మూత పడ్డాయి మొత్తం భారతదేశంలో రెండు లక్షల అరవై వేల పరిశ్రమలు మూతపడగా అందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో 30 వేలకు పైగా మూత పడ్డాయి లక్షలాది మంది కార్మికులు అన్నమో రామచంద్రా అని దేశంపై పడ్డారు ఈ పరిస్థితులను మనం విస్మరించి ఆ నూతన ఆర్థిక విధానాన్నే అనుసరించడానికి పూనుకొంటే ఇక్కడ కూడా అదే పరిస్థితి వస్తుంది గత ప్రభుత్వం కంటే ఎక్కువ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తారన్న ఉద్దేశ్యంతో, మీ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకొని ప్రజలు మన రాష్ట్ర చరిత్రలోనే అపూర్వమైన రీతిలో 219 స్థానాలలో గెలిపించారు మీతో ఉన్న మిత్రపక్షాలకు 34 స్థానాలలో గెలిపించారు ప్రజలు ఆ రకంగా అపూర్వమైన తీర్పు ఇచ్చారు కానీ, ఈ వంద రోజుల మీ పరిపాలన గురించి ఆత్మ పరిశీలన చేసుకోండని మనవిచేస్తున్నాను మీరు మీ ప్రకటిత విధానం నుంచి ప్రక్కకు పోతున్నారని హెచ్చరిస్తున్నాను మండల, జిల్లా ప్రజా పరిషత్తు ఎన్నికలను చూస్తే మీరు పట్టణ గ్రామీణ ప్రజలకు దూరమౌతున్నారని తెలియజేస్తున్నాను ఆ మాట వాస్తవం, రోజు రోజుకి పొంతన లేని ప్రకటనలే మిమ్ములను ఆ వైపుకి మళ్లించాయి అని చెప్పక తప్పదు కిలో బియ్యం రెండు రూపాయల పథకమే మిమ్ములను అదుకొంటుంది అన్నది కరెక్టు కాదు సబ్సిడీ బియ్యం అర్హులైన వారందరికీ అమలు పరుస్తామని ఒక మంత్రి ఒక రోజునా, కాదని మరో మంత్రి మరోరోజున ప్రకటనలు చేస్తున్నారు మీ గైడ్‌లైన్స్ ఆధారంగా చేసుకొని కాంగ్రెస్ వారు గ్రామాలలో కరపత్రములు అచ్చు వేయించి ఒకటిన్నర ఎకరం భూమి ఉన్న వారికి కార్డులు తీసివేస్తారని చెపుతున్నారు ఇలా మీరు చేస్తున్న వివిధ ప్రకటనల వల్ల ప్రజలకు మీ పైన అనుమానం రావడానికి అస్కారం లేదా అని అడుగుతున్నాను మీరు తీసుకొంటున్న కొన్ని చర్యల వల్ల మధ్య తరగతి వర్గాలలో అనేక అనుమానాలు వస్తున్నాయి జీతాలు కొన్నిరోజులు అపు చేయమని చెప్పారు ఆ తరువాత సరి చేసిన మాట వాస్తవం ఈ బియ్యం పథకాన్ని అమలు చేయడం వల్ల 1200 కోట్ల

రూపాయల అదనపు భారం ప్రభుత్వంపై పెడింది గత కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఖాళీ ఖజానా అప్పచెప్పిన మాట వాస్తవం బడ్జెటులో 1760 కోట్ల రూపాయలు మంజూరు చేసి 600 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు ఇందులో మినహాయింపు లేదు అయితే మీరు చెప్పిన దానికి భిన్నంగా పోతున్నారు కార్మికుల పరిపేత విషయంలోను, ఉద్యోగస్థుల జీతభత్యాల విషయంలోను ప్రజలకు అనుమానాలు వచ్చాయి, వాళ్ళు మిమ్మల్ని కనిపెడుతూవున్నారు మీరు ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వం చెప్పిన ప్రైవేటీకరణకు ఒప్పుకోలేదుకానీ ప్రస్తుతం మీరు అదే పద్ధతులను అవలంభిస్తున్నారు ఆర్ టి సి ప్రైవేటీకరణ, విద్యుత్ ప్రైవేటీకరణ, విద్య ప్రైవేటీకరణ అంటున్నారు మరి ఈ విధానాలు ప్రజలలో ప్రభావం కలిగించవా? కనుక ఈ విషయంలో టి డి పి సభ్యులు, శాసన సభ్యులు, అగ్రనాయకులు మీరంతా కలసి కూర్చుని ఆలోచించుకోవాలి అనాడలో అన్నవారు ఈనాడు విద్యను అమ్ముకుంటారా? మాది ప్రాథమిక విద్యేకానీ, ఉన్న విద్యలో మాకు బాధ్యత లేదంటారు? ఇదేం పద్ధతండీ సామాన్య మానవుడికి విద్యను కొనుక్కునే అవకాశం వుంటుందా? మరి యిది మీ ప్రగతి విధానానికి భిన్నం కాదా? మీరు చెప్పేది కటి, సేది ఒకటి అయ్యేసరికి మీ పార్టీపైన మీ ప్రభుత్వంపైన 100 రోజులలోనే అనేక అనుమానాలు జనంలో రావడంతో ప్రాంతీయ ఎన్నికలలో దాని ప్రభావం పడింది ఒకసారి మీరు ఆత్మవిమర్శ చేసుకోండి మీ ప్రక్క మిత్ర పక్షాలున్నాయి అయితే మీ ప్రకటిత విధానాలకు అమలు విధానాలలోని మార్పులే ఈ ఎన్నికలలో ప్రతిబింబించాయి కనుక మీరే విధంగా ఆలోచనను పూడ్చుకుంటారో ఆలోచించుకోండి మీరు రాష్ట్రంలోని విద్య విషయంలో వనరుల సమీకరణ కోసం సర్చార్జిను రెట్టింపు చేశారు మరి యిది ప్రజలపై పన్నుల భారం కాదా? మీరు అనేక పన్నులు వేశారు పన్నులు ఎగవేసే వారి నుంచి పన్నులు రాబట్టుకునే విషయంలో మీతో మేము కూడా సహకరిస్తాం మీరు ఈ విధంగా 208 కోట్ల రూపాయల పన్నులు వేసి 306 కోట్ల రూపాయల పన్నులు రాబట్టుకోవడం ద్వారా సమీకరించుకుంటామన్నారు అయితే మీరు పన్నుల ఎగవేతను అరికట్టగలిగారా? ఆదాయాన్ని రాబట్టుకునేందుకు మీరు, మీ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? ఇంకా ఆదాయపు పన్ను ఎగవేతలు ఎక్కువౌతున్నాయి దీనిని బట్టి మీ అధికార యంత్రాంగం ఎంత అధ్వాన్నంగా వుందో అర్థం అవుతోంది మీ అధికార యంత్రాంగం పన్నులు రాబట్టడం కాదు, దొంగతనాలు నేర్పేదిగా వుంది ఉదాహరణకు పౌరసరఫరాల ~~శాఖా~~ విభాగం వారి తీరు గమనిస్తే తెలుస్తోంది ఎలాగంటే ఒక కిరోసిన్ డీలర్ ఒక మామూలు కానిస్టేబులుకు 5 లీటర్లు కిరోసిను కార్డు లేకుండా పోశాడని, అతనిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని జైల్లో పెట్టారు మీ విధానం సామాన్యులకు ఒకటి, పెద్దవారికి ఒకటిగా వుంది ఈ విషయమై మీలోనే మిమ్ములను విమర్శించేవారున్నారు ఇలా అయితే మీ ప్రతిష్ట ఏమిటి? అమాయకులైన ప్రజలకో న్యాయం, గొప్పవారికో న్యాయంగా మీ పార్టీ వర్తిస్తోంది ఇంతటి నిజాయితీతో మీరు పన్నుల ఎగవేతనేం అరికట్ట గలుగుతారు? మీలో మీ అధికార యంత్రాంగంలో నిజాయితీ లేదు ఇకపోతే ఆదాయం కోసం ప్రభుత్వం భూములను అమ్ముకుంటామంటున్నారు ఇది ఏరమైన సాంఘిక న్యాయమండీ? పండిత జవహర్లాల్ నెహ్రూగారి కాలం నుంచీ కొన్ని లక్షల వందల కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములు వున్నాయి భూసంస్కరణల ద్వారా వాటిని అమలు జరుపడంలోను

మ
12 00

దున్నే వాడికి భూమి, గుడిసె వేసుకోవడానికి స్థలం కావాలంటే 75 శాతం రేటు మేరకు పట్టాలు యిప్పిస్తాం అంటే, సామాన్య ప్రజానీకానికి మీపై ఏవిధమైన అభిప్రాయం కలుగుతుందో ఆలోచించుకోండి ఈ విధంగా చేయడం ద్వారా వాళ్ళకు ఏవిధంగా సాంఘిక న్యాయం జరుగుతుందంటారు? కిలో రెండు రూపాయల బియ్యం పథకం ద్వారా పట్టెడన్నం అన్నారు తద్వారా జాతీయ ఉత్పత్తిలో అతను భాగస్వామి కాగలడన్నారు అదెలా వాస్తవం? బియ్యం సబ్సిడీ అన్నారు యివ్వండి కానీ సామాన్యుని జీవితంలో అనతి ఆర్థిక పరిస్థితి బాగు పర్చాలంటే మనం వారికి ఇతర సదుపాయాలు కూడా కల్పించాలి మనది వ్యవసాయిక దేశం ముఖ్యంగా మన రాష్ట్రంలో 10 లక్షల ఎకరముల భూమి భూస్వాముల దగ్గర, మరొక 10 లక్షల ఎకరాల భూమి ప్రభుత్వ భూముల ద్వారా, 3 లక్షల ఎకరాల భూమి దేవాలయాలదిగా వుంది 10 వేల ఎకరాల భూమి కొందరి వద్ద 99 సంవత్సరాల కౌలు క్రింద వుంది ఈ విధంగా మింగి వేయబడిన భూములున్నాసరే, మనకున్న ఈ 23 లక్షల ఎకరాల భూములు కుటుంబానికి రెండున్నర ఎకరం చొప్పున పేద వారికి దాదాపు 10 లక్షల కుటుంబాలకు యివ్వవచ్చు కనీసం 8 లక్షల కుటుంబాలకు అయినా గ్రామీణ ప్రాంతాలవారికి యిచ్చినట్లయితే, ఆయా భూములలో ఉత్పత్తులను చేయడం ద్వారా జాతీయాదాన్ని పెంచుకోవచ్చు అయితే, ప్రస్తుత రాజకీయ ఆర్థిక పరిణామాల ద్వారా నిరుద్యోగ సమస్య పెరుగుతోంది జాతీయాదాయం పెరుగాలటే సామాన్య మానవుడి ద్వారానే సాధ్యమౌతుంది కనుక సామన్యుడి ఆర్థిక పరిస్థితి మెరుగుదల కోసం అవసరమైన ఈ భూముల విషయాన్ని గూర్చి ఆర్థిక మంత్రిగారు ఏ విధంగా విస్మరించారో మరి బహుశా యిది ఉద్దేశ్య పూర్వకంగా జరిగి వుండక పోవచ్చు అయినా ఈ విషయమై మంత్రిగారు తమ స్పష్టమైన అభిప్రాయాలను తెలుపవలసిందిగా తమద్వారా మనవి చేస్తున్నాను ఈ నూతన ఆర్థిక విధానంవల్ల వచ్చే అనర్థకాలు చాలా ఉన్నాయి కేంద్ర ప్రభుత్వం అనుసరించేటటువంటి నూతన ఆర్థిక విధానంవల్ల ప్రైవేటీకరణవల్లనే ఇవాళ దేశంలో విపరీతంగా ధరలు పెరిగాయి నిరుద్యోగం పెరిగింది అందుకని ఊడ్చుకొట్టుకొని పోతుంది ఇటు అరేబియా సముద్రంలో అటు బంగాళా ఖాతంలో తీసుకెళ్ళి కలిపారు వాళ్ళని, కాబట్టి ఆ విధానాలే మేము అనుసరిస్తాము అంటే మేము చేయగల్గింది మాత్రం ఏమీ లేదు, మీరు ఆలోచించుకోమని చెప్పి నేను సవినయంగా మనవిచేస్తున్నాను శ్రీ బాపిరాజుగారు ఇక్కడ ఉన్నారు ఆయన మా మాటలు కొంచెము వినివుంటూ బాగుండేది ఇప్పుడు వాళ్ళకు మార్చ గలిగే పరిస్థితి అయిపోయింది అందుకని మీలాంటి పెద్ద వాళ్ళు ఉన్నా పట్టించుకోరు ఇప్పుడు పట్టించుకొన్న ఉపయోగంలేదు, వాళ్ళ ఏ పాపాలు చేశారో, అవి మీరు చేయవద్దని మనవి చేస్తున్నాను

విద్యుచ్ఛక్తి గురించి 20 వేల మెగావాట్లు మనకు అవసరం అని, మంత్రిగారు చెప్పారు అందుకోసం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు మనకు అవసరం వుంటుంది, కనుక మనం ఆ స్థాయిలో చేయలేము అని చెప్పారు ఇవాళ విద్యుత్ ఎట్లా వస్తుంది? అని అంటే వాళ్ళ లెక్కల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నియమించినటువంటి కమిటీ గాని ఏదైనా గాని 14వ బోర్డు అంచనా ప్రకారం 1992-93లో 4,543 కోట్ల రూపాయలు బోర్డు అంచనా, ప్రకారం 3,692 కోట్ల రూపాయలు సెంట్రల్ విద్యుత్ అథారటీ 3,692

మెగావాట్లు స్థాపనశక్తి, 6,898 మెగావాట్లు అంటే 56 శాతం అని చెప్పారు మనకు దాదాపు 14, 15 వేల మెగావాట్లు విద్యుత్ అవసరం ఉంది అందుకోసం డబ్బుకు సంబంధించి నంతవరకు మీరు 2002 సం॥ నాటికి మనకు అవసరమైన విద్యుత్ సమకూర్చుకోలేనట్లైతే నష్టపడతాము అని మనం చేయలేమనీ ప్రైవేటు వాళ్లకు అప్పచెబుతామని మీరు అంటున్నారు మీ అంచనా ప్రకారం ఇప్పుడు ఉన్న స్థాపక శక్తి అనగా విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ గానీ కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ గాని ఇప్పుడు ఉన్న అంచనా ప్రకారంగా 5వేల మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి మనకు వస్తుందని చెబుతున్నారు మీ అంచనా ప్రకారం 10 వేల మెగావాట్లు విద్యుత్ అవసరంవుంది దీని కోసం 20 వేల కోట్లు రూపాయల అవసరం అని మీరు అంటున్నారు మన విద్యుత్ నిపుణులు, వీరు అందరి అంచనా ప్రకారంగా అతి తక్కువ 10 వేల కోట్లు రూపాయలు అవసరం అవుతాయని చెబుతున్నారు అది నిజమా కాదా అనేది పరిశీలించండి ఆధార పూర్వకంగా చెబుతున్నాను పోతే ఇవాళ మనం వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్ 6 4 పైసలు ఇళ్లకు 25 పైసలు ఇస్తున్నాము, దానితోబాటు పరిశ్రమలకు 50 శాతం ఇస్తున్నాము అని నేను మనవిచేస్తున్నాను హైడల్ విద్యుత్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు 11 పైసలు థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి ఈ మొత్తం కలిపితే వెరసి 1 2 పైసలు మనం విద్యుత్ ఉత్పత్తికి ఆ రకంగా మనం ఇవ్వగల్గుతున్నాము మీరు ప్రైవేటు వాళ్లకు ఇస్తే జరిగేది ఏమిటంటే మార్కెట్ అంచనా ప్రకారం పరిశ్రమలకు 7 రూపాయలకు ఇవ్వాలి వ్యవసాయానికి ఒక రూపాయికి ఇవ్వాలి గృహ అవసరాలకు 3 రూపాయలకు ఇవ్వాలి, షాపులకు 6 రూపాయలకు ఇవ్వాలి కాబట్టి భారం ప్రజల మీద పడుతుంది మీరు అవసరమైన డబ్బు రాబట్టడం కోసం విదేశాలకు ఇస్తామంటున్నారే మీరు అన్నారు 2 4 పైసలకు ఇవ్వవచ్చు అని మీరు ఎం ఒ యులను ఆహ్వానించారు మేము ఏ గ్యారంటీ ఇవ్వలేదు అంటున్నారు ఏ లాభంలేందే శెట్టి వరదలో పోతాడండి ఏమీ గ్యారంటీ లేకుండా ఎందుకొచ్చి పెడతారండి ఏరకమైన దానిని ఆశించకుండా పెడతాడండి దాని విషయం మీరు ఆలోచించండి అందుకని అవసరమైన డబ్బు సమకూర్చడం అంటే మన విద్యుత్ బోర్డుకు మీరు అవకాశం ఇస్తే అవసరమైన డబ్బు సమాకూర్చడం కోసం వాళ్లు ప్రయత్నం చేసే అవకాశం ఉంది దానిలో ఇప్పుడు మీరు ఇచ్చినటువంటి ఇంటరెస్టు ఇంకొక శాతం అదనంగా ఉంటే వాళ్లు ఆ రకంగా ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల ద్వారా సమకూర్చడం బాండ్సు ద్వారా వసూలు చేయడం ద్వారా సమకూర్చుకోగల్గుతుంది దానిని వాళ్లకు వదిలి పెట్టండి ఈ రకంగా విద్యుత్ బోర్డు సమకూర్చుకో గల్గుతుంది ఇవాళ మనకు ఉన్నటువంటి వనరులు ప్రైవేటు వాళ్లకు ఇస్తే ఇది జరిగితే ఈ రకమైన భారం సామాన్య ప్రజల మీద పడుతుంది వాళ్ల మీద పడుతుందని చెప్పడం మాత్రం ఏరకంగా కూడ సరికాదు విద్యుత్ బోర్డుకు బాధ్యతను వాళ్ల అవసరాలకు అప్పచెప్పితే వాళ్లకు అవసరమైనటువంటి దానిని సమాకూర్చుకోగలుగుతారు 20 శాతం వాళ్లు సమాకూర్చుకొంటే మిగతాది ఫైనాన్స్ కంపెనీలు ఇస్తాయి ఇలాంటి కీలకమైనటువంటి విద్యుత్‌ను మీరు ప్రైవేటు వాళ్లకు ఇస్తే నేను చెప్పినటువంటి రేట్లు సామాన్య ప్రజల మీద పడుతుంది

ట్రాన్సుపోర్టు విషయంలో కూడా అదే పద్ధతి అనుసరిస్తున్నారు దాని వల్ల వచ్చే నష్టం చాలా ఎక్కువ ఇప్పటికే ప్రజలపైన విపరీతమైన పన్నుల భారం పెరిగింది ఇంకా ఎక్కువ పన్నుల భారం పడే పరిస్థితి ఉందని చెప్పి తమతో మనవిచేస్తున్నాను మీరు ఈ ప్రైవేటీకరణ మోజును తగ్గించుకోమని మీకు మనవిచేస్తున్నాను ట్రాన్సుపోర్టుకి మీరు 1993-94లో 417 కోట్ల రూపాయలు 1994-95లో 164 కోట్ల రూపాయలు, ప్రస్తుత బడ్జెటులో 1995-96లో 255 కోట్ల రూపాయలు మీరు సగానికి సగం తగ్గించికేటాయించారు మీరు బడ్జెటులో చెప్పిన విధంగా వనరులు సమకూర్చడం కోసం ఇతరత్రా కొన్ని మార్గాలు చెప్పాలి పన్నులు ఎగకొట్టే వారి దగ్గర వసూలు చేయండి మీరు పన్నులు గట్టిగా వసూలు చేయండి దానితోబాటు బాండ్లు రాబట్టండి అని చెప్పి మీకు చెప్పాము దుబారాను తగ్గించండని చెప్పాము దుబారాకు సంబంధించినంత వరకు ప్రభుత్వం అనేక రకాలైన వ్యయం పెరుగుతూఉంది చెప్పాము దుబారాకు సంబంధించినంత వరకు ప్రభుత్వం అనేక రకాలైన వ్యయం పెరుగుతూ ఉంది గవర్నరుగారి స్పీచ్‌లో నేను మాట్లాడేటప్పుడు చెప్పాను 100 కార్పొరేషన్లు ఉన్నాయి దాదాపు రాజకీయ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రయత్నం చేయడం బాగుండదు ఇప్పుడు ఉన్నటువంటి అధికారులు చాలు ఈ రకంగా కొంత ఆదా చేయండి ప్రభుత్వం ఇటువంటి దుబారాను కూడా తగ్గించే ప్రయత్నం చేయమని మీద్వారా నేను సవినయంగా మనవిచేస్తున్నాను ఎనర్జీకి సంబంధించినంతవరకు 1993-94లో 49 5 కోట్ల రూపాయలు, 1994-95లో 20 కోట్ల రూపాయలు కేటాయించారు వ్యవసాయానికి సంబంధించినంతవరకు 1993-94లో 17 5 కోట్ల రూపాయలు, 1994-95లో 4 5 కోట్ల రూపాయలు కేటాయించారు ఆ రకమైన పద్ధతులు ఉపయోగ పడవని చెప్పి నేను మనవిచేస్తున్నాను

మంచి నీటి సమస్య ఎంతో అధ్వాన్నంగా ఉంది అండి పోయిన 9వ శాసనసభ ఆఖరి సమావేశంలో మంచి నీటి సమస్య గురించి అడిగితే 22 వేల గ్రామాలు ప్రాబ్లమ్ విలేజీస్ ఉన్నాయని ఆనాడు ఉన్నటువంటి పంచాయతీరాజ్ శాఖా మంత్రి చెప్పారు మొత్తం స్కీమ్ పూర్తి కావాలంటే 845 కోట్ల రూపాయలు కావాలి అన్నారు ఇవాళ అనేక గ్రామాల్లో గత మూడు సంవత్సరాలుగా వర్షాభావం వల్ల చాలా ఇబ్బందులు పడ్డారు రైతాంగం గ్రామీణ ప్రజలలో ముఖ్యంగా గత ప్రభుత్వం 14 జిల్లాలను కరువుకాటకాలకు గురైన జిల్లాలుగా పేర్కొన్నది అటు రాయలసీమ జిల్లాల్లో కానీయండి, డెల్టా జిల్లాలో కానీయండి తెలంగాణా జిల్లాలో కానీయండి ఇవాళ మంచినీరో రామచంద్రా అనే అడిగే పరిస్థితి ఉంది మంచి నీరు కేటాయింపులో మీరు మొన్న ఇచ్చింది 10 కోట్ల రూపాయలని చెప్పారు అది ఏమూలకు సరిపోతుంది 1994-95లో 169 కోట్ల రూపాయలు, 1995-96లో మీరు 106 కోట్ల రూపాయలు కేటాయించారు అది ఏరకంగా సరిపోతుంది ఇప్పటికే అనేక గ్రామాల్లో అసంపూర్ణంగా ఉన్నటువంటి అనేక మంచినీటి పథకాలు ఉన్నాయి భారత ప్రభుత్వం వారు డబ్బు ఇస్తారని చెప్పి గబా, గబా ప్రారంభించేసి భారత ప్రభుత్వం వారు డబ్బు ఇవ్వకపోతే ఆగిపోయినవి అనేకం ఉన్నాయి ఇవాళ అనేక గ్రామాల్లో మంచినీరు బోర్లు లేవు గ్రామాల్లో మంచి నీళ్ల బోర్స్ పరిస్థితి ఎట్లా

వుందంటే, అధ్వాన్నమైన పరిస్థితిలోవుంది చెడిపోయిన బోర్స్‌ను బాగు చేయాలంటే దిక్కుదివానా లేదు 50 బోర్లకు ఒక మెకానిక్ వుండలసిన చోట 200 బోర్లకు కూడా ఒక మెకానిక్ లేని పరిస్థితి వుంది ఈ సమస్యను పరిష్కారము చేయటానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు అసంపూర్తిగా వదలిపెట్టిన వాటిని వెంటనే పూర్తి చేయాలని, అవసరమున్నచోట వెంటనే బోర్ వేయటానికి అవకాశం కల్పించాలని మనవి చేస్తున్నాను గత ప్రభుత్వం బోర్స్ విషయంలో పోతూ పోతూ, పెద్ద ఆర్డర్ వేసి పోయింది ఎక్కడయినా బోర్స్ వేయమని అంటే, సంబంధిత ఎం ఎల్ ఎ లను ప్రతిపాదనలు అడిగారు ఆ ప్రతిపాదనలను ఎం ఎల్ ఎ ల దగ్గర నుండి కలెక్టర్లు తీసుకొన్నారు కలెక్టర్లు ఎం ఆర్ ఓ లను, ఎం ఆర్ ఒ లు ఆర్ ఐ లను అడిగే విధంగా పద్ధతులు పెట్టి, ఇంతవరకు బోర్స్ వేయకుండా చాలా అన్యాయంగా వుంది, ఎం ఎల్ ఏ కు ఫలాన చోట బోర్ వేయమని చెప్పే అధికారము లేదా? ఎం ఎల్ ఎ లకు అధికారం ఇస్తారా లేదా అనేది ప్రశ్న కాదు

మంచినీటికి కేటాయించిన నిధులు ఏ మాత్రం సరిపోవు అట్లాగే యింకో విషయాన్ని పరిశీలన చేయండి మీ కేటాయింపులు ఇరిగేషన్‌కు తప్ప మరి దేనికి సరిగ్గా లేవు ఇరిగేషన్‌లో కూడా మీ కేటాయింపులు ఉన్నంతవరకు, తెలుగు గంగకు కాని, అదేవిధంగా ఎస్ ఎల్ బి సి కి గాని, శ్రీరాంసాగర్ మొదటి దశకుగాని, జూరాల ప్రాజెక్టుకు గాని, ఉన్నంతలో కేటాయింపులు బాగా చేశారు అందులో నాకేమీ అభ్యంతరం లేదు గత ప్రభుత్వ కాలంలో మేరు (టి డి పి) ఇక్కడున్నప్పుడు, అందరం అందోళన చేయడం జరిగింది శ్రీరాంసాగర్ రెండవ దశకు ఆమోదము లభించింది అది కేవలం 42 కి మీ కాలువ త్రవ్వితే 3 లక్షల ఎకరాలకు సేద్యపు నీరు లభిస్తుంది నల్గొండ జిల్లాలో సూర్యాపేట, వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట, ఖమ్మం జిల్లాలో పిండిపోలు మండలం, ఈ ప్రాంతాలకు నీరు వస్తుంది దీనికి కేవలం కోటి రూపాయలు ఇచ్చారు ఇది సిబ్బంది జీతాలకే సరిపోదు ఇలాంటి కీలకమైన వాటిపై అశ్రద్ధ చేయవద్దని కోరుతున్నాను మీరు ప్రకటిత విధానాలను ప్రక్కకు తోసివేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారు ప్రయివేటీకరణ గురించి విషయాన్ని బుర్రలోకి రానీయవద్దని మనవిచేస్తున్నాను వనరులను సమకూర్చుకోండి ప్రయివేటీకరణపై మోజుపడి మీరు ఈ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించవద్దు పరిశ్రమల విషయంలో ఒక్క మాట కూడా చెప్పలేదు ఇప్పటికి 30 వేల పరిశ్రమలు మూలపడ్డాయని అనేక సందర్భాలలో మీరు ఇక్కడున్నప్పుడు అందోళన కూడా చేశాము వరంగల్ జిల్లాలో అజంజాహి మిల్ గురించి ఒక మాట కూడా చెప్పలేదు అట్లాగే అనేక మిల్లుల గురించి ఏమి చెప్పలేదు మూతపడిన మిల్లుల విషయంలో ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

అన్నిటికంటే కీలకమైనది భూసంస్కరణలు భూములను పేద వారికి పంపిణీ చేయటానికి ప్రయత్నం చేయాలి

ఖాళీ పోస్టులకు సంబంధించి దాదాపు 70 వేల ఖాళీలున్నాయి దాన్ని గురించి ఒక మాటా చెప్పలేదు, 22 వేల మందికి పరీక్షలు పెట్టి, వాళ్లకు ఎపాయింట్‌మెంట్ ఆర్డర్సు

ఇవ్వలేదు మూతపడిన పారశాలలను తెరిపించే ప్రయత్నము చేయవలెనని కోరుతున్నాను మీరు చెప్పినట్లుగా మా బడ్జెటులోని మీ మాటలకు, ఆచరణకు పొంతనలేదు మాటలు బాగా చెప్పడం, ఆచరణలో మాత్రం పూజ్యం చేసే విధంగా వుండే పరిస్థితి మంచిది కాదు నేను చెప్పిన విషయాన్ని సహృదయంతో ఆలోచన చేయవలెనని కోరుతూ, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

మ 12 30 శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు — అధ్యక్షా, ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ చంద్రబాబు నాయుడుగారు ప్రవేశపెట్టిన బడ్జెటు మీద చాలా మంది పెద్దలు చాలా విషయాలు చెప్పడం జరిగింది విశ్లేషణ బాగా జరిగింది ఈ బడ్జెటు చాలా నిస్సారంగా వుంది ప్రజల ప్రయోజనాలకు ఏవిధంగానూ ఉపయోగపడని బడ్జెటు ఇందులో రాష్ట్ర స్వావలంబనకు అన్ని రంగాలలో వున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా ఏమి చేయబోతున్నారో ఒక మాట గురించి కూడా చెప్పలేదు ఈనాడు బడ్జెటుపై కేవలం రాష్ట్ర ప్రభుత్వం ఆధారపడివుంది సత్యసాయి బాబాగారు యిచ్చిన డబ్బుగాని, ఏసంస్థ నుండి అయినా వచ్చిన అప్పులుగానీ కేంద్రము నుండి వచ్చిన అప్పులు గానీ, ప్రపంచ బ్యాంక్ నుండి వచ్చిన అప్పులు గానీ, వేటితో మేము "ఇవి చూపెడుతున్నాము ఇవి చేస్తున్నాము", అని ఇందులో ఏమి లేదు అధిక ధరల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అనేక బాధలు పడుతున్నారు విద్యుత్ కోత, మంచినీటికి కటకటా — పల్లెల్లో నీరు లేదు — నిరుద్యోగుల గురించి ఒక క్షణము కూడా ఆలోచన చేయలేదు, రాష్ట్రములో శాంతి భద్రతల పరిరక్షణ గురించి మీరు మరిచి పోయారు ఎందుకంటే శాంతి భద్రతలు చూసేదీ మేమే కదా కాబట్టి దాన్ని గురించి మాట్లాడవలసిన అవసరం లేదని ప్రభుత్వము బావించి వున్నట్లు చాలా స్పష్టంగా కనిపిస్తున్నది ఈ రాష్ట్రములో 7 సంవత్సరాల లోపు వున్న పిల్లలు 1,09,64,388 మంది ఉండగా చంద్రబాబునాయుడుగారి హృదయం ఎంత కఠోరమైనదిగా వుందో చూడండి వారిని గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు ఈ రాష్ట్రములో 88,91,167 మంది వ్యవసాయదారులుంటే, వారిని గురించి ఒక మాట కూడా ఇందులో చెప్పలేదు అంతేకాకుండా, రాష్ట్రములో వ్యవసాయ కూలీలు 1,16,25,159 మంది వుంటే వారి ఉపాధి గురించి ఏమి తెలపలేదు వారి శ్రమను ఏ విధంగా తెలుగుదేశం ప్రభుత్వము ఉపయోగించుకోంటున్నదో, వారి శ్రమనుపెట్టి, ఎన్ని నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేపట్టటానికి అవకాశముంది వాటిని గురించి ఆలోచన చేయలేదు అంతేకాకుండా, గత కాంగ్రెస్ ప్రభుత్వం కుంచించుకు పోయినటువంటి ప్రణాళికా పెట్టుబడి పెట్టినారు ఎంత పిండి ఉంటే అంతే రొట్టె చేసుకోవాలి అనుకున్నారు పాపం కాని తెలుగుదేశం ప్రభుత్వం పిండి లేకుండా పెద్ద పెద్ద రొట్టెలు చేయడానికి ప్లాన్ వేస్తున్నారు ఇది నూత ఆర్థిక వ్యవస్థ రాబోయేటటువంటి నూతన ఆర్థిక వ్యవస్థ పిండె లేకుండా మేము పెద్ద పెద్ద రొట్టెలు చేస్తామని మరి సభ్యులు అనుకుంటున్నారు కేంద్రములో మన్‌మోహన్‌సింగ్ ఆర్థిక విధానం ఇదీ ఒకటేనా అని నాకు ఇది ఏమీ అర్థం కావడం లేదు బహుశా నేను అనుకుంటాను వీరు ఒక తమదైన ఆర్థిక విధానం రూపొందించబోతున్నారు అది నిగూఢంగా నిక్షిప్తంగా ఉంచుకున్నారు ఆర్థిక మంత్రిగారు విధానం గురించి చెప్పలేదు మీరు చూడండి వేచి ఉండండి ఆ ఆర్థిక విధానం గురించి అని బడ్జెట్ చివరలో చెప్పడం

జరిగింది ఇది ఒక మహా యజ్ఞం అన్నారు అది ఏమి యజ్ఞమో నాకు అర్థం కాలేదు అంతేకాదు, ఎన్ టి రామారావుగారిని అపర భగీరథుడుగా అభివర్ణించడం జరిగింది అయ్యా, మీరు వచ్చిన తరువాత ఒక్క ప్రాజెక్టు కాని, ఒక్క బోర్ బావి కాని లేదు, గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చెంగారెడ్డిగారు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు శాసనసభలో ప్రాజెక్టులు మంజూరు అయి వాటికి కేటాయింపులు చేసినామని చెప్పినటువంటి ప్రాజెక్టులను అన్నిటిని ఒక్క ఉత్తరువు ద్వారా ఆపుచేసి ఈనాడు అపర భగీరథుడని అభివర్ణించుకుంటున్నారు అసలు నిజమైన భగీరథుడు వచ్చినా ఇక్కడ నీళ్ళులేవు మినరల్ వాటర్ కానుక్కోవలసిందే లేకపోతే హాస్పిటల్స్‌లో గ్లూకోజు ఎక్కించుకోవలసిన పరిస్థితి ఈనాడు రాష్ట్రములో ఉంటే మీరు అపర భగీరథులని అభివర్ణించుకుంటున్నారు

బడ్జెట్‌లో నాన్‌ప్లాన్‌లో 10,459 కోట్ల 75 లక్షల రూపాయలు బాగానే ఉంది, దీని వివరణ ఇస్తాను మరి ప్రస్తుత సంవత్సరపు సవరించిన ప్రణాళికా పెట్టుబడి 2170 కోట్ల రూపాయలు ఉంటే 1995–96లో ఈ ప్రణాళికా పెట్టుబడిని 3159 కోట్ల రూపాయలకు తీసుకుపోయారు, ఖచ్చితంగా నేను వారిని అభినందిస్తున్నాను ఇది మీరు మరచిపోతున్నారు ప్రణాళికా సంఘం మీద వేసినటువంటి ఉరితాడు అని మీరు మరచిపోతున్నారు ఈ విధంగా 45 6 శాతం ఎక్కువ ఉంది, ఇది వాస్తవం దీనికి ప్రధాన మార్గాలను మీరు సూచించారు రెండు మూడు అంశాలకన్నా ఎక్కువ సూచించలేదు అమ్మకం పన్ను రు 2500 కోట్ల నుంచి 3600 లకు వచ్చే ఏడాదికి చేరుకుంటుందని చెప్పడం జరిగింది అదనపు వనరులను ప్రధానంగా ఈ పన్నుల పాలనను ఆధునికం చేయడం ద్వారా హేతుబద్ధమైన రీతిలో రేట్లు నిర్ణయించడం ద్వారా ఇది పూర్తి చేస్తామన్నారు వనరులను సమీకరిస్తాము అన్నారు ఏ విధంగా ఎప్పుడు సేకరిస్తారో ఒక్క మాట కూడా ఇందులో చెప్పలేదు మరి మొన్న పెంచినటువంటి మోటారు వాహనాల పన్ను కానివ్వండి రు 25 కోట్లు ఇదివరకు పెంచినటువంటి దానిలో వచ్చినది చూపెట్టారు మరి స్టాంప్ డ్యూటీ కానివ్వండి మోటారు వాహనాల పెంపు వేటి వల్ల మొత్తం రు 211 కోట్లు వస్తాయి అన్నారు డెఫిసిట్ రు 925 37 కోట్లు అని చెప్పారు అయినా మిగులు బడ్జెటు రు 62 కోట్లు ఉంటుందని చెప్పడం జరిగింది మిగులు బడ్జెటు ఏ విధంగా వచ్చిందో మాత్రం అర్థం కాదు ఒక కోటి కాదు, వెయ్యి కోట్ల రూపాయల బాకీలు ఈనాడు ఇరిగేషన్‌కి చెల్లించవలసి ఉంది తెలుగుగంగ, శ్రీరామసాగర్ ప్రాజెక్టు, లాంటి పెద్ద పెద్ద ప్రాజక్టులకు, మారుమూల ప్రాంతాలయినా మండలాలలో కూడా ఐదారు సంవత్సరాల నుంచి పేరుకుపోయిన బాకీలు ఉండగా మంత్రిగారు సర్‌ప్లస్ బడ్జెట్ అని చెప్పడం జరిగింది ఇందులో మన ప్లాన్ అవుట్‌లే రు 3159 కోట్లు ఉంటే మన రాష్ట్రానికి పదవ ఫైనాన్స్ కమిషన్ ద్వారా ఇచ్చేటటువంటి డబ్బు రు 831 81 కోట్లు అని చెప్పడం జరిగింది ఈ మొత్తం కలిపితే రు 3991 మన ప్రణాళిక పెట్టుబడి ఉంది ఈ పెట్టుబడి సామాన్యము కాదు దీని వల్ల నా జేబులు డబ్బులతో నిండిపోయాయి, ఇరిగేషన్ ప్రాజక్టులు పొంగి పొరలి పోతున్నాయి, విద్యుత్తు ఉత్పత్తి అవుతోంది, ట్రాన్స్‌మిషన్ లైన్స్ వెళ్ళిపోతున్నాయి, ఆంధ్రప్రదేశ్ అంతా జిలుగులతో ఉంటుంది ఇది నేను భరించలేకపోతున్నాను, ప్రతిపక్ష నాయకులు వచ్చి కొంచెము ప్రణాళిక చెప్పండి, దీనికి ఏ విధంగా కేటాయింపులు చేయాలో చెప్పండి దీనిని ఏ విధంగా ఖర్చు చేయాలో చెప్పండని మంత్రిగారు చెప్పడం జరిగింది బడ్జెట్ బ్రీఫ్‌లో మొదటి పేజీలోనే నగ్నంగా నూలు పోగు లేకుండా చాలా స్పష్టంగా ఉంచడం జరిగింది అది

చూస్తే అసలు, మిగులు ఏదీ లేదన్న సంగతి స్పష్టం అయినప్పటికి మంత్రిగారు మేమంతా ఫ్రాంక్‌గా, ఫ్రీగా ఉంటాము, మీ ముందు పెడుతున్నాము అన్నారు ఈ మధ్య ప్రతిపక్షనాయకులతో, అధికారులతో బడ్జెటు గురించి ప్రైవేటైజేషన్ గురించి సమావేశం పెట్టినప్పుడు కూడా అధికారులు స్పష్టంగా పరిస్థితిని ఉంచడం జరిగింది, ఇప్పుడు మంత్రిగారు కూడా స్పష్టముగా మీ ముందు ఉంచాము నిర్ణయం వేసుకోండి, రాష్ట్రాన్ని అంతా మీ ముందు పెట్టినాము మీరు కేటాయింపులు చేయండి, మీరు అభివృద్ధి చేయండనే విధముగా ఈ ప్రతిపక్షనాయకు వారు బడ్జెట్ ప్రసంగంలోనే చెప్పడం చాలా విచిత్రంగా రాష్ట్ర ప్రజలను తప్పుతోవ పట్టించడం కోసం ప్రతిపక్షాలను పావుల్లాగ వాడుకుంటున్నారని మీ ద్వారా నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను రెండు రూపాయల కిలో బియ్యం వల్ల రు 1250 కోట్లు నష్టం అవుతుంది అదే విధంగా ప్రొహిబిషన్ వల్ల రు 1269 కోట్లు నష్టం అవుతుంది దీనిని ఏవిధంగా పూడ్చుకుంటారో ఒక్క మాట చెప్పలేదు మంత్రిగారు ఇంత నష్టం వచ్చినా ఈనాడు చంద్రబాబునాయుడుగారు, ముఖ్యమంత్రిగారు, వారి సతీమణిగారు, మంత్రులు, ఎమ్ ఆర్ ఓలు ఎమ్ డి ఓ లు, కలెక్టర్లు ఎవరు చెప్పినా రెండు రూపాయల బియ్యం ఇస్తున్నాము ప్రజలు తింటున్నారు, తింటున్నారు అంటున్నారు ఏ మాట మాట్లాడినా రెండు రూపాయలు కిలో బియ్యం తింటున్నారు అంటే నాకు ఒక అనుమానం వస్తోంది అది ఏమిటంటే భవిష్యత్తులో ఈ రెండు రూపాయల కిలో బియ్యం తినే వారికి అది అరుగుతుందా లేదా అని నాకు అనుమానం అయిపోయింది, ఇచ్చినట్లు ఇచ్చి 10 సార్లు చెప్పడం వింటుంటే ఇవన్నీ చెప్పినప్పటికి కూడా మంత్రిగారు అంటున్నారు – మీరు నిర్ణయం చేయండి నాకు బాధ్యత లేదంటున్నారు ఇటువంటి పరిస్థితిలో ఒక గ్రామములో కరువుకాటకలు ఉంటే ప్రజలకు పనిపాటలు ఏమీ లేకుండా ఉంటే వారు కొంత డబ్బు పోగుచేసుకొని హరికథా కాలక్షేపం చేస్తే బాగుంటుందని అ ప్రక్క ఊరిలో హరికథలు చెప్పే ఆచారిగారి దగ్గరకు వెళ్లి ఆయనతో మాట్లాడుకొని మీకు ఇన్ని వేలు ఇస్తాము మీరు మూడు రోజులు హరికథ చెప్పాలి అన్నారు మొదటి రోజు హరికథ చెప్పడానికి ఆచారిగారు వచ్చి మీకు సీతారామకళ్యాణం హరికథ చెపుతాను మీకు సీతారామకళ్యాణం గురించి తెలుసా అని అక్కడి ప్రజలను అడిగారు సీతారాముల కళ్యాణం మాకు ఎందుకు తెలియదని ప్రజలు అంటే మీకు తెలిస్తే ఇంక నేను ఎందుకు చెప్పడం అని ఆయన వెళ్లిపోయాడు రెండవ రోజు ఆయన వచ్చి శ్రీరాముని అరణ్యవాసం గురించి చెపుతాను అన్నాడు మళ్లీ తమకు తెలుసునంటే చెప్పడని అంతా కూడబలుక్కొని ఆయన అడగగానే మాకు తెలియదండి అన్నారు తెలియకపోతే మీకు చెప్పినా అర్థంకాదని చెప్పి వాపసు వెళ్లిపోయాడు మూడవ రోజున వచ్చి ఆయన బడ్జెటు గురించి చెపుతాను అన్నాడు మళ్లీ ఏమి చెపుతాడో, డబ్బులు కూడా కాజేసాడు, అందుకని ఎలాగైనా బడ్జెటు గురించి చెప్పించుకోవాలి అనుకున్నారు మీకు అందరికి బడ్జెటు గురించి తెలుసా అని ఆయన అడిగితే సగం మంది తెలుసునని మిగతా సగం మంది తమకు తెలియదని చెప్పారు సగం మందికి తెలుసు కాబట్టి తెలిసిన వాళ్లు మిగతా సగం మందికి చెప్పండని ఆయన మళ్లీ వెళ్లిపోయాడు ఈ విధంగా ఆర్థిక మంత్రి చంద్రబాబునాయుడుగారు ఇందులో ఏమీ లేకపోయినా ఈ కేటాయింపులు మీరు చేసుకోండి, రాష్ట్రాభివృద్ధి మీరు చేసుకోండి, ఇది తెరిచిన పుస్తకం అనే పద్ధతిలో చెప్పడం జరిగింది

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు – హరికథ చాలా బాగా చెప్పారు, అందరినీ రంజింప జేశారు కాని బడ్జెట్ గురించి మంచి సజెషన్స్ ఇవ్వండి నేను ఫ్రం ది బిగినింగ్ చెపుతున్నాను మా ప్రభుత్వం న్యూ ఎక్స్‌పరిమెంట్స్ చేస్తున్నది, మా దగ్గర దాపరికాలు లేవు అధ్యక్షా మీద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను విద్యాసాగరరావుగారు ఇంటి దగ్గర వున్నా వదలిపెట్టే పరిస్థితి ఉండదు వారిని నెలకు ఒకసారి పిలుచుకువచ్చి, ఏమి చేయాలో వారితో చెప్పించుకోని ఇంప్లిమెంట్ చేస్తామని తెలియజేస్తున్నాను అన్నీ కూడా ఇంప్లిమెంట్ చేస్తామని తెలియజేస్తున్నాను

మ 12 40

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

మిగిలిన పార్టీలవారికి కాంగ్రెస్‌వారు హరికథ చెప్పవచ్చు, కాని మేము మాత్రం ఇంప్లిమెంట్ చేయాలనుకొంటే ఇంప్లిమెంట్ చేసి చూపిస్తాం

శ్రీ సిహెచ్ విద్యాసాగర్‌రావు – అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పింది కూడా వాస్తవం మనకు వున్న ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో ఏ ప్రభుత్వం వచ్చినప్పటికీ కొన్ని పొరపాట్లు జరుగుతున్నాయి ఆర్థిక సంక్షోభంలో మనం మునిగిపోయాం కమ్యూనిస్టు సోదరులు చెప్పినట్లు కేపిటలిస్టు ఎకానమీ అని, కమ్యూనిజం అని, మిక్స్‌డ్ ఎకానమీ అని ఇంకా ఈ వాసనలనే మనం సువాసనలుగా పీలుస్తున్నాం తప్ప అదేమిటో అర్థం కాని పరిస్థితి ఉంది ఏమైనప్పటికి మన నాన్-ప్లాన్ ఎక్స్‌పెండించర్ అనేది అదుపు లేకుండా పోతోంది ఈ నాన్-ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను మనం ఎంతవరకు కంట్రోల్ చేసుకోలేమో అంతవరకు ఈ అప్పులు ఊబిలో కూరుకపోక తప్పదు నేను మూడు, నాలుగు పాయింట్స్ మాత్రమే చెపుతాను మనం ఆడిట్ రిపోర్ట్సును పరిశీలించడం లేదు ఆడిట్ రిపోర్ట్సుపైన చర్యలు తీసుకోవడం లేదు అధ్యక్షా, వివిధ సంస్థలకు ప్రభుత్వం ఇచ్చిన డబ్బులకు రసీదులుగానీ, ఏదీగాని మెయిన్‌టెయిన్ చేయడంలేదు దేనికి ఎంత ఖర్చు అయిందో వారు చెప్పడంలేదు ప్రభుత్వం చూసే పద్ధతి లేదు మనం ఎలోకేషన్స్ చేసుకొంటున్నామేగాని ఏమేరకు ఎక్స్‌పెండిచర్ చేస్తున్నారో, చేయకపోతే ఏమి చర్యలు తీసుకొంటున్నారో అనేది లేనే లేదు ఈ ఆడిట్ రిపోర్ట్సు తొందరగా రావడంలేదు 1992-93లో ఆడిట్ రిపోర్టులో నాన్-ప్లాన్ ఎక్స్‌పెండిచర్ మీరు చూసే వుంటారు 1988-89 లో టోటల్ రెవెన్యూ ఎక్స్‌పెండచర్‌లో నాన్-ప్లాన్ ఎక్స్‌పెండిచర్ 79 39 పర్సెంట్ 1991-92లో ది 83 29 పర్సెంట్ అయిపోయింది వివిధ డిపార్ట్‌మెంట్స్‌లో పోలీసు డిపార్ట్‌మెంట్‌గాని పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌గాని అర్బన్ డెవలప్‌మెంట్‌గాని ట్రాన్స్‌పోర్ట్‌గానీ ఇందులో నాన్-ప్లాన్ ఎక్స్‌పెండిచర్ రెవెన్యూ రిసీట్స్ చూస్తే చాలా భయంకరంగా ఖర్చు జరిగిపోతోంది ఉదాహరణకు 104 85 పర్సెంట్‌నుంచి 435 38 పర్సెంట్ వరకు నాన్-ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెరిగిపోతోంది నాన్-ప్లాన్ పెక్స్‌పెండిచర్‌ను అదుపులో పెట్టడానికి ఏమి చేయబోతున్నారో బడ్జెట్‌లో ఎక్కడా చెప్పలేదు ఆడిట్ రిపోర్ట్‌లో వున్న ఫిగర్స్ కూడా బడ్జెట్‌లో చూపించడంల లేదు అంతేకాకుండా గ్రోత్ ఇన్ పబ్లిక్ డెట్ – మనకు వున్నటువంటి ఈ అప్పులు ఏవిధంగా పెరిగిపోతున్నాయో మనం

స్పష్టంగా ఆలోచించుకోవాలి మీరు వీర్ధిలేస్‌నుంచి, ప్రావిడెంట్ ఫండ్ నుంచి అప్పు తీసుకొంటామన్నారు, పేపర్లో ఏది వుంటే అది తీసుకోనడానికి సిద్ధంగా ఉన్నారు మంత్రిగారు ఎక్కడికి పోయినా, ఏ సమావేశంలో పాల్గొన్న అప్పులు తీసుకోనడానికి మేము సిద్ధంగా ఉన్నామని చెప్పడం జరుగుతోంది, "అప్పులు స్వీకరించబడును" అనే బోర్డులు ఎక్కడ పడితే అక్కడ పెడుతున్నారు సరే, మీరు అప్పులు తీసుకొంటే కేపిటల్ ఎక్స్‌పెండిచర్ కొరకు-ప్రాజెక్ట్‌ల నిర్మాణానికిగానీ, డామ్స్ నిర్మాణానికిగానీ, బిల్డింగ్స్ కట్టడానికి గానీ అప్పు తీసుకొంటే ఫరవాలేదు, కానీ మనం కేవలం వడ్డీ చెల్లించడానికి ఒక్క నయాపైసా కూడా ఉపయోగించడానికి వీలులేదు కానీ ఈనాడు మనం ఇంట్రెస్ట్ రీపేమెంట్ చేయడానికి మాత్రమే అప్పులు తీసుకోవడం జరుగుతోంది ఈ బడ్జెట్ ఇన్ బ్రీఫ్ లోని మొదటి పేజిలో 3986 46 కోట్లు ఏదైతే టోట్స్పాడ్ రెవిన్యూ ఎకౌంట్స్ రిసీట్స్‌గా చూపించారో, అందులో 3209 44 కోట్లను మాత్రం పెట్టుబడిగా ఉపయోగించారు, మిగిలిన 777 02 కోట్లను వడ్డీ చెల్లించడానికి ఉపయోగిస్తున్నారు ఆ విషయాన్ని మీరు బడ్జెట్ ఇన్ బ్రీఫ్‌లోని 12వ పేజీలో పేర్కొన్నారు 1552 44 కోట్లలో ఇది ఒక భాగం మనం కేంద్రం నుంచి గానీ, ఇతర సంస్థలనుంచి గానీ తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లించేందుకే పోతోంది తప్ప అసెట్స్‌ను క్రియేట్ చేసుకొనడానికి ఉపయోగించుకొనే పరిస్థితి లేదు మన అప్పులు ఏవిధంగా దారుణంగా పెరిగిపోతున్నాయో పేజీ నెంబర్ 24లో ఇచ్చారు 1988-89లో 4630 99 కోట్లు మనం అప్పు ఉన్నాం ఈ సంవత్సరం 11,848 06 కోట్లు అప్పు ఉన్నాం మార్చి 1956 వరకు 14,612 99 కోట్లకు చేరుకొంటామని మంత్రిగారు అందులో చెప్పడం జరిగింది 1995 వరకు చూస్తే దాదాపు 3 వేల కోట్ల రూపాయలు ఎక్కువ అవుతున్నాయి ఇది గతంలో లేదు ఇది చాలా ఆందోళనకరమైన విషయం ఒక సంవత్సరంలోనే మూడు వేల కోట్ల రూపాయలు అప్పులు పెరిగితే 1, 2 సంవత్సరాలలో ఇది 4 వేలు కావచ్చు, 6 వేలు కావచ్చు ఈ ఊబిలోంచి బయటకు వచ్చే పరిస్థితి లేనట్లుగా ఉంది అప్పుల పరిస్థితి ఇలా వుంటే 1995 మార్చి చివరివరకూ పుట్టబోయే ప్రతి బిడ్డమీద పడే అప్పు భారం రూ 1781 20 పైసలు. అంటే పుట్టబోయే ప్రతి బిడ్డ 1781 రూపాయల 20 పైసల అప్పుతో పుడుతుంది అంతేకాదు, 1996 మార్చి వరకు పుట్టబోయే ప్రతి బిడ్డమీద రు 2,197 40 పైసల అప్పు ఉంటుంది రాష్ట్రానికి పట్టిన ఈ చంద్ర గ్రహణానికి భయపడి ఆంధ్రప్రదేశ్‌లో పాపం పసివాళ్ళు అడుగుపెడతారో లేదోనన్న భయం నాకు కలుగుతోంది

ఒక గౌరవ సభ్యుడు – గత ప్రభుత్వం

శ్రీ సిహెచ్ విద్యాసాగర్‌రావు – గత ప్రభుత్వంలో పరిస్థితి ఇలాగే ఉండింది, కాదనడంలేదు ఈ వంద రోజుల్లోనే మీరు అన్యాయం చేశారని నేను అనడం లేదు ఈ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకొని ఏవిధంగా ముందుకు పోతామనే విషయాన్ని ప్రజల ముందు చాలా స్పష్టంగా పెట్టాలి వనరుల సమీకరణకు, కార్యక్రమాల అమలుకు మాతో సహకరించండి అని మంత్రిగారు చెప్పారే తప్ప పరిస్థితిని విశ్లేషణ చేసి ఏవిధంగా దీనిని పూడ్చుకొంటామనే విషయాన్ని [illegible] చెప్పలేదు అధ్యక్షా, 1993 ఆడిట్ రిపోర్టును మీరు చూస్తే దానిలో ఎసెట్స్, లయబిలిటీస్‌కు సంబంధించిన వివరాలు చూడండి 1980లో మన ఆస్థుల విలువ అప్పుల విలువతో పోల్చి చూసుకొంటే అప్పులకంటే మన ఆస్థుల విలువ

బాగానేఉంది 1991-92 వరకు పరిస్థితిబాగానే ఉంది కాని 1992-93లో మారిపోయింది కాని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రప్రథమంగా అంటే 1992-93లో మన ఎసెట్స్‌ను లయబిలిటీస్‌తో పోల్చి చూసుకొంటే మైనస్ 68 కోట్లు ఉంది ఎసెట్స్ కంటే లయబిలిటీస్ ఎక్కువ అయితే పరిస్థితి ఎలా ఉంటుందంటే ప్రాణం పోయిన తరువాత శవం ఏవిధంగా తొందరగా కుళ్ళిపోతుందో అదేవిధంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుళ్ళిపోయే ప్రమాదం ఉంటుంది ఈడేంజర్ సిగ్నల్ గురించి మంత్రిగారు బడ్జెట్‌లో ఎక్కడా చెప్పలేదు అసలు దానిగురించి మంత్రిగారు ఆలోచించారో లేదో నాకు తెలియదు ఇందులో చాలా స్పష్టంగా ఉంది· నాన్-ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఈవిధంగా పెరిగిపోతే ఎసెట్స్ కంటే లయబిలిటీస్ వెయ్యి కోట్లకు పెరిగిపోయే ప్రమాదం ఉందని మనవిచేస్తున్నాను మీరు రాష్ట్ర వ్యాపితంగా ఉన్న ప్రభుత్వ భూములను అమ్మడానికి ఒక అధికారిని నియమించారు అన్ని భూముల్ని అమ్మినా కూడా మీరు ఇంకా అప్పుల్లోనే ఉంటారు అలాంటి భయంకర పరిస్థితి మన రాష్ట్రంలో ఉందని మనవిచేస్తున్నాను తీసుకున్న అప్పులకు వడ్డీ ఏ విధంగా చెల్లిస్తున్నాము అన్నది 92-93 ఆడిట్ రిపోర్టులో వచ్చింది బడ్జెట్ ఇన్ బ్రీఫ్‌లో కూడా స్పష్టంగా చెప్పారు 1988-89లో రు 372 75 కోట్లు మన ప్రభుత్వం వడ్డీ కడితే, 1995-96లో రు 1552 44 కోట్లు అని బడ్జెట్ ఇన్ బ్రీఫ్‌లో చెప్పారు దీనిని బట్టి చూస్తే రు 3,000 కోట్లు ఒక్క సంవత్సరంలో అదనంగా ఎట్లా మారిందో రాష్ట్ర మంత్రిగారు ఆలోచించవలసిన అవసరముంది ఈ అప్పులు తగ్గించడానికి ఒక్క సూచన కూడా మంత్రిగారు ఇవ్వలేదు ఎసెట్స్ ఎట్లా క్రియేట్ చేసుకుంటారో చెప్పలేదు బడ్జెట్ పంపింగ్‌చేస్తున్నాము, జిల్లా పరిషత్‌లకు, కార్పొరేషన్స్‌కు, లోకల్ బాడీస్, పబ్లిక్ అండర్ టేకింగ్స్‌కు డబ్బులు ఇస్తున్నాము కాని వాటి లెక్కలు మనకు దొరకడం లేదు తెలుగుదేశం ప్రభుత్వం కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కాని నిధులు ఇచ్చినట్లు ఇవ్వడమూ, తరువాత వాటని ఖర్చు చెయ్యక పోవడమూ, ఎన్నికల సమయంలో ఖర్చు చేయడమూ చాలా స్పష్టంగా కనిపిస్తోంది నాలుగు సంవత్సరాలలో ఖర్చు చేస్తే దానికి అయిదవ సంవత్సరంలో రెట్టింపు ఖర్చు చెయ్యడం జరుగుతోంది దీని వల్ల మహానాడు, ఏనుగుల సమావేశాలు – బడ్జెట్‌లో చాలా స్పష్టంగా కనిపిస్తోంది అవినీతి సంస్థలకు పంపింగ్ చేస్తున్నారు కనుక అవినీతికి లైసెన్స్ ఇచ్చి, దుర్వినియోగ పరిచే ప్రమాదం ఉంది 9వ ఫైనాన్స్ కమీషన్‌లో విద్య గురించి ఉంది 10వ రాష్ట్రంగా మనను గుర్తించారు నౌతిలో మనం అధ్వాన్నంగా ఉన్నాము ఎడ్యుకేషన్‌కు 1903 24 కోట్లు రూపాయలు కేటాయించారు అందులో రు 300 కోట్లు దుర్వినియోగం అయ్యే ప్రమాదముంది ఎడ్యుకేషన్‌కి అంత అవసరం లేదు తగ్గించవచ్చు, గతంలో హౌస్ కమిటీలలో ఉండి చూశాము ఎ సి కాలేజి, గుంటూరు చూశాము ఎన్నో కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగింది ఆడిట్ రిపోర్టు అయిన తరువాత చెల్లించమంటే చెల్లించలేని పరిస్థితి స్కాలర్‌షిప్స్ డబ్బు దుర్వినియోగం అవుతోంది స్కాలర్‌షిప్‌కి లేని పేర్లు ఉన్నట్లుగా చూసి వ్రాయడం, కోట్లాది రూపాయలు దుర్వినియోగం చెయ్యడం జరుగుతోంది ముఖ్యంగా ఎడ్యుకేషన్, సోషల్ వెల్ఫేర్ శాఖలలో నిధులు గోల్డ్ మైన్స్‌గా తయారు అయినాయి ఆడిట్ రిపోర్ట్సులో సజెషన్స్‌ను చూడవలసిన అవసరముంది

మ 12 50

ల్యాండ్ ఎక్విజిషన్ రిపోర్ట్సు ఉన్నాయి ఒకసారి ఆలోచిస్తే వేలాది కోట్లు ఆదా చేసుకునే అవకాశముంది పాయింట్ అవుట్ చేసి, ప్రభుత్వం దృష్టికి తెస్తే, వాటిని అమలు చేసిన అంశం ఏ ఒక్కటి కూడా ఈ పది సంవత్సరాలలో చూడలేదు మంత్రిగారు ఆలోచించవలసిన అవసరముంది

ఇరిగేషన్‌కు బ్రహ్మాండంగా ఇచ్చారు శ్రీహరిగారు బ్రహ్మాండంగా చెప్పారు రు 175 కోట్లు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఇచ్చాము, ఇచ్చాము అన్నారు, ఒక సంవత్సరం తరువాత మంత్రిగారు రిజైన్ చేసే పరిస్థితి వస్తుంది ఎందుకంటే జీతాభత్యాలకు తప్ప ఒక్క పైసా కూడా ఖర్చు పెయ్యరాదని ప్రభుత్వపరంగా చెబుతున్నారు శ్రీరాంసాగర్ బాటిల్‌నెక్స్ రు 20, రు 30 కోట్లయినా ఖర్చు చేసి క్లియర్ చేసి ఉంటే ఈనాడు లక్ష ఎకరాలు సాగు అయ్యే పరిస్థితి ఉన్నప్పటికీ ఇన్ని సంవత్సరాల నుంచీ చూస్తున్నాము ప్రభుత్వం ఖర్చు చెయ్యడం లేదు బడ్జెట్‌లో శ్రీరాంసాగర్ గురించి స్పష్టంగా ఇవ్వలేదు గతంలో 300 శాతం సి ఆర్ ఇ పి వర్క్సులో సైక్లోన్ రిలీఫ్ ఎమర్జెన్సీ వర్క్సు అక్కడ తప్ప మిగతా జిల్లాలలో ఎక్కడా తీసుకోలేదు కొన్ని వందల కోట్లు దుర్వినియోగం అవుతోంది టెండర్స్ ఎస్కలేషన్ వల్ల దుర్వినియోగం అవుతోంది దీనికి ఒక విధానం రూపొందించాలి

అగ్రికల్చర్‌కి బడ్జెటు కేటాయింపులు సరిగ్గా లేవు రు 100 కోట్లు ఇంకా వ్యవసాయానికి కావాలి విద్యాసాగరరావుగారికి కొబ్బరి చెట్టుకే కొంత సేపు మిరప కాయలు, కొంత సేపు వంకాయలు పండించే శక్తి ఉంటే ఫరవాలేదు కానీ ఈ చాలీ చాలనీ బడ్జెటు వల్ల వ్యవసాయానికి ఏ మాత్రం ప్రయోజనం ఉండదు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా చంద్రబాబు నాయుడు గారు ఒక విషయాన్ని ఆలోచించాలి ఆర్టికల్ 293 (1) of the Constitution of India, "says a State may barrow within the territory of India upon the security of the Consolidated Fund of the State within such limits, if any, as may from time to time be fixed by the Act of the Legislature of the State రాజ్యాంగం మనవి నిర్దేశించింది ప్రభుత్వం మారేటప్పుడు, ఎన్నికల ప్రసంగాలలో కోట్లాది రూపాయల హామీలు ఇస్తారు కనుక దానికి అనుగుణంగా అప్పు ఎట్లాగో తెచ్చి, కార్యక్రమాలు చేస్తామంటే రాష్ట్రం అమ్ముడు పోయే పరిస్థితిఉంది కనుక 293 (1) ఆదేశించింది లెజిస్లేషన్ చేసుకోండి అని చెబుతోంది లెజిస్లేషన్ చెసుకుని దానికి అనుగుణంగా అప్పులు పొందాలి, అనే ఆలోచన ఏ మాత్రం చెయ్యలేదు Besides that no law under article 293 (1) has been passed by the State Legislature laying down the maximum limits for the Government, for giving guarantees, on the consolidated securities of the State స్టేట్ కన్సాలిడేటెడ్ ఫండ్ మీద సెక్యూరిటీస్ ఇవ్వడానికి హద్దూ అదుపూ లేకుండా ఇస్తూ పోతే ఎట్లా? దానికి లెజిస్లేషన్ ఉండాల్సిన అవసరముంది దీని గురించి ప్రభుత్వం ఇంత వరకూ ఆలోచించలేదు ప్రభుత్వం రంగ సంస్థలు 34 కంపెనీలు, కార్పొరేషన్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం రు 710 81 కోట్లు వాటికి ఖర్చు చేస్తే వచ్చిన నష్టం రు 1172 19 కోట్లు పెట్టుబడి రు 710

కోట్లయితే వచ్చిన నష్టం మాత్రం రు 1172 కోట్లు ఈ 34 సంస్థలలో దాదాపు 1 నుంచి 11 సంవత్సరాలలో నష్టాలున్నాయని ప్రభుత్వం గ్రహించి ఆలోచించాలి రాష్ట్రంలో బడ్జెట్ ఇన్ బ్రీఫ్ ఫిగర్స్‌కి పోకుండా కేంద్ర ప్రభుత్వం కానీ మిగతా ఇతర సంస్థల నుంచి కానీ ఎంత డబ్బు తెస్తున్నారు, అనే దాని జోలికి పోకుండా కేంద్రం నుంచి కానీ ప్రపంచ బ్యాంకు నుంచి కానీ, ఇతర సంస్థల నుంచి కానీ షేర్‌లెస్ నుంచి కానీ ఎంత డబ్బు తీసుకుంటున్నారు అనే దాని జోలికి పోవడం లేదు తెలుగుదేశం ప్రభుత్వం ఎంత డబ్బు వసూలు చెయ్యగలదు, ఎన్ని పన్నుల ద్వారా ఎంత వసూలు చేస్తున్నారు? కమర్షియల్ ట్యాక్స్‌ల ద్వారా అధునీకరించి రు 800 కోట్లు వసూలు చేస్తామని చెప్పడం సత్యదూరం గతంలో చెయ్యలేదు సెక్రటేరియట్ అధికారులకు కానీ, మంత్రులకు కానీ బాగా తెలుసు ఏ మేరకు వసూలు అవుతాయనేది తెలుసు ఈ ప్రభుత్వంలో మంత్రిగారే రు 3 కోట్లు బాకీ ఉన్నారు బ్రహ్మయ్య అనే మంత్రిగారు బాకీ ఉన్నారు తొడుక్కునే కోట్లు కాదు ఆయన రు 3 కోట్లు బాకీ ఉంటే వసూలు చేసే పరిస్థితి ఏమిటి? కమర్షియల్ ట్యాక్స్ ద్వారా రు 800 కోట్లు వస్తుందనుకోవడం సత్యదూరం మద్యపానం పోయింది రు 2 కిలో బియ్యం పథకానికి కష్టపడుతున్నారు ప్రభుత్వం ఏ విధంగా వసూలు చేస్తుంది? పెట్టుబడి ఏ విధంగా ఉంది? స్టేట్ ఎక్సైజ్ మోటర్ వెహికల్ మీద పన్ను, భూమి శిస్తులు డైరెక్టు ట్యాక్స్‌ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న డబ్బు రు 4635 62 కోట్లు మాత్రమే, దీనిలో ఖర్చు చేసేది జీత భత్యాలకు రు 4501 75 కోట్లు అంటే రు 4600 కోట్లు ఆదాయమయితే ఖర్చు రు 4500 కోట్లు ఖర్చయితే ప్రభుత్వం ఎట్లా చేస్తుంది? లోన్స్ మీద ఆధారపడి ఉన్నారు బుక్ అడ్జెస్ట్‌మెంట్ మీద ఉన్నారు మా ప్రభుత్వం సంపాదన ఇంత, ఖర్చింత, మిగులు కేవలం రు 100 కోట్లు మిగతా డబ్బుకు అందరి మీద ఆధారపడతాము, వేల కోట్ల రూపాయలకు ఈ విధంగా చేస్తాము అనేది చెప్పలేదు ఎట్లా తెస్తారు అన్నది లేదు రు 4632 డైరెక్టు ట్యాక్స్‌ల ద్వారా వస్తుంది కమర్షియల్ ట్యాక్స్ మోటారు వాహనాల ద్వారా వచ్చేది-డైరెక్టు పన్నులు, ఇన్‌డైరెక్టు పన్నులు అంటే స్టాంప్స్ ద్వారా, ఫైన్స్ ద్వారా, చేలో గేదె పడినా గ్రామ పంచాయతీకి డబ్బు వస్తుంది అటువంటి డబ్బు ఉంటుంది * * * కోర్టు వారు శిక్ష వేసిన జుర్మానా కూడా ఇందులో ఉంది ఆ జుర్మానా ఇవన్నీ కలుపుకుంటే మీకు వచ్చే డబ్బులో రు 4600 కోట్లు అయితే దానిలో రు 4500 కోట్లు ఖర్చు పెడితే మీ రూపకల్పన ఏమిటి? టెన్త్ ఫైనాన్స్ కమీషన్ ఇచ్చేదో లేక ఎవరో ఇచ్చేది కాదు ఇది

శ్రీమతి ఇ సీతారావమ్మ - అధ్యక్షా, విద్యాసాగరరావుగారు * * * అన్నపదం వాడారు అది అవమానకరంగా ఉంది దానిని రికార్డుల నుంచి తొలగించండి

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - మళ్లీ మళ్లీ నేను చెప్పినాక అనండి నేను ఏ అక్క గాని చెల్లిగాని చేసిన తప్పుకు కట్టిన జుర్మానా కూడా ఇందులో ఉంది అంటున్నాను మీరు అర్థం చేసుకోవడం లేదు కనీసం వాళ్లు కట్టినది కూడా దుర్వినియోగం చేస్తున్నామని చెపుతున్నాను దానిని రికార్డులలో ఉంచండి అది కోర్టులో ఉంటుంది జుర్మానా కట్టేది చట్టబద్ధం వారు జుర్మానా చెల్లిస్తున్నారు ఆడబ్బు కూడా జీత భత్యాలకు ఉపయోగిస్తున్నామని చెబుతున్నాను

* * * Expunged as ordered by the Chair.

శ్రీమతి ఇ. సీతారావమ్మ - వారిని సూచనలు చేయమనండి నేను కాదనడం లేదు కాని సభలో * * * అన్న పదాలు వాడడం సభ్యత కాదు వాటిని తొలగించాలి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - సరే వాటిని రికార్డుల నుంచి తీసివేస్తున్నాను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - సూచనల కొరకే చెబుతున్నాను మీరు అర్థం చేసుకోవడం లేదు స్త్రీ అంటేనే పొరపాటు అంటే నేను ఏమి చెప్పలేను మనం తీసుకున్న అప్పులలో రూపాయిలో 81 పైసలు అసలు, వడ్డీ చెల్లించడానికే పోతోంది మిగతా 19 పైసలు మనం అభివృద్ధి పనుల కోసం ఖర్చు పెడుతున్నామని మీ ప్రభుత్వ అధికారులే చెప్పడం జరిగింది ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు రు 36 వేల కోట్లకు సంబంధించి పథకాలకు ప్రామిస్ చేశారు గత కొద్ది సంవత్సరాలుగా 1324 యూనిట్ల స్థాపనకు చాలామంది ఎంటర్‌ప్రెన్యూర్స్ వచ్చినా ప్రభుత్వం దానిని గురించి శ్రద్ధ వహించడం లేదు 1324 పరిశ్రమలు కార్య రూపం దాలిస్తే దీని పెట్టుబడి రు 33 వేల కోట్లకు పైగా ఉంటుంది ఇది ఫలించినట్లయితే ఈ రాష్ట్రంలో 2,58,890 మందికి ఉపాధి కల్పించ జరుగుతుంది దీనిని గురించి బడ్జెటులో ఎక్కడా లేదు ఒక్క క్షణం అయినా చంద్రబాబు నాయుడుగారు ఆలోచించిన సందర్భం లేదు డబ్బులు ఖర్చు చేయడంలో మీరు ఎన్ని అంక్షలు విధించారో డబ్బులు ఖర్చు చేయడం లేదు

ప్రభుత్వం ప్రైవేటీకరణ ద్వారా సరళీకృత విధానాన్ని ఆధారంగా చేసుకుని దాని ద్వారా దేశంలో ఉన్న పెట్టుబడులను కాని విదేశీ పెట్టుబడుదారుల నుంచి డబ్బు తీసుకోవాలని ఆలోచన చేస్తున్నారు, కానీ దేని కోసం తీసుకున్నారు? బ్రిడ్జిల గురించా? ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసమా, రోడ్ల కోసమా, ఎలక్ట్రిసిటీ కోసమా దేని కోసం తీసుకుంటున్నారు, నీటి కోసం కూడా తీసుకోమంటున్నారు ప్రైవేటైజేషన్ రు 2/- లకు కిలో బియ్యం ఇస్తూ ఆ బియ్యం క్రిందకు దిగడానికి ప్రపంచ బ్యాంకు సహాయంతో నీళ్లను తీసుకు వస్తామంటె ఊహించలేని విషయం నీళ్లను కూడా ప్రైవేటీకరణ చేయడం కోసం ఆలోచన చేస్తున్నారా? ప్రతి అంశం ఎవరు ముందుకు వచ్చినా ప్రైవేటీకరణకు ఇస్తామంటే మొన్న ఎం ఓ యు లకు ఇచ్చిన సంగతి మీకు తెలుసు ఎంత ఉత్సాహంగా పోతున్నారంటే ఆర్థిక క్రమశిక్షణకు ఎన్ ఆర్ ఐ లు పెట్టుబడి పెట్టేవారికి ప్రభుత్వం మీద నమ్మకం లేకుండా చేసే విధంగా రాత్రికి రాత్రి 12 గంటలకు ఎం ఓ యు లకు సంతకం పెట్టారు అధ్యక్షా, ఈనాడు ఎవర్నీ నమ్మే పరిస్థితి లేదు ప్రతిదీ ప్రైవేటీకరణ చేస్తామంటున్నారు అయ్యా ఇంద్రారెడ్డిగారు పోలీసు స్టేషన్లు కట్టించమంటే ఎవరు ముందుకురారు ఏబడో, గుడో కట్టమంటే ముందుకు వస్తారు కానీ పోలీసు స్టేషన్లు కట్టడానికి చందాలు ఇవ్వండి అంటున్నారు శాంతిభద్రతల పరిరక్షణకు కూడా నేను అనుకుంటాను - దాదాలు కానీ గుండాలు కానీ వస్తే అయ్యా శాంతి భద్రతలు పరిరక్షించండి అంటారు ప్రైవేటీకరణ చేసే ప్రమాదం ఉంది అన్ని ప్రైవేటీకరణ అంటే తమరు చేసేది ఏమిటి? ప్రభుత్వాన్ని కూడా ఏదయినా ప్రైవేటు కంపెనీ మంచిది వస్తే వారికి పరిపాలనా వ్యవహారాల బాధ్యత అప్పచెప్పి

* * * Expunged as ordered by the Chair

అర్జీలు స్వీకరించడం జరగడమే తప్ప ఒక్కటి కూడా అమలుకావడం లేదని మనవిచేస్తున్నాను ఇవన్నీ Air conditioned rooms of officers have become gas chambers పేదల పాలిటి గ్యాస్ ఛేంబర్స్‌గా మారిపోయాయి ప్రతి ఒక్క దరఖాస్తు మీద ఇన్ని లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయి ఈనాడు మారుమూల ప్రాంతాలలో ఒక చిన్న పని చేసుకునే అవకాశం లేదు

అధ్యక్షా, బ్యాంకర్స్ క్రెడిట్ డిపాజిట్ రేషియో వున్నది ప్రతి జిల్లాలో ఏ బ్యాంకర్స్ కూడా పాటించడం లేదు ప్రభుత్వానికి బ్యాంకర్స్‌ను నిలదీసే అధికారం, ముక్కు, చెవులు పిండే అధికారం లేదు ప్రతి జిల్లాలో పేద రైతులు కానీ, ఇతర సంపన్నులు కానీ ఇచ్చే కోట్లాది రూపాయలు బ్యాంకర్స్ సేకరించేది స్కామ్‌లో పోతున్నాయి కొన్ని లక్షల, కోట్ల రూపాయలు ప్రతి గ్రామం నుంచీ పోతున్నాయి ప్రభుత్వం బీదరికంలో వుండవచ్చు మంత్రులు కానీ, శాసన సభ్యులు కానీ బీదరికంలో లేరు ప్రజలు బీదరికంలో వున్నారు కొన్ని కోట్ల రూపాయలు బడ్జెట్ సమాంతరంగా ప్రవహిస్తున్నది అది సరిగ్గా ఉపయోగించుకునే అవకాశం లేదు అది దళారీల మధ్యన తన్నుకు పోతున్నది

(బెల్)

మిస్టర్ స్పీకర్ - సమయం అయిపోయింది

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు - ఒక గంట కూడా ఇవ్వలేదు మేము ముగ్గురం వున్నాము మాది జాతీయ పార్టీ ఢిల్లీలో కూడా మేము వున్నాము నాకు ఒకటిన్నర గంట కావాలి డిపాజిట్ రేషియో గురించి ఎవ్వరు కూడా ఆలోచించడంలేదు దీని గురించి నేను ఎంఫసైజ్ చేస్తున్నాము ప్రతి జిల్లాలో ఈనాడు డబ్బులు ఎక్కడకు వెడుతున్నాయి? దాని మీద నియంత్రణ కానీ ఒక హద్దు, పద్దు కానీ లేదు గ్రామ పంచాయతీలు చిన్న చిన్న కార్యక్రమాలు చేసుకునే అవకాశం లేకుండా పోతున్నది పొదుపు చర్యల ద్వారా ఇవన్నీ వున్నా కూడా అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్స్ తీసుకువచ్చి పన్నులు వసూలు చేయడం, తరువాత ఉత్పత్తిని పెంచడం, అవినీతిని అరికట్టడం వీటన్నిటి ద్వారా అభివృద్ధిని సాధించవచ్చు దానికి ప్రభుత్వం పటిష్టంగా వుండవలసిన పరిస్థితి వున్నది తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కుప్పగా కూలిపోయిన సందర్భాలు వున్నాయి 1989వ సంవత్సరంలో కూలిపోయింది మొత్తం భారతదేశం ఒకసారి ఉవ్వెత్తుగా ఎగిరి తరువాత కూలిపోవడం అనేది ఆంధ్రప్రదేశ్‌లోనే జరిగింది మెజారిటీ వచ్చింది దగా అని సంతోషపడితే లాభం లేదు ఈనాడు తెలుగుదేశం పార్టీలో కూడా అసమ్మతికానీ, కుమ్ములాటలు కానీ చాలా స్పష్టంగా కనబడుతున్నాయి ఇదంతా ప్రభుత్వ పటిష్టత మీద ఆధారపడి వున్నది

(అంతరాయం)

మ 1 20 మాపార్టీలో విభేదాలు వుండాలని మీరు ఆశించి వుండవచ్చు 10 20 సంవత్సరాల నుంచి అందరు ప్రయత్నం చేస్తున్నారు పత్రికల వారు కూడా ప్రయత్నం చేస్తున్నారు కానీ ఎవ్వరం కూడా బయట పడలేదు చాలా నిర్మలంగా సాధ్యమయినంత క్రమ శిక్షణతో మేము నడుస్తున్నాము 1985వ సంవత్సరంలో కూలిపోయారు పార్లమెంటు సభ్యులు గెలిచిన తరువాత పార్టీని కాదని కాంగ్రెసు పార్టీలో చేరిన సందర్భాలున్నాయి కాబట్టి, ఇందులో అంతా సజావుగాలేదు తెలుగుదేశం పార్టీకి ఒక సచివాలయము లేదు ఈ సచివాలయముతో పాటు ఇంకొక అంత పుర సచివాలయము కూడా వున్నది ఆ అంత పురం సచివాలయంలో అధికారులు, అనధికారులు, ఐ ఎ ఎస్ ఐ పి ఎస్ అధికారులు కూడా వున్నారు మా చాన్‌రెడ్డిగారికి జనార్ధన్‌రెడ్డిగారిని జైళ్లకు పంపుతారు గుడిసెలను చూడటానికి వెళితే వారంటు ఇచ్చి జైళ్లకు పంపారు మళ్లీ విడుదల చేశారు జైళ్లో పెట్టిన అధికారిని సస్పెండు చేశారు ఈ అధికారాలు ఎవరు యిస్తున్నారు జైళ్లో పెట్టడంతోపాటు, విడుదలచేయడంతోపాటు, అధికారులను సస్పెండు చేయడంతోపాటు రివోక్ చేయడంతోపాటు వీటన్నిటిని గురించి డిస్కస్ చేయవలసి వుంది అని కొందరు అంటున్నారు ఇయ్యాళ ఈ అంత పుర అధినేత వలనగానే తెలుగుదేశం పార్టీకి రాజ్యాధికారం వచ్చింది అంటున్నారు అంత పుర అధినేత ద్వారానే [illegible] మండలాలు [illegible] అంటున్నారు వీటి గురించి వార్తలు వచ్చే [illegible] సుంది [illegible] అంటున్నారు

(ఇంటరప్షన్స్)

డిప్యూటీ స్పీకర్ – అధ్యక్షా, 11 మంత్రులు, విప్పులు పత్రికలవారిని చీల్చి చెండాడుతామన్నారు పత్రికలవారు ముసుగు వార్తలు వ్రాస్తున్నారని, వారిని బంధించి, ఛేదించి ఆ ముసుగును తీసివేసినాటికి ప్రభుత్వం కూలిపోయే ప్రమాదం వున్నది ఎందరో అసమ్మతి వాదులు వున్నారు ఖచ్చితంగా అందరూ అనుకున్నటువంటి విషయం అంతేకాకుండా శ్రీ ఎన్ టి రామారావు లక్షణంగా రాష్ట్రంలో పరిపాలన చేస్తుంటే, మా ఎన్ టి రామారావుగారు ప్రధానమంత్రి అవుతారంటున్నారు ప్రధాన మంత్రికానీ, పార్లమెంటులో [illegible] ప్రధాన మంత్రికానీయండి అంతేకాదు, ఎన్ టి రామారావుగారు ప్రధాన మంత్రి, మరొకరు చీఫ్ మినిస్టర్ అవుతారని ఆర్గ్యుమెంటు వున్నది ముద్దుకృష్ణమనాయుని గారిని ఢిల్లీకి షిఫ్ట్ చేసి అటువంటి వాతావరణాన్ని క్రియేట్ చేస్తే బాగుంటుందని పలువురు అంటున్నారు తెలుగుదేశం పార్టీలో ఇంటర్నల్ గ్రూపులు వుండడం వల్ల పరిపూర్ణమైన కార్యక్రమం, విధానం, ఉద్దేశ్యం అంటూ లేకుండా పోయింది ఈ విషయం చెప్పుతున్నాను ఈనాడు అధికార దుర్వినియోగం గురించి చెప్పాలంటే, అంత పుర అధినేత సృష్టించిన వాటికి కొన్ని లక్ష్యాలు వచ్చాయి యిది ఏవిధంగా జరుగుతోంది? ఈనాడు అధికారాన్ని ఎవరు చెలాయిస్తున్నారు? దీనిపై ఒక స్పష్టమైన అవగాహన లేకుండా వుంటే యివాళ రాష్ట్ర ప్రభుత్వం పటిష్టంగా వున్నదని చెప్పడానికి వీలులేదు అధికారం కోసం యిటువంటి అప్పుల ఊబిలో పడిపోయిన రాష్ట్రం మళ్లీ అధోగతి పాలు కాకుండా చంద్రబాబునాయుడుగారు జాగ్రత్తపడాలని సూచిస్తున్నాను వ్యతిరేకం కాదు సార్, చాలా జాగ్రత్తగా వుండాలని మనవిచేస్తున్నాను ఇవన్నీ

ఆలోచించి ముందుకు పోకపోతె, బీహార్‌లోగాని, కలకత్తాలోగాని జరిగినటువంటి ఆర్థిక పరిస్థితి తెలుసు అటువంటిది పునరావృత్తం అయ్యే ప్రమాదం వుందని మనవిచేస్తున్నాను చంద్రబాబునాయుడుగారు ఆలోచించాలి శాంతి భద్రతల సమస్య వున్నది — దాని గురించి ఏమి మాట్లాడాలి? వచ్చిన నూరు రోజులలో శాంతి భద్రతల పరిరక్షణ చూస్తే క్రైమ్ రేటు చాలా పెరిగిపోయింది కాబట్టి, శాసనసభ్యుల శాంతి భద్రతల గురించి మనం చర్చిస్తూ సామాన్యుల శాంతి భద్రతల గురించి చర్చించడం లేదు తెలుగుదేశం పార్టీ కాంగ్రెసుపై చేసిన దౌర్జన్యం గురించి, కాంగ్రెసు పార్టీ తెలుగుదేశంపై చేసిన దౌర్జన్యం గురించి చర్చించి కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నాము క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ గురించి ఎన్నోసార్లు చర్చచేసినాము నిన్న కూడా ఒక శాసనసభ్యుణ్ని సస్పెండు చేశారు అధ్యక్షా, ఇంకా ఎంతోమంది సస్పెండు కాబోతున్నారు రాష్ట్రంలో అని మనవి చేస్తున్నాను శాంతి భద్రతల పై ప్రభుత్వం దృష్టి ఉంచకపోతే అనేక సార్లు విధ్వంసకాండగాని, ఐ ఎస్ ఐ దురాగతాలుగాని, ముఠాకక్షలుగాని దొంగతనాలుగాని, హత్యలుగాని రాష్ట్రంలో అదుపు లేకుండా పోయి ప్రమాదకర సూచనలు కనిపిస్తున్నాయి అధ్యక్షా, రిమోట్ కంట్రోలుతో పేల్చారు అసలు ఏవిధంగా పేల్చారో తెలియదు అక్కడ వైర్లు ఉన్నాయా? ఏమివున్నాయి? రిమోట్ కంట్రోలు ఎక్కడ వున్నది ఇంతవరకు స్పష్టంగా తెలియదని పరిస్థితి వున్నది అంత అడ్వాన్సుడు టెక్నాలజీ వుంటే, మంత్రిగారు చెప్పారు, వారి మీద అభియోగం వస్తే సరే నామీద అభియోగం వచ్చింది నా మీద కొన్ని నేరాలు వున్న మాట వాస్తవం — అది కోర్టు పరిష్కారం చేస్తే తెలుస్తుందని అన్నారు మంత్రివర్యుల మీద కేసులు వుంటే, అవి పరిష్కారం అయ్యేవరకు మంత్రిగా వుండవచ్చా? ఏ టీచరో, ఏ క్లర్కో ఎవరైనా — శాసనసభలో ఏ క్లర్కు మీద అయినా ఎఫ్ ఐ ఆర్ వేస్తే వెంటనే సస్పెండు కావడం ఉద్యోగంలో కొనసాగడానికి వీలులేదు మీకు ఒక న్యాయం, ఇంకొకరికి మరొక న్యాయం మంత్రిగారు అంటారు జుడీషియల్ ఎంక్వయిరీ అయిన తరువాత దానికి కట్టుబడి వుంటాను అని ఎవరిమీద అయితే నేరాలు వున్నాయో వారు ఖచ్చితంగా తప్పుకోవలసిన పరిస్థితి వున్నది నైతిక హక్కు వున్నది నైతిక విలువలు పాటించి నీతివంతమైన ప్రభుత్వాన్ని ఇవ్వకపోతే నేరాలను ఎలా అరికడతారు? మంత్రులు స్వచ్ఛందంగా తప్పుకోవలసిన అవసరం వున్నదని నేను సూచిస్తున్నాను మత సామరస్యం కావాల — ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావుగారు చేసిన ప్రకటనలో చిన్న పాకిస్తానులో ఒక ఇన్సిడెంటు జరిగితే ముస్లిం సోదరులకు న్యాయ విభాగమునకు ముస్లిం అధికారిని నియమించడం జరిగిందన్నారు ముఖ్యమంత్రిగావుండి దేవులు భారతదేశానికే ప్రధాని కావాలని ఉత్సాహంతో సెక్యులరిజం అని విషయాన్ని పదే పదే చెప్పడానికి యిటువంటి మాటలు చెప్పుతున్నారు సారే జహాంసె అచ్చా, హిందుస్తాన్ హమారా' అనే అంటున్నారు నిన్న జరిగినదానికి దేనికి ఏమి సంబంధం? యిది ఏమైనా జాతీయ గీతమా? అయితే, అందరం కలిసి పాడుకుందాము మీరు ఒకసారి సమయం ఇవ్వండి సభ్యులందరూ లేచి పదే పదే పాడుకుందాము కానీ, మత సామరస్యం వచ్చినప్పుడు లేచి 'సారే జహాంసే' అని అనడం, ఏమిటి రిలవెన్సీ? మీకున్న ఆలోచన ఏమిటి? యిదిసరైన ఆలోచన కాదు మీకు వున్న ఆలోచన ఏమిటి? రాష్ట్రంలో వున్నశాంతిభద్రతల మత సామరస్యం దెబ్బతినకుండా వుండాలని మనవిచేస్తున్నాను నక్సలైట్ల గురించి స్పష్టమైన అవగాహన

లేదు ఈనాడు మీరు ఒక స్టేటుమెంటు యిస్తే గ్రామాల్లో మిలిటెంట్లు ఫాల్సు ఎన్‌కౌంటర్లు, లైసెన్సు తుపాకులు, అన్‌లైసెన్సుడ్ తుపాకులతో చంపడం జరుగుతుంది ఎవరిని చంపడానికి వీలు లేదు స్పష్టమైన వైఖరి అవలంభిచండి? కొండపల్లి సీతారామయ్యను విడుదలచేశారు - మాకు అభ్యంతరం లేదు కాని పోలీసు కానిస్టేబుల్‌ను చంపినటువంటి వ్యక్తి - చంపిన తరువాత విడుదల అయిపోతున్నాడు మారుముల ప్రాంతాల్లో అన్యాయంగా చనిపోతున్నారు అనేక సార్లు పోలీసు స్టేషన్‌లో చంపాలని యి ప్రభుత్వానికి వున్నదా అని అడుగుతున్నాను మత సామరస్యం మెయిన్‌టెయిన్ చేయడానికి గానీ, ఐ ఎస్ ఐ గూండాయిజం అరికట్టడానికి వారి విశృంఖలతలను అదుపులో పెట్టడానికి సాధనాలులేవు ప్రభుత్వం కుప్పగా కూలిపోయే ప్రమాదము వున్నదని మీద్వారా తెలియ చేస్తున్నాను చంద్రుడు చాలా చల్లగా వుంటాడు సూర్యగ్రహణం కంటె చల్లగా వుంటాడు ఇప్పటికైనా సూచనలు యివ్వడానికి సిద్ధంగా వున్నాము ఆడిట్ రిపోర్టు అన్నిసిద్ధంగా ఉన్నాయి ఎంతవరకు అధికారంలో ఉంటామో, వుండడానికి మళ్లీ మూడు, నాలుగు సంవత్సరాలు అయ్యాక బడ్జెట్‌లో ఏర్పుచేయడం కాకుండా ఖచ్చితంగా ఆలోచించి భవిష్యత్తును తీర్చి దిద్దుకోవడానికి కోట్లాది మందికి నమ్మకం కలిగించే విధంగా చర్యలు చేపట్టి మారుమూల ప్రాంతాలు అభివృద్ధి చేయండి మంచినీటి, సాగునీటి కోసం ప్రయత్నం చేయండి? ఖచ్చితంగా సలహాలు యిస్తాము వాటిని ముందు పెట్టుకుని అంతర్గత విషయాల నుంచి బాబు చాలా జాగ్రత్తగా వుండాలని హెచ్చరిస్తున్నాను నాకు అవకాశం యిచ్చినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

شری محمد امان اللہ خاں ۔ (چندرائن گٹہ) جناب اسپیکر صاحب آج تلگودیشم حکومت نے یہ جو بجٹ پیش کیا ہے۔ اس میں سب سے اہم بات یہ ہے کہ دو روپئے کیلو چاول۔ دو روپئے کیلو چاول سارے آندھرا پردیش میں ایک برننگ مسئلہ سا ہوا۔ دو روپئے کیلو چاول کی بنیاد پر آندھرا پردیش میں تلگودیشم پارٹی اقتدار پر آئی ہے۔ تلگودیشم کے ۱۰۰ دن مکمل ہوئے۔ دو روپئے کیلو چاول کے تعلق سے کئی لاکھوں سفید کارڈس کو ختم کر رہے ہیں۔ اسکی وجہ سے سارے آندھرا پردیش کے غریب عوام بہت ہی پریشان ہیں۔ یہ کہا جا رہا ہے کہ جھونپڑیوں میں رہنے والوں کو سفید کارڈ دیا جائیگا۔ جن غریب عوام کے پاس سفید کارڈ تھے وہ کارڈس حکومت ختم کر رہی ہے۔ دو روپئے کیلو چاول سے غریب عوام کو کوئی فائدہ نہیں ہو رہا ہے۔ ان لوگوں کو نقصان ہو رہا ہے۔ دو روپئے کیلو چاول کے نام پر گورنمنٹ نے کئی چیزوں پر ٹیکس عائد کر دی ہے۔ یہاں تک کہ کھانے پینے کے چیزوں پر بھی سیلز ٹیکس میں اضافہ کر دیے ہیں۔ جس کی وجہ سے کئی چیزوں پر دام بڑھ گئے ہیں۔ سفید کارڈس کو ختم کرنے کا جو کام چل رہا ہے اسے فوری روکنا چاہیے۔ دو روپئے کیلو چاول کا مسئلہ صرف الیکشن کا مسئلہ تھا۔

without imposing any extra burden on the poor people

without taking away the ration cards from the poor people.
سیول سپلائیز آفس والے سارے آندھرا پردیش میں کوئی بیا کارڈ نہیں دے رہے ہیں۔ خاص طور پر اولڈ
سٹی کے اندر۔ سیول سپلائیز آفس کو بند کر کے رکھ دیا گیا ہے۔ نئے کارڈس نہیں ملنے کی وجہ سے غریب
لوگ بہت ہی پریشان ہیں۔ آپ سفید کارڈس کو ختم کر دے رہے ہیں۔ غریب لوگوں کو کوئی کارڈس اجرا
نہیں کیا جا رہا ہے۔ میں حکومت سے کہونگا کہ وہ کھلے اعلان کر دیں کہ کارڈس جاری نہیں کئے جائینگے۔
این ٹی راما راؤ صاحب نے پہلے ہی اعلان کیا تھا کہ لوگس راشن کارڈس کو ختم کر دینگے۔ ضلع پریشد اور دوسرے ایلکشن
میں معلوم ہو گیا کہ تلگو دیشم پارٹی سے عوام کتنا بیزار ہو گئی ہے۔ تلگو دیشم پارٹی کو بہت ہی کم نشستیں حاصل ہوئی
ہیں۔ جو راشن کارڈس کو ختم کرنے کا کام چل رہا ہے۔ حکومت کو اس تعلق سے سوچنا چاہیئے۔ ہر غریب آدمی
کو راشن کارڈ جاری کیا جائے۔ سیلس ٹیکس کو ختم کر دیا جائے۔ مجلس بچاؤ تحریک کی کھلی پالیسی ہے کہ نشہ بندی کو
بلکل بند کر دیا جائے۔ شراب کو بند کر دیا جائے۔ اس سے غریب عوام بہت پریشان ہیں۔ اگر یکلچرس
لیبر اور غریب آدمی اس نشہ سے برباد ہو رہا ہے۔ سارے آندھرا پردیش میں سیندھی سپلائی کی جا رہی
ہے اس میں کیمیکل ملایا جا رہا ہے اس میں پائیزن ملایا جا رہا ہے۔ اس غریب عوام کو زہر پلایا جا رہا ہے۔
میں حکومت سے مطالبہ کرتا ہوں کہ سیندھی کو بھی مکمل بند کر دیا جائے۔ مائنر یٹیز کی فلاح و بہبود کیلئے بجٹ
میں کچھ نہیں کیا گیا۔ سارے مسلمانوں نے تلگو دیشم پارٹی کو ووٹ دیا۔ وہ توقع رکھتے تھے کہ تلگو دیشم حکومت
مضبوط رہے اور اچھی طریقہ سے حکومت چلائے۔ تلگو دیشم حکومت مضبوط قائم رہے۔ مائنر یٹیز کے ساتھ
انصاف ہو۔ مائنر یٹیز کو فائدہ ملنا چاہیئے۔ مائناریٹیز کی ترقی کے لئے کوئی فنڈس نہیں رکھا گیا ہے۔

آندھرا پردیش کے اندر مسلمان تقریباً ایک کروڑ رہتے ہیں۔ ان کے لئے بجٹ میں صرف ۸ و ۴ کروڑ روپئے رکھے
گئے ہیں۔ مائناریٹیز کارپوریشن، مائناریٹیز کمیشن، مائناریٹیز ویلفیر ڈپارٹمنٹ، وقف بورڈ ان سب کیلئے ۸ و ۴
کروڑ روپئے رکھے گئے ہیں۔ ایک کروڑ مائناریٹیز رہتے ہیں۔ ایک آدمی کیلئے ایک روپیہ بھی نہیں ملتا۔
مائناریٹیز کے ساتھ انصاف نہیں کر رہے ہیں۔ دوسرے بھی کارپوریشن ہیں جیسے ایس سی کارپوریشن کے لئے
۱ کروڑ روپیہ، بی سی کیلئے ۱ کروڑ روپئے ایس ٹی کیلئے ۵۰ کروڑ روپئے رکھے گئے ہیں۔ میں اس تعلق
سے کوئی مخالفت نہیں کر رہا ہوں۔ ایس سی، بی سی اور ایس ٹی کارپوریشن کو دیجیئے۔ اس سے ہمیں کوئی
اختلاف نہیں ہے۔ مائناریٹیز فینانس کارپوریشن کو ایک پیسہ بھی نہیں رکھا گیا۔ وقف بورڈ کو اسٹیچوٹیری پاور
کے تعلق سے میں ۱۹۸۳ء سے کہہ رہا ہوں۔ اس اسمبلی میں ایک قرارداد منظور کر کے سنٹرل گورنمنٹ
کو بھیجنا چاہیئے۔ میں ریاستی حکومت سے مطالبہ کرتا ہوں کہ سنٹرل وقف ایکٹ کے علاوہ ایک ریاستی سطح پر
ایک وقف ایکٹ بنایا جائے۔ جس طریقہ سے ہندو بورڈ کو اسٹیچوٹیری پاور حاصل ہے اسی طریقہ سے مسلم
وقف بورڈ کو بھی ایسے پاور دیئے جائیں۔ وقف بورڈ کی کروڑہا روپئے کی جائیداد تباہ و برباد ہو رہی ہے۔
کیونکہ اسے کوئی قانونی اختیارات حاصل نہیں ہیں۔ لینڈ گرابر وقف کی زمینات کو فروخت کر دے رہے ہیں۔

کانگریس حکومت کے دور میں ایک سیاسی آدمی کو لاکر وقف بورڈ کا چیرمین بنا دیتے ہیں۔ تلگودیشم حکومت اپنے
سیاسی آدمی کو وقف بورڈ کا چیرمین بناکر بٹھادیتی ہے۔ آج وقف بورڈ میں کانگریس کے سابقہ ایم ایل سی
مسٹر قریشی صاحب کو وقف بورڈ کا چیرمین بنا دیا گیا ہے۔ وقف منسٹر اور چیرمین میں کوئی کوارڈینیشن نہیں ہے۔
وقف بورڈ میں کروڑہا روپیوں کی جائیدادیں ہیں۔ آج سے ۱۵ سال پہلے تلنگانہ کا سروے کروایا گیا تھا اس وقت
تلنگانہ میں وقف کی جائیداد تقریباً ۴۵ کروڑ روپئے کی تھی۔ میں سمجھتا ہوں کہ آج وہ ۵۰ کروڑ روپئے
کی جائیداد ہوگئی ہوگی۔ وقف بورڈ کو ایک اسٹیچوٹیری باڈی رکھنے کیلئے ایک قانون اسمبلی میں بنانا چاہیئے۔
چیف منسٹر صاحب ہمیشہ یہ کہتے ہیں کہ سارے جہاں سے اچھا ہندوستاں ہمارا۔ ہم بلبلیں ہیں اسکی وہ
گلستاں ہمارا۔ لیکن یہاں پر مسلمان کے ساتھ ناانصافی ہو رہی ہے۔ صرف شاعری کرنے سے کام ہونے والا
نہیں ہے۔ اے پی مائناریٹیز فینانس کارپوریشن کو ۱۰ کروڑ روپیئے کا فنڈ دیا جائے تاکہ لوگ بنکوں سے
قرضہ حاصل کرکے کاروبار چلاسکیں۔ غریب مسلمانوں کو کوئی فائدہ حاصل نہیں ہو رہا ہے۔ کوئی مسائل حل نہیں
ہو رہے ہیں۔ اقلیتی کمیشن کیلئے ۱ سال سے کتنے ہی چیرمین کانگریس کی حکومت کے دوران آئے اور تلگودیشم
حکومت کے زمانے میں آئے اور انھوں نے اپنی اپنی رپورٹ حکومت کو دیئے لیکن اسکو روبعمل نہیں لایا گیا۔
کانگریس کے زمانے میں تین رکنی کمیٹی بنائی گئی تھی اس میں تین منسٹر تھے انھوں نے بھی رپورٹ دی تھی لیکن اس
رپورٹ میں عمل آج تک نہیں ہوا۔ ۱۹۸۳ء سے ۱۹۸۹ء تک الفرینگ صاحب نے بھی رپورٹ دیئے تھے۔
مسلمانوں میں کیا ضرورت ہے۔ مسلمانوں کو کیا کیا ہونے چاہیئے۔ مائناریٹیز کمیشن کی رپورٹ آج تک سامنے نہیں آئی۔

مائناریٹیز کے مسائل کو حل کرنا چاہیئے۔ مائناریٹیز آپ کے ساتھ ہیں۔ ہم آپ کو ووٹ دیئے ہیں۔ وقف بورڈ
مائناریٹیز کمیشن اور مائناریٹیز فینانس کارپوریشن کے تعلق سے آپ سوچیئے۔ الکٹرسٹی کو خانگی لوگوں کے حوالہ کرنا
چاہتے ہیں۔ ہم اسکی مخالفت کرتے ہیں۔ اگر اسکو خانگی لوگوں کے حوالہ کردینگے تو بہت گڑبڑی ہوگی۔ آپ خانگی
ڈسٹری بیوشن کو خانگی لوگوں کے حوالہ مت کیجئے۔ البتہ پروڈکشن کی حد تک دے سکتے ہیں۔ الکٹرسٹی کے تعلق
سے فلور لیڈرس کی ایک میٹنگ بلوائیے۔ شہر حیدرآباد میں لائٹ بند ہونے کا کوئی وقت مقرر نہیں ہے ۸
۸ گھنٹے لائٹ بند ہو جاتی ہے۔ خاص کر پرانے شہر میں لائٹ گھنٹوں بند ہو جاتی ہے۔ یہاں پر ٹرانسفارمرس
نہیں ہیں۔ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کو اولڈ سٹی کی ترقی کیلئے بنایا گیا تھا یہاں کی سڑکیں چوڑی کرنے
اور یہاں کی بنیادی سہولتیں مہیا کرنے کیلئے یہ قائم کیا گیا تھا۔ رماچاری صاحب کے تبادلہ کے بعد آج تک دوسرے
کوئی عہدہ دار کو یہاں نہیں ڈالا گیا۔ قلی قطب شاہ کو بالکل ختم کرکے رکھ دیا گیا ہے۔ اسکے پاس کوئی فنڈس نہیں
ہیں۔ قلی قطب شاہ اربن کیلئے کم سے کم ۱ کروڑ روپئے دیئے جائیں۔ فنڈس نہیں ہونے کی وجہہ سے سارے
کام ٹھپ ہوگئے ہیں۔ ایم سی ایچ کوئی کام نہیں کر رہا ہے۔ قلی قطب شاہ کوئی کام نہیں کر رہا ہے۔ بہت سارے
محکمیں کوئی کام نہیں کر رہے ہیں۔ سنٹرل گورنمنٹ کا فنڈس بھی مکمل سیک ہوگیا ہے۔ تلگودیشم حکومت نے
جو پابندیاں لگادی ہیں اسکو فوری ختم کردیا جائے۔ اولڈ سٹی کے پانی کا مسئلہ ہے۔ اس تعلق سے ایک

میٹنگ بھی ہوئی تھی۔ آپ نے ۶۵۰ کروڑ روپئے منظور کیئے ہیں لیکن اس بجٹ میں ایک روپیہ بھی نہیں رکھا گیا۔ پانی شہر کو کیسا پہونچیگا۔ آپ نے تلگو گنگا کیلئے ۲ کروڑ روپئے ایس آر بی سی کیلئے 115 کروڑ روپئے ایس ایل بی سی کیلئے ۱ کروڑ روپئے ،جورلہ پراجکٹ کیلئے ۴ کروڑ روپئے رکھے ہیں۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ کم سے کم ۳ کروڑ روپئے کرشنا سے پانی لانے کیلئے اعلان کیا جائے۔ آپ بجٹ میں ایک روپیہ بھی نہیں رکھے ہیں۔ پانی کیا جنت سے آئیگا۔ این ٹی راما راؤ کیا جنت سے پانی پہونچا سکتے ہیں۔ کیا انڈیا کو پانی جنت سے آئیگا۔ پانی کہاں سے آئیگا۔ کیا این ٹی راما راؤ بھگوان تو نہیں ہیں۔ چیف منسٹر صاحب کو چاہیئے کہ عملی کام کریں۔ اولڈ سٹی کی ترقی کیلئے فنڈس دیجیئے۔ اولڈ سٹی کو پانی لانے کیلئے فنڈس دیجیئے۔ آپ نے بجٹ میں اس تعلق سے کوئی رقم نہیں رکھے ہیں۔ وزیر بلدیہ نے کہا کہ ۲۰۰۰ء تک شہر حیدرآباد کو پانی لا ئینگے۔ بڑے ہی زور سے کان پکڑ کر کہے تھے۔ میں سمجھتا ہوں کہ آپ ۵۰۰۰ء تک بھی پانی نہیں لاسکتے۔ کیونکہ اس کام کیلئے آپنے کوئی فنڈ نہیں رکھا ہے۔ تعلیم کا بھی ایک سنگین مسئلہ ہے اسکولس کیلئے کوئی بلڈنگ نہیں ہیں۔ ۲۴ ٹیچرس کی جائیدادیں خالی پڑی ہوئی ہیں اس پر تقرر نہیں کیا جارہا ہے۔ ٹیچرس کا یہ عالم ہے کہ ریاضی کا ٹیچر ہسٹری پڑھا رہا ہے۔ ہسٹری کا ٹیچر ہندی پڑھا رہا ہے۔ اردو سے ناواقف ٹیچرس کو اردو مدارس میں تقرر کیا جارہا ہے۔ اسکولس بلڈنگ کا یہ حال ہے کہ ایک ایک بلڈنگ میں چار چار اسکولس چل رہے ہیں۔ اردو مدارس کو ختم کردیا جارہا ہے۔ اسکولس بلڈنگ نہیں ہے۔ پولیس ہاوزنگ کارپوریشن اور دوسرے کارپوریشن ہیں اسی طریقے سے اسکولس ہاوزنگ کارپوریشن بنایا جائے۔ شہر حیدرآباد کی ترقی کیلئے فنڈس اجرا کیا جائے۔

اچھے ٹیچرس تقرر کیئے جائیں۔ تعلیم کو عام کی جائے۔ تعلیم نہیں ہونے کی وجہ سے یہ خرابیاں پیدا ہورہی ہیں۔ تعلیم کو عام کی جائے تاکہ آندھرا پردیش کے بچے پڑھ لکھ کر سارے ہندوستان اور ساری ریاست کی خدمت کرسکیں۔ میڈیکل اینڈ ہیلتھ کا کیا حال ہے۔ دواخانوں میں مریض کو کسی بھی قسم کی کوئی سہولتیں نہیں ہیں۔ عثمانیہ جنرل ہاسپٹل میں روزانہ ۱۲ مریضوں کا بحیثیت سرونی علاج کیا جاتا ہے اور ۱۰ ان پیشنٹ علاج کیا جاتا ہے۔ مریض کی زندگی بچانے کیلئے دوا تک نہیں ہے۔ ایکسرے لینے کیلئے کوئی مشین تک کام نہیں کررہے ہیں۔ مریضوں کو انجکشن کی سوئی تک خرید کر لانا پڑرہا ہے عثمانیہ ہاسپٹل کیلئے کوئی فنڈس نہیں ہیں ای این ٹی ہاسپٹل کا ایک ہی دواخانہ ہے پرتاب ریڈی صاحب نے تحفہ میں یہ دیا تھا وہاں ایک ہی بلڈنگ بھی بنائی گئی ہے نیلوفر ہاسپٹل جو تاریخ ایکٹ میں پر بنا ہوا ہے وہاں پر ڈایریا کے مریض اور دوسرے قسم کے مریض علاج کے لئے شریک ہوتے ہیں وہاں پر جاکر دیکھیں تو ایسا معلوم ہوتا ہے جیسا کہ ہم کچرا دان میں آگئے ہیں یہاں پر غلیظات اور بدبو آتی ہے۔ وہاں پر اسٹاف نہیں ہونے کی وجہ سے صفائی نہیں ہورہی ہے۔ کئی غریب لوگ مر رہے ہیں۔ میڈیکل اینڈ ہیلتھ کے تعلق سے سوچنا چاہئے۔ سٹی حیدرآباد کے اندر کئی بڑے بڑے ہاسپٹل ہیں وشاکھا پٹنم میں ہاسپٹل ہیں گورنمنٹ انھیں خانگی طور پر چلانا چاہتی ہے۔ حکومت کو چاہیئے کہ اپنے طور پر لے کے چلانا چاہیئے۔ وہاں پر غریب مریضوں کو دوائیں مہیا کرنا چاہیئے۔ لا اینڈ آرڈر کے تعلق سے کل ہی تفصیلی بحث ہوئی ہے۔ لا اینڈ آرڈر کی کیا حالت ہوگئی ہے۔ تلگو دیشم حکومت کو پولیس آفیسرس رانگ باکس میں ڈال رہے ہیں۔ پرانے شہر کے

اندر پولیس اسٹیشنوں کے اندر لوگوں کو لاکر ماریٹ کر رہے ہیں۔ میں نے آج ہی وقفہ صفر کے دوران ایک
مسئلہ کو اٹھایا تھا۔ اسی طریقہ سے کل معل پورہ کا واقعہ اور اسی طریقہ سے ریاست میں دوسرے مقامات پر
ہورہے ہیں۔ پولیس والے دن دیوالے آدمیوں کو لاکر مار ڈال رہے ہیں۔ اس پر آپ کو غور کرنا چاہیئے۔
لینڈ سیلنگ کیلئے ایک قانون بنایا گیا تھا کہ کھلی اراضی کو خود گورنمنٹ ہراج کریگی۔ میں پوچھنا چاہتا ہوں کہ لینڈ
سیلنگ کے زمینات کو فروخت کردیا جارہا ہے۔ جو بھی اس زمینات کو فروخت کر رہے ہیں ان لوگوں کو گرفتار
کرنا چاہیئے۔ وہ لوگ غریب عوام کو فروخت کر دے رہے ہیں۔ وہ غریب عوام کو یہ زمین لینڈ سیلنگ میں ہے
کہہ کر معلوم نہیں۔ وہ بیچارے گھر بنانے کیلئے کچھ زمین خرید لے رہے ہیں۔ کلکٹر اور ایم آر او ان غریب
لوگوں کو اس زمین پر گھر بنانے کی اجازت نہیں دے رہے ہیں۔ ان لوگوں کے سامانوں کو اٹھا کر لے جارہے ہیں
غریب لوگ بہت ہی پریشان ہورہے ہیں۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ ان لوگوں کو جیل کی سلاخوں میں پہونچا
دیں جو لینڈ سیلنگ کر رہے ہیں۔ ان غریب لوگوں کو ستانے کی کوئی ضرورت نہیں ہے۔ اسپیکر صاحب میں
آپ کی توسط سے یہ کہنا چاہتا ہوں کہ فینانس منسٹر اور ریونیو منسٹر مسٹر این چندرا بابو نائیڈو ہیں جو ایک نوجوان
منسٹر ہیں آپ ماسٹر پلان کی حفاظت کرنا چاہیئے اور بستی میں پانی لانے کا وعدہ کرنا چاہیئے۔ میں اسپیکر صاحب کا
شکریہ ادا کرتا ہوں جو آپ نے مجھے وقت دیا۔

Mr Speaker:- The House is adjourned to meet again at 8 30 A.M on 29 3.1995

(The House then adjourned at 1 49 P M. to meet again at 8 30 A M on Wednesday, the 29th March, 1995 )